వాసెంట్ గత వారంలోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
20-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 19 పేజీలు: 10+4 వెల: 6.50

అధ్యక్ష ఎన్నికల సర్వేలో జెలెన్‌స్కీకి 57% రేటింగ్ 5లో

'సంగమం' నీరు తాగేందుకు సరైనదే: యుపి సిఎం

# ప్రకృతి సేద్యంతో మరింత వృద్ధి



● అమెరికా సంస్థల సహకారం తీసుకుంటున్నాం ● రైతు సాధికార సంస్థతో త్వరలో ఒప్పందం ● 28-29 నాటికి 50 లక్షల ఎకరాల్లో అమలు ● రైతుల సహకారంతో సేద్యంలో కొత్త పుంతలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వ్యవసాయరంగం కీలక ఆర్థిక వనరని రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఈ రంగంలో విస్తారమైన ఉత్పత్తులు, గణనీయ లాభాలను తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలితాలను సాధించుకోవాలను కుంటున్నామన్నారు. తమ లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడుల సహకారాన్ని ఆశిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి.. తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ గమ్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం వివిధ దిశల్లో ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు.

ఈక్రమంలో చంద్రబాబుతో దావోస్‌లో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సిఇఒ కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్‌టుఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి.

పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ >>2

# ఢిల్లీ సిఎం రేఖా గుప్తా



బిజెపి ఎల్‌పి సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

డిప్యూటీ సిఎంగా పర్వేష్ సింగ్ వర్మ, అసెంబ్లీ స్పీకర్‌గా విజేంద్ర గుప్తా, మంత్రులుగా ఆరుగురు ఎంపిక

నేడు రామ్‌లీలా మైదాన్‌లో ప్రమాణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** దేశరాజధాని కేంద్రపాలితప్రాంతర ఢిల్లీ ముఖ్యమంత్రిగా బిజెపి మహిళానేతనే ఎంపికచేసింది. విద్యార్థిదశనుంచే బిజెపి రాజకీయాల్లో కొనసాగిన రేఖాగుప్తాను ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దాదాపు రెండున్నరదశాబ్దాల తర్వాత ఢిల్లీ మళ్లీ బిజెపి పాలనలోకి వచ్చింది బిజెపి పరంగా రెండోమహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా కాగా ఢిల్లీని పాలించిన మహిళా ముఖ్యమంత్రుల్లో నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా నిలిచారు. 15ఏళ్లపాటు కాంగ్రెస్ నాయకురాలు షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆ తర్వాత సుష్మస్వరాజ్ బిజెపినుంచి సిఎంగా పాలనచేస్తే ఆతర్వాత అదికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీపార్టీ చివరి రోజుల్లో ముఖ్యమంత్రిగా అతిశిమర్లేనా కొనసాగారు. ఇపుడు నాలుగోమహిళా సిఎంగా రేఖాగుప్తా ఎన్నికయ్యారు. షాలిమార్‌బాగ్‌నుంచి ఎన్నికల్లో గెలిచి మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. రేఖాగుప్తా ఢిల్లీ బిజెపి ప్రధాన కార్యదర్శిగా, బిజెపి మహిళామోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగాకూడా ఉన్నారు. >>2

## డబ్బున్న దేశానికి 21 మిలియన్ డాలర్లు ఎందుకివ్వాలి?

భారత్‌పై ట్రంప్ వ్యాఖ్య

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృథా వ్యయం కట్టడికోసం రూపొందించిన డోజ్ విభాగం నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయి. భారత్‌లోజరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్ల ఫండ్‌ను ఇటీవల ఈ విభాగం రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించారు. అమెరికా పన్నుచెల్లింపు దారుల సొమ్ము ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించారు. ఫ్లోరిడాలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ భారత్‌కు మేం ఎందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలి వారి వద్ద చాలాడబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలుచేస్తున్న దేశాల్లో అది ఒకటి. ఆవిషయంలో అమెరికా ఎప్పుడూ భారత్‌ను చేరుకోలేదు. నాకు ఆదేశంపట్ల చాలా గౌరవం ఉంది కానీ వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలాఉంది అని ట్రంప్ ఎదురు ప్రశ్నలు వేసారు. ఇతరదేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విదిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ నేతృత్వంలోని డోజ్ ఈనెల 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌కు ఉద్దేశించిన నిధులను కూడారద్దుచేసినట్లుప్రకటించింది. బంగ్లాదేశ్,నేపాల్‌లకు కేటాయించిన ఫండ్స్ కూడా రద్దుచేసింది.

# ఆధ్యాత్మిక పర్యాటకంలో ఎపి టాప్



బుధవారం తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ ఆలయాల కన్వెన్షన్, ఎక్స్‌పో 2025 ముగింపుసదస్సులో మంత్రి లోకేష్

రాష్ట్రంలో 27,105 ఆలయాలున్నాయి..

సంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత

ఐటి సిఎక్స్ ముగింపు సదస్సులో మంత్రి లోకేష్

**తిరుమల, ఫిబ్రవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశంలో హిందూ సంస్కృతిలో ఆలయాలు, పండుగలు,పూజలు కీలకమైన భాగమని, ఇది మనజీవన విధానమని రాష్ట్రమంత్రి నారాలోకేశ్ తెలిపారు. దీన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎంత సాంకేతికత, కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని భక్తి తత్వం తెలియజేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా వారి ప్రయోగం విజయవంతం కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో, తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందురోజు పూజలు చేస్తారని ఆయన గుర్తుచేశారు. నమ్మకం మాత్రమేగాక ఇదొక విజయమన్నారు. అందుకే ప్రజల్లో భక్తిభావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలని సూచించారు. తిరుపతిలో జరుగుతున్న అంతర్జాతీయ ఆలయాల కన్వెన్షన్, ఎక్స్ పో(ఐటిసిఎక్స్)2025 ముగింపుసదస్సు బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్రమంత్రి నారాలోకేశ్ హాజరై ఆధ్యాత్మికత, భక్తిభావం, ఆలయాల ప్రాశస్త్యం గురించి చక్కగా వివరించారు. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఆలయాల పాలనావ్యవస్థను ఆధునీకరించడంలో రాష్ట్రప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సానుకూల నాయకత్వం, పరివర్తనాత్మక మార్పును తీసుకురాగలదనడానికి ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నిదర్శనమన్నారు.

వేంకటేశ్వర నిత్యఅన్నదాన పథకాన్ని తిరుమలలో 1985లో ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఈ పథకాన్ని రామారావు కోటి కార్పస్ ఫండ్‌తో ప్రతిరోజూ 2వేలమంది యాత్రికులకు అన్నదానంతో ప్రారంభించారన్నారు. 2001లో చంద్రబాబు ప్రాణదానం ట్రస్ట్ ఏర్పాటుచేసి, ఔట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్ చికిత్సలు, శస్త్రచికిత్సలు, మందులు, భోజనం వంటి సదుపాయాలను ఈ ట్రస్ట్ అందిస్తోందన్నారు. ప్రస్తుతం 440 కోట్లతో ఈ ట్రస్ట్ విస్తృతమైన సేవలందిస్తోందన్నారు.

**ఆధ్యాత్మిక పర్యాటకరంగంలో అగ్రగామి:** గ్లోబల్ ఆలయాల నిర్వహణ వ్యవస్థ,విధాన రూపకర్తలు, నిపుణులను ఒకేచోట చేర్చడంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. మొన్న ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద జరిగిన పవిత్ర మహాకుంభమేళాకు హాజరైనందుకు నేను ఎంతో ఆనందించానన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికంగానేగాక ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా అందిపుచ్చుకోవడంలో ముందున్నాయనడానికి ఐటిసిఎక్స్ >>2

## మిర్చి రైతులను ఆదుకోండి

కేంద్రమంత్రి చౌహాన్‌కు సిఎం చంద్రబాబు లేఖ

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మిర్చి రైతులను ఆదుకునేలా చర్యలుమిర్చి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని సిఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కేంద్రాన్ని కోరారు.. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాయడం జరిగిందన్నారు. అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/ లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు.

కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీ >>2

## గగన్‌యాన్ జి1 కోసం సి32 దశ మోటార్ ఇంజిన్ సిద్ధం

2లో

## ఆరోగ్య మంత్రి ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ.ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్‌లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఓపీ కౌంటర్లు పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఔషధాలు అందుబాటులో ఉన్నాయా ? లేవా ? అని ఆరా తీశారు. స్ట్రెచర్లు, వీల్ ఛైర్లపై రోగులను తీసుకెళ్లే సిబ్బంది కొరత ఉందని, త్వరలోనే నియామకాలు చేపడతామన్నారు. సమాచారం ఇవ్వకుండా సెలవుపై వెళ్లిన ఆసుపత్రి సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు చర్యలు చేపడుతున్నామంటున్న మంత్రి సత్యకుమార్ రోగులతో ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నాను.ఆస్పత్రిలో శుభ్రత చాలా బాగుంది. సిబ్బంది ఓపికగా పని చేస్తున్నారు. మంచి ఆహారం అందిస్తున్నారు.

కొంత సిబ్బంది కొరతఉంది. దానికోసం నియామకాలు చేపడుతున్నాం. వాస్తవానికి గతం కంటే పరిస్థితులు మెరుగయ్యాయి. మరిన్ని సదుపాయాల కోసం కృషిచేస్తాం. డాక్టర్లు అందరూ పేషెంట్లతో ఎలా వ్యవహరిస్తున్నారని వాళ్లను అడిగి తెలుసుకు న్నాను. సిబ్బంది తమను చాలాబాగా చూసు కుంటున్నారని తెలిపారు. ఓపి సేవలు త్వరితగతిన జరుగుతున్నాయ >>2



బుధవారం సివిల్ సప్లై జిల్లా అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## ఇక మెరుగైన పౌరసరఫరాలు

ఇప్పటిదాకా 32 లక్షల మె.ట. ధాన్యం కొనుగోలు

రూ. 7,522 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం: మంత్రి నాదెండ్ల

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అందిస్తున్న సేవల్లో లోపాలను గుర్తిస్తూ మరింత మెరుగైన సేవలందించేందుకు డీఎస్వోలు, డీఎంలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి అధ్యక్షతన బుధవారం ఉదయం సివిల్ సప్లై జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అధికారులందరూ కలిసి టీం స్పిరిట్‌తో పని చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలకు జవాబుదారీతనం పెంచే విధంగా పనిచేయాలని, ఇక్కడ సివిల్ సప్లై కార్పొరేషన్ సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ రెండు >>2

## ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రేపు జరగనున్న ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. ఢిల్లీలో చంద్రబాబు పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. హోం మంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో భేటీ అయ్యే అవకాశం ఉంది.

**రాష్ట్ర పరిస్థితులపై ఢిల్లీ పెద్దలతో చర్చలు**

రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, ఇతర సాయం పై అమిత్ షాతో సిఎం చంద్రబాబు భేటీ కానున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ తో భేటీలో పోలవరం ప్రాజెక్టుకు నిధుల విడుదల గురించి చర్చించనున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయం పై చర్చించే అవకాశం ఉంది. కేంద్ర >>2

# రాష్ట్రంలో బతకలేని రైతు

కర్షకుల కష్టాలను పట్టించుకోని సిఎం చంద్రబాబు

అక్రమ కేసులకు మూల్యం తప్పదు..

గుంటూరు మిర్చియార్డులో రైతుల కష్టాలను పరిశీలించిన మాజీ సిఎం జగన్

'కోడ్' ఉల్లంఘించారని జగన్ సహా పలువురిపై కేసులు నమోదు



బుధవారం గుంటూరు మిర్చియార్డులో రైతులతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

**గుంటూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త ప్రతినిధి, :** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి గుంటూరులోని మిర్చి యార్డులో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్న రైతులతో మాట్లాడేందుకు అదే విధంగా వారి సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం గుంటూరు మిర్చి యార్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి శ్రేణులు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్ వారికి అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. జగన్ మిర్చి యార్డ్ లోకి వెళ్లి అక్కడి రైతులకు కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన మిర్చి పంటకు కనీసం రూ.10 నుంచి రూ.11 వేల గిట్టుబాటు ధర కూడా రావడం లేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.21 నుంచి రూ.27వేల వరకు గిట్టుబాటు ధర కల్పించామని గుర్తుచేశారు. గిట్టుబాటు ధర లభించక మిర్చి రైతులు విలవిల్లాడిపోతున్నారని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో అన్ని విధాల విఫలమైందని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లభించక అయిన కాడికి అమ్ముకొని నష్టాల పాలవుతున్నారని కనీసం ఈ జిల్లాలో యార్డుకు కూతవేటి దూరంలోని ఉన్నా సిఎం చంద్రబాబు నాయుడుకు మిర్చి ధరల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలైనా రైతులకు భరోసా ఇవ్వలేకాపోయింది అని అన్నారు. తన ప్రభుత్వం భయంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను అన్ని విధాల ఆదుకోవడంతో పాటు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, దిగుబడి >>2

## రాష్ట్రాలకు 1,554.99 కోట్ల విపత్తు సాయం

● ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు ● తెలంగాణకు రూ. 231.75 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** గత ఏడాది సంభవించిన తుఫాను, వరదలతో నష్టపోయిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటించింది. ఈ వరద సాయం కింద వివిధ రాష్ట్రాలకు నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్ల రూపాయలను విడుదల చేయనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ బుధవారం నాడు 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఎపి, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై >>2



బుధవారం పూణెలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

# ఢిల్లీ సిఎం రేఖా గుప్తా

>> 50 ఏళ్ల రేఖా 1974 హర్యానాలోని జింద్ జిల్లాలోని నంద్‌గఢ్ గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి భారతీయ స్టేట్‌బ్యాంకులో అధికారి. రేఖ కుటుంబం 1976లోనే ఢిల్లీకి మకాం మార్చింది. అప్పటికి ఆమె వయసు రెండేళ్లుమాత్రమే. రేఖ గుప్తా ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్య మొత్తం ఢిల్లీలోనే పూర్తిచేసారు. బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్‌సంగ్ విద్యార్థి విభాగం అఖిలభారతీయ విద్యార్థిపరిషత్‌లో చేరారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్నపుడు ఆమె దౌలత్‌రామ్ కళాశాలలో కార్యదర్శిగా ఎన్నికల్లో విజయం సాధించారు. 1995-96లో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీచేసి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రేఖ న్యాయశాస్త్రంలో ఎల్‌ఎల్‌బి పూర్తిచేసారు.

చదువు అనంతరం రేఖగుప్తా 2003-04లో బిజెపి యువమోర్చా ఢిల్లీ యూనిట్‌లోచేరి కార్యదర్శి పదవినికూడా చేపట్టారు. 2007లో ఉత్తర పీతంపుర డివిజన్‌నుంచి కౌన్సిలర్ అయ్యారు. 2007-09లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళా సంక్షేమం, శిశుఅభివృద్ధి కమిటీకి రెండేళ్లు ఛైర్‌పర్సన్‌గా కొనసాగారు. 2009లో ఢిల్లీ బిజెపి మహిళామెర్చా ప్రధానకార్యదర్శి. 2010లో బిజెపి ఆమెకు జాతీయ కార్యవర్గసభ్యురాలి హోదాను కల్పించింది. రేఖా గుప్తా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని రెండుసార్లు ఓటమి చవిచూసారు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్ స్థానం నుంచి పోటీచేసారు. ఆప్‌కు చెందిన వందన కుమారిచేతిలో సుమారు 11వేల ఓట్లతేడాతో ఓటమిచవిచూసిన రేఖా రెండోసారి కూడా 3400 ఓట్లతేడాతో ఓటమి పాలయ్యారు. అయితే 2025 అసెంబ్లీ ఎన్నికల్లో అదే వందన కుమారిని 29వేల పైచిలుకు ఓట్లతేడాతో ఓడించి మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. రేఖాగుప్తా ఎంపికను చివరి నిమిషంవరకూ గోప్యంగానే ఉంచింది. మద్యప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన వ్యూహాన్నే ఢిల్లీకి కూడా బిజెపి వర్తింపచేసింది. అలాగే బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళా సిఎం ఎవ్వరూ లేకపోవడంతో ఢిల్లీకి మహిళా సిఎంను నిలబెట్టాలన్న వ్యూహంతోనే రేఖాగుప్తాను ఎంపికచేసారు. దీనికితోడు పార్టీ రాజకీయాల్లో విద్యార్థి దశనుంచి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న గుప్తాను అనూహ్యంగా విజయం వరించింది. మొదటిసారి ఎమ్మెల్యే కావడం ఆపై వెనువెంటనే సీఎం పదవి ఆమెను వరించడంతో పార్టీశ్రేణులు కూడా ఆమెను అభినందిస్తున్నాయి.

**డిప్యూటి సిఎంగా పర్వేశ్‌సింగ్ వర్మ**

కాగా సిఎంగా మహిళా అభ్యర్థిని ఎంపికచేసిన బిజెపి డిప్యూటి సిఎంగా కేజ్రివాల్‌పై గెలిచిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మను ఎంపికచేసారు. అలాగే స్పీకర్‌గా విజయేంద్రగుప్తాను ఎంపికచేసినట్లు బిజెపి హైకమాండ్ వెల్లడించింది. పరిశీలకులుగా మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్, పార్టీ జాతీయ కార్యదర్శిల సమక్షంలోనే జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో ఏకగ్రీవంగా రేఖాగుప్తాను ఎన్నుకున్నారు. ఇక గవర్నర్ వికె సక్సేనాను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరతారు. సిఎంతోపాటు సుమారు ఆరుగురు కేబినెట్‌మంత్రులుగా ప్రమాణంచేస్తారని తేలింది. మధ్యాహ్నం 12.30 గంటలకు రామ్‌లీలామైదాన్‌లో ప్రముఖులు సమక్షంలో ప్రమాణస్వీకార వేడుకలు జరుగుతాయి.

**ప్రధానిమోడీ, అమిత్‌షాల హాజరు**

కాగా ప్రమాణస్వీకార సభకు ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఇతర కేంద్ర మంత్రులతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్ నాయకులతోపాటు పారిశ్రామికవేత్తలు, బాలివుడ్ నటులు, ఇన్వెస్టర్లు అందరూ హాజరవుతున్నారు. సుమారు 50వేలమందికిపైగా ఈ రామ్‌లీలామైదాన్ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా. ఇందుకు సంబంధించి ఢిల్లీయంత్రాంగం ఇప్పటికే భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లుచేసింది.

# కృష్ణపట్నం భూముల బదలీకి ఉత్తర్వులు

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** చైన్నై బెంగుళూరు పారిశ్రామిక నడవా పరిధిలోని కృష్ణపట్నం నోడ్‌కు సంబంధించిన 2500.4 ఎకరాలను ఏపీఐఐసీ నుంచి ప్రత్యే వాహక నౌక కు ఔట్‌రైట్ సేల్స్ విధానంలో బదిలీ చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ భూములకు సంబంధించి ఇండియన్ స్టాంప్ చట్టం సెక్షన్ 9 ప్రకారం వర్తించే మినహాయింపులను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖను ఆదేశించింది. గతంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 2139.15 ఎకరాలను బదిలీ చేసేందుకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఆ భూముల బదలీకి నిర్దేశించిన రూ.34 కోట్లు స్టాంపుడ్యూటీ కింద మినహాయింపులిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

# ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

>> వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మిర్చి రైతుల సమస్యలపై సిఎం మాట్లాడనున్నారు. మిర్చి ధర పతనంతో కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే చంద్రబాబు లేఖలు రాశారు. ఈ రాత్రికి సిఎం తిరిగి అమరావతి చేరుకోనున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన కారణంగా గురువారం జరగాల్సిన కేబినేట్ భేటీ వాయిదా పడింది.

# ప్రకృతి సేద్యంతో మరింత వృద్ధి

>> క్యాపిటల్ అడ్వజైర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని.. ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని సిఎం చెప్పారు. రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు. మేము వ్యవసాయంలో జాతీయ స్థాయిలో అన్ని సాగుపద్ధతుల్లోను, ఉత్పత్తిరంగంలో ముందంజన ఉండాలనుకుంటున్నాం, ఇందుకు మీ సహకారం ఇవ్వాలని పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్‌ను సిఎం చంద్రబాబునాయుడు కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్ననాయుడు పాల్గొన్నారు.

# ఆరోగ్య మంత్రి ఆకస్మిక తనిఖీలు

>> న్నారు. మందులు తీసుకునే దగ్గర కాస్త క్యూ ఉంది. దాని నివారణకు మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎటువంటి సంక్లిష్ట వ్యాధుల నియంత్రణ, నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గుల్లియన్ బారీ సిండ్రోమ్ (జిబిఎస్) విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, అన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల (జిజిహెచ్)లో తగిన వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి సత్య కుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు. జిబిఎస్ కేసుల వివరాలను పూర్తి స్థాయిలో విశ్లేషించి, ఈ వ్యాధి సోకడానికి, విస్తరించడానికి గల కారణాలను గుర్తించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ఈ వ్యాధి లక్ష మందిలో ఒకరిద్దరికి మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో గత ఏడాది పది ప్రభుత్వ ఆసుపత్రుల్లో 301 కేసులు నమోదుకాగా, వీటిలో అధిక మొత్తంలో 115 కేసులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదవ్వడానికి కారణం ఆ ఆసుపత్రిలో న్యూరాలజీకి సంబందించిన అన్ని రకాల వైద్య సేవలు, ఔషదాలు అందుబాటులో ఉండటమేనన్నారు. అదే విధంగా ఈ ఏడాది జనవరిలో 43 కేసులు నమోదు కాగా వారిలో 17 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జిబిఎస్ వ్యాధి బారిన పడిన వారికి తగిన వైద్య సేవలు అందజేసేందుకు అవసరమైన ఇమ్యూనోగ్లోబులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒక పేషంట్ కి రోజుకి ఐదు ఇంజక్షన్లు ఐదు రోజుల పాటు ఇవ్వాల్సి ఉంటుందని, బహిరంగ మార్కెట్ లో ఈ ఇంజక్షను ఖరీదు దాదాపు రూ.20 వేల వరకూ ఉందని, అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో దీన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఎన్.టి.ఆర్.వైద్య సేవ పథకం క్రింద కూడా ఈ వ్యాధి కవర్ చేయబడుతున్నదన్నారు.

# ఇద్దరిపై పోక్సో కేసు నమోదు

**వెంకటగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తం** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణానికి చెందిన 10వ తరగతి విద్యార్థినికి గర్భవతిని చేసిన ఇద్దరిపై వెంకటగిరి పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. 10వ తరగతి చదువుతున్న తన కూతురును ఇద్దరు వ్యక్తులు గర్భవతిని చేశారంటూ బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత కొన్నిరోజులుగా బాలిక శరీరంలో మార్పులు గమనించి బిడ్డకు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా గర్భవతిగా నిర్ధారణ చేశారు. మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో షేక్ రబ్బానీ (38), చినబాబు అలియాస్ బాలు (33)లను ప్రాథమికంగా నిందితులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎవి రమణ తెలిపారు.

# మిర్చి రైతులను ఆదుకోండి

>> యంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ / స్ప్రింక్లర్లను ఏ ఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి ధరలపై వివరాలను సిఎం సమర్పించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసి రైతులకు సాయంపై వెంటనే జోక్యం చేసుకోవాలని కోరనుంది. ఈ క్రమంలోనే ఆయనకు సీఎం చంద్రబాబు లేఖలను రాసారు.. ఈ నేపథ్యంలో మిరప ధరలపై సీఎం చంద్రబాబు అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. గతేడాది డిసెంబరు 26 ఈ ఏడాది ఫిబ్రవరి 5,11 తేదీల్లో కేంద్రానికిలేఖలురాశారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఎంపీలు కూడా కేంద్రపెద్దలను కలసి సమస్యను వివరించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి రైతుల సమస్యలపై వివరించనున్నట్లు సమావేశంలో సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.

# 1,554.99 కోట్ల విపత్తు సాయం

>> ప్రకటన చేసింది.

కాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వరదలు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు గతంలోనే ఎస్‌డిఆర్‌ఎఫ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 27 రాష్ట్రాలకు గానూ మొత్తం రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ నుంచి 18 రాష్ట్రాలకు రూ.4,808.30 కోట్లు కేంద్రం అందించింది. రాష్ట్ర విపత్తునిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ.2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ.719.72 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇక ఎన్డీఏ మిత్రపక్షాలలో ఎపి, బిహార్‌లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటాయించారని విమర్శలు చోటు చేసుకున్నాయి.



బుధవారం సమావేశమైన మూడు రాష్ట్రాల జలవనరుల మంత్రులు ఉత్తమ్, డికె శివకుమార్, నిమ్మల

### సానుకూల వాతావరణంలో చర్చించుకుందాం

# నీటి వివాదాలు పరిష్కరించుకుందాం

### మూడు రాష్ట్రాల జల వనరుల మంత్రుల ఏకాభిప్రాయం

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర జలశక్తి సంఘం ఆధ్వర్యంలోని అఖిలభారత స్థాయి ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, డికె శివకుమార్, ఉత్తమ కుమార్ రెడ్డిలు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒకవైపు కర్ణాటక, మరోవైపు తెలంగాణ సరిహద్దుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 3 రాష్ట్రాల సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎవరు నష్టపోకుండా మూడు రాష్ట్రాల రైతులు శ్రేయస్సు కోసం సమిష్టి నిర్ణయాల ద్వారా, సంప్రదింపుల ద్వారా కలసి కృషి చేద్దాం అన్నారు. తుంగభద్ర నీటి నిల్వ, పూడిక వంటి అంశాలతో పాటు ఇతర అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంలో రామానాయుడు మాట్లాడుతూ, ఈ ఏడాది నీటిని కాకుండా, గత పది సంవత్సరాలుగా కృష్ణానదికి వస్తున్న నీటిని చూడాలని వారి దృష్టికి తీసుకెళ్ళారు. కృష్ణా నది దిగుకు నీరు రావడం కష్టమవుతుందని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల వంటి ప్రాజెక్టులు నిండితేనే, కిందకు నీరు వస్తుందని రామానాయుడు వివరించారు. ఈ దశలో కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ఆయికట్టులకు నీరందించడం కష్టంగా మారిందని నిమ్మల వివరించారు. అలాగే శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాల్లో ఉన్న నీటిని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. తద్వారా ఇరు రాష్ట్రాల రైతులకు ఎటువంటి పంట నష్టం, తాగు నీటి ఇబ్బంది లేకుండా జూన్ వరకు ప్రణాళిక బద్ధంగా పరస్పర అంగీకారంతో పనిచేయాలనుకున్నారు. తుంగభద్ర రిజర్వాయర్ పూడికతీతకు ప్రత్యామ్నాయంగా చేపట్టవలసిన చర్యలు గురించి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఎపి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలుస్తానని కోరారు. ముందు తగు ప్రతిపాదనలతో అధికారుల స్థాయిలో చర్చించి ఆ తదుపరి ముఖ్యమంత్రిని కలవొచ్చని ఆయనకు సూచించారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్దేశిత గడువులోగా పూర్తి

### కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఉదయ్ పూర్ లో అఖిల భారత స్థాయిలో జరుగుతున్న రాష్ట్రాల జల వనరుల శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు బుధవారం కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ప్రత్యేకంగా కలిసారు. ఆయనకు రాష్ట్ర నీటి వనరులు, జరుగుతున్న పనులు, కావాల్సిన సాయం తదితర అంశాలతో నివేదిక అందజేశారు. నివేదిక లోని అంశాలను విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రధాని మోదీ కూడా పోలవరం ప్రాజెక్ట ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నట్లు చెప్పారు. త్వరలో తాను కూడా పోలవరం ప్రాజెక్ట సందర్శనకు వస్తానని హామీ ఇచ్చారు. తొలుత రామానాయుడు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు జల వనరుల శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుని మూడుసార్లు సందర్శించి, పోలవరం పూర్తికి గడువును 27 డిసెంబర్ కు నిర్దేశించి నిర్దేశించినట్లు మంత్రి నిమ్మల కేంద్రమంత్రికి వివరించారు. సాంకేతిక అంశాలకు సంబంధించి డిజైన్లను త్వరితగతిన ఆమోదించి, పంపించాలని కోరారు. అలాగే 2025 డిసెంబర్ నాటికి డయా ఫ్రంవాల్ నిర్మాణం, 2027 డిసెంబర్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు అధికారులు, ఏజెన్సీలతో సిఎం రివ్యూలు చేస్తున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు కూడా ఇప్పటికే రెండు కట్టర్లతో మొదలయ్యాయని, మార్చి నుండి మూడో కట్టర్‌తో పనులు మొదలుపెడతామని చెప్పారు. డివాల్ నిర్మాణంతో పాటు సమాంతరంగా ఈసిఆర్‌ఎఫ్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్యాప్1 లో ఇప్పటికే డివాల్ నిర్మాణం పూర్తయ్యిందని, ఈసిఆర్‌ఎఫ్ నిర్మాణానికి పెండింగ్ లో ఉన్న అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వివరాలను ప్రతినెలా, కేంద్రానికి తెలియచేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని, అందుకుగానూ, ప్రతి నెలా కేంద్రానికి పనుల వివరాలు పంపిస్తామని తెలిపారు.

# సిఇసిగా జ్ఞానేశ్వర్‌కుమార్ బాధ్యతల స్వీకారం

### కమిషనర్‌గా విధుల్లో చేరిన వివేక్ జోషి



బుధవారం సిఇసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జ్ఞానేశ్ కుమార్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గా ఎంపికచేసిన జ్ఞానేశ్ కుమార్ బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు కొత్త కమిషనర్‌గా నియమితులయిన వివేక్‌జోషికూడా ఎన్నికల కమిషనర్‌గా విధుల్లోచేరారు. 2024 మార్చినెలనుంచి ఎన్నికలసంఘంలో కమిషనర్‌గా పనిచేస్తున్న జ్ఞానేశ్ కుమార్‌ను చీఫ్‌కమిషనర్‌గా పదోన్నతి కల్పించారు. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ కూడా జారీచేసారు. ఇప్పటివరకూ పనిచేసిన రాజీవ్‌కుమార్ పదవీకాలం పూర్తికావడంతో ఆయన మంగళవారమే పదవినుంచి దిగిపోయారు. ఇక రెండో ఎన్నికల సంఘం కమిషనర్‌గా ఉత్తరాఖండ్ కేడర్‌కు చెందిన సుఖ్‌బీర్‌సింగ్ సంధు కొనసాగుతున్నారు. జోషి హర్యానాకేడర్ మాజీ ఐఎఎస్ అధికారి. ఆయన్ను కమిషనర్‌గా జ్ఞానేశ్వర్‌పనిచేసిన పోస్టులో నియమించారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడమే ముందు ప్రధాన లక్ష్యమని, అంతే కాకుండా 18 ఏళ్లునిండిన ప్రతిపౌరుడుకూడా ఓటరుగా నమోదుచేసుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకుని తమకు నచ్చిననేతలను చట్టసభలకు ఎన్నుకునేవిధంగా అవగాహన పెంచాల్సిన కర్తవ్యం ఎన్నికల సంఘానిదేనని అన్నారు. ఎన్నికలసంఘం నిరంతరం ఓటర్లతో మమేకమై పనిచేస్తుందని ఆయన అన్నారు.

# రాష్ట్రంలో బతకలేని రైతు

>> ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతుల కష్టాలు కనిపించడం లేదని వారి బాధల పట్ల కనీసం కనికరం కూడా లేదన్నారు. రైతుల పట్ల కూటమి సర్ కార్యహరిస్తున్న తీరుపై మాజీ సిఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలకు సూచించారు. రాజకీయ దురుద్దేశంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఎల్లకాలం ప్రభుత్వం ఇదే ఉండదని తమ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తనను మిర్చి యార్డు సందర్శించకుండా అడ్డంకులు సృష్టించారని కనీసం ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన భద్రత కూడా కల్పించలేకపోయారని ఆరోపించారు. ఇవన్నీ కూడా తను గుర్తుపెట్టుకుంటానని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేయాలో తనకు తెలుసునని జగన్ హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డితో తమ ఆవేదన వ్యక్తం చేసిన మిర్చి రైతులు.. మిర్చి యార్డులో రైతులను స్వయంగా కలిసి ధరల గురించి ఆరా తీశారు. రైతులు తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని జగన్ ఎదుట వాపోయారు. గతంలో మేలు రకం మిర్చి రూ.18,000 నుండి 20 వేల రూపాయల వరకు కొనుగోలు చేసేవారిని ప్రస్తుతం రూ. 10,000 రూపాయలు కూడా కొనే పరిస్థితి లేదని జగన్ వెదుట రైతులు వెల్లబుచ్చారు. యార్డులో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని మరికొందరు రైతులు జగన్ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు రైతులు సీజన్లో మధ్యాహ్నం భోజనం కూడా సరిగా కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి యార్డుకు మాజీ సిఎం జగన్ వస్తున్నారని సమాచారంతో వైసీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.

**ఎన్నికల నిబంధల ఉల్లంఘనపై కేసునమోదు :**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటన వాయిదా వేసుకోమని పోలీసులు తెలిపినా పటించుకోకుండా మిర్చియార్డు పర్యటించినందు వల్ల ఎన్నికల కోడ్ నిబంధపై జగన్‌తో పాటు కోడాలినాని, అంబటి రాంబాబు మేరుగు నాగార్జున, అప్పిరెడ్డిలపై కేసునమోదు చేశారు.

# ఇక మెరుగైన పౌరసరఫరాలు

>> కలిసి ఒకే నిర్ణయంతో ముందుకు సాగాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిలబడి మెరుగుగా పనిచేయడం తద్వారా అంతిమంగా వ్యవస్థ నిలబడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించిన తర్వాత మిల్లర్లకు వద్దు ప్రభుత్వానికే ధాన్యం అమ్ముతామనే పరిస్థితి రైతు నుంచి వచ్చిందన్నారు. ఇప్పటివరకు 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ.7,522 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 24 గంటల్లోనే రూ.7,508 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నష్టపోయి, నమ్మకాన్ని కోల్పోయిన రైతుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం2 పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడానికి, పథకాల అమలులో పారదర్శకత పెంచేందుకు ప్రతిఒక్కరూసహకరించాలని మంత్రి నాదెండ్ల పిలుపునిచ్చారు. అందుకు ప్రజల్లో ఉన్న సందేహాలను నివృతి చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి అధికారులదేనని స్పష్టం చేశారు. అందుకు తగ్గట్లుగా అధికారుల సిద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో తగిన చర్యలుచేపట్టాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఆన్‌లైన్ వ్యవస్థకు సిద్ధం కావాలన్నారు. గత 25 సంవత్సరాల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేషన్ షాపు నుంచి ఒక బస్తా బియ్యం దారి మళ్లితే వెంటనే ఫోన్ వచ్చేదని, ఈ విధంగా ప్రజలకు రేషన్ మాఫియాపై అవగాహన పెంచాలని సూచించారు. దేశంలో ఇప్పటికీ చాలామంది పేదవాళ్ల ఆహారం(ధాన్యం)కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వచ్చే అకడమిక్ సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మిడ్ డే మీల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పౌర సరఫరాల శాఖ నుంచి సన్న బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో అందించబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సివిల్ సప్లై, తూనికలుకొలతలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఇక రైతు సేవా కేంద్రాలు, రైస్‌మిల్లు మధ్య ధాన్యంతేమ శాతంలో తేడా వస్తే చర్యలు తీసకుంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. నాదెండ్ల రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా రూ.7522 కోట్లు జమ చేశాం. అందులో 24 గంటల్లోనే రూ.7508 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. ధాన్యం సేకరణలో 30 వేల లారీలు, 37 వేల మంది హమాలీలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటకంలో ఎపి టాప్

>> నిదర్శనమన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం, టెంపుల్ టూరిజంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఏటా 36-40మిలియన్ల మంది యాత్రికులు సందర్శిస్తున్నారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 27, 105 ఆలయాలు నిలయంగా ఉందన్నారు. ఐటిసిఎక్స్ దేవాలయాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రపంచ సమాజం అన్నారు.

**అందరూ సంస్కృతిని కాపాడుకోవాలి:**

హిందూ ధర్మం సనాతనమైందని, మానవసేవే మాధవసేవగా సాటి మనుషులకు సమాజానికి సేవచేస్తే , ఆదేవుడికి సేవచేసినట్లేనని హిందూ ధర్మం చెబుతుందని మంత్రి లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మన దేశసంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పదన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందని ,మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు ముఖ్యమైనవన్నారు. పిల్లలకు గంటలు గంటలు ఫోన్లు, ట్యాబ్‌లు ఇచ్చే పద్ధతికి స్వస్తిచెప్పాలన్నారు. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్ల ,మన పండుగలు, ఆచారాలు గురించి పుస్తకాలు ఇవ్వాలన్నారు. అందరం కలసి సంస్కృతిని కాపాడుకోవాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టిలో ఆలోచించి ఆలయాల పరిపాలనను మెరుగుపరచడానికి సిబ్బంది, భక్తుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు. అర్చకుల పారితోషికం నెలకు 15వేల రూపాయలకు పెంచారన్నారు. అనంతరం ఐటిసిఎక్స్ నిర్వాహకులు మంత్రి లోకేశ్‌ను దుశ్శాలువతో సన్మానించి, శ్రీవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్, ఐటిసిఎక్స్ టెంపుల్‌కన్వెన్షన్ వ్యవస్థాపకుడు గిరీష్‌వాసుదేవ్‌కులకర్ణి, ఛైర్మన్‌ప్రసాద్‌లాడ్, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి ఉ.9.59
విశాఖ మ.1.29
వర్జ్యం : సా.5.53-7.39
దు.ఉ.10.33-11.20, 2) మ.3.13-4.00
శుభసమయం : ఉ.8.15-8.40
రా.8.00-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో గౌరవం పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**వృషభం:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. జీవిత భాగస్వామ్య సాయం అందిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి కొంతవరకు బయటపడతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు.

**సింహం:** అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**కన్య :** రుణాలు తీరి ఊరట చెందుతారు. విలువైన సమాచారం అందుకొంటారు.

**తుల :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానాలు పొందుతారు.

**వృశ్చికం:** పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. కొత్త మిత్రుల పరిచయం.

**కుంభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులు పూర్తి.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడులు ఎక్కువవౌతాయి. ఖర్చులు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### ఎయు విసి
## ఆచార్య జి.పి.రాజశేఖర్‌కు
### పలువురి అభినందనలు

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా నియమితులైన ఆచార్య జి.పి.రాజశేఖర్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఏయూ విశ్రాంత అధ్యాపకులు సంక్షేమ సంఘం బాధ్యులు ఆచార్య డీబీఆర్ఎన్‌కె బెనర్జీ ఒక ప్రకటనలో నూతన వీసీ ఏయూలో సంస్కరణలు చేపట్టాలని శత వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఆచార్య రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏయూ పూర్వ వైభవం సంతరించుకొంటుందన్నారు. శాసనమండలి పూర్వపు సభ్యుడు అమ్మినేని శివరామకృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం ఓఎస్‌డి డాక్టర్ నిరీక్షణకుమార్ తదితరులు రాజశేఖర్ నియామకాన్ని స్వాగతించారు.

## ఎమ్మెల్యేల అవగాహన సదస్సు వాయిదా..
### రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర

**విజయవాడ, ఫిబ్రవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసన సభా భవనంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించాల్సిన ఎమ్మెల్యేల అవగాహన సదస్సు అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తెలిపారు. ఈ అవగాహన సదస్సు మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తదుపరి తెలియజేస్తామన్నారు. ఈ అవగాహన సదస్సును లోక్‌సభ స్పీకరు ఓం బిర్లా ప్రారంభించాల్సి ఉంది. మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ ఎం.వెంకయ్యనాయుడు కీల ప్రసంగం చేయాల్సివుంది. ఈ సమావేశాలను మార్చిలో శాసనసభా సమావేశాలు ముగిసిన తరువాత తిరిగి నిర్వహించే అవకాశం ఉంది.



తిరుపతిలో టిడిపి నేతలు, కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమావేశం

# పనిచేసేవారిని ప్రోత్సహిస్తా!

- కార్యకర్తలకు అండగా నిలబడాలి
- సాంకేతికతతో మదించి పదవులు
- తిరుపతిలో కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి లోకేశ్

**తిరుపతి,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశంపార్టీలో పదవుల పంపిణీకి కొత్తవిధానం తీసుకువస్తామని, ఎక్కడకు వెళ్ళినా కార్యకర్తలను కలవడానికి ప్రాధాన్యం ఇస్తానంటూ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రమంత్రి నారాలోకేశ్ తెలిపారు. పార్టీలో పనిచేసేవారికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ పద్దతిలో సాంకేతికతతో పనితీరును మదింపుచేసి, గుర్తించిన వారికి పదవులు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. పార్టీలో జాతీయ అధ్యక్షుడి నుండి బూత్ఇన్‌ఛార్జి, బూత్‌కమిటీ సభ్యుల వరకు "కుటుంబ సాధికార సారధి"నమోదు కావాల్సి ఉంటుందన్నారు. ఒకరోజు తిరుపతి పర్యటనకు బుధవారం ఉదయం వచ్చిన మంత్రి నారాలోకేశ్ పార్టీ కార్యకర్తలు, నేతలతో తిరుపతి కపిలతీర్థంలోని పార్టీ కార్యాలయంలో సుదీర్ఘంగా ఐదుగంటల పాటు సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు పులివర్తినాని, బొజ్జలసుధీర్‌రెడ్డి, తిరుపతినాయకులు నరసింహయాదవ్, శ్రీధర్ వర్మ, వట్టికుంటశంకరనారాయణ, సుగుణమ్మ, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, రవినాయుడు,సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతి యాదవ్, బుల్లెట్‌రమణ తదితరులతో కలిసి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం సమన్వయసమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. పార్టీలేకపోతే మనం ఎవరూ లేమని గుర్తుంచుకోవాలన్నారు. మనకు సమాజంలో గౌరవం లభిస్తుందంటే అందుకు కారణం తెలుగుదేశం పార్టీనే అన్నారు.

**- మొదట కార్యకర్తలతోనే సమావేశమవుతా:** టిడిపి కోటి సభ్యత్వంతో అతిపెద్ద కుటుంబంగా మారడానికి కార్యకర్తే అధినేత అని మంత్రి లోకేశ్ ఉద్ఘాటించారు. ఇకపై ఏ నియోజకవర్గం పర్యటనకువెళ్ళినా మొదట కార్యకర్తలతోనే సమావేశమవుతానని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మా అందరికీ పదేపదే చెప్పేది ఒక్కటేనని, ఏ నియోజకవర్గంలో పర్యటించినా అక్కడి క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీ సభ్యులను కలిసి మాట్లాడాలన్నారు."బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ,,మన టిడిపి యాప్, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కావాలని మంత్రి ఆదేశించారు. అందులో భాగంగానే పార్టీని బలోపేతం చేసేందుకు సగంరోజు మీతోనే గడుపుతున్నానన్నారు. పార్టీ, ప్రభుత్వం రెండు అనుసంధానమై పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తన పాదయాత్రలో అన్నా "నేను కష్టపడ్డాను...నన్ను గుర్తించడంలేదు"అని చాలామంది నాతో చెప్పారన్నారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తానని, పనిచేసేవారిని ప్రోత్సహిస్తానని మరోసారి స్పష్టం చేశారు.

**-పార్టీ సుప్రీం...కూటమిని కలుపుకుని పనిచేయండి:** పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ నిర్ధేశం చేశారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా జయప్రదం చేయాలని ,కూటమి పార్టీల నేతలను కలుపుకుని పనిచేయాలని సూచించారు. ఏ విషయం అయినా సమిష్టిగా చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యకర్తలకు ఏ పార్టీ చేయని విధంగా ప్రమాద బీమా 5లక్షలు రూపాయలు చేశామన్నారు. త్వరలో కార్యకర్తల ఆరోగ్యానికి సంబంధించి కూడా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. కార్యకర్తల పిల్లలకు ఉద్యోగాలు కల్పించేందుకు పార్టీ కార్యాలయంలో కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేస్తామన్నారు.

**-వైసిపి దుష్ప్రచారం తిప్పికొట్టండి:** పార్టీలో గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని, మన లక్ష్యం పార్టీ బలోపేతం కావడమేనని మంత్రి అన్నారు. నేడు వైసిపికి ప్రతిపక్షహోదా కూడా లేదని, వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాలని ఆయన నేతలకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అన్నీ అప్పులుచేసి పోయారని, అయినా ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని ,ఫెన్షన్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల వైసిపి నుండి స్వతంత్రులుగా ఉన్న 15మంది కార్పొరేటర్లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# తిరుమల సమాచారం


## ధ్వజారోహణంతో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ఆరంభం



**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా మొదలయ్యాయి. అర్చకుల వేద మంత్రోచ్ఛరణలు, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారు, వినాయకస్వామి, చండీకేశ్వరస్వామి, వల్లిదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో మకర లగ్నంలో నందిచిత్రంతో కూడిన ధ్వజపటం అధిరోహింపజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు మణివాసన్ గురుకుల్ వేదోక్తంగా ధ్వజపటం ఎగురువేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం విశేషంగా జరుగుతుంది. 27న కల్యాణోత్సవం, 28న త్రిశూలస్నానంతో ,ధ్వజావరోహణంతో ముగుస్తాయి. అనంతరం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు ఉదయగురుకుల్ పాల్గొన్నారు.

## బోర్డు సభ్యుడు రాజీనామా చేయాలి

- ఆయన తీరు బాధ్యతారాహిత్యం
- టిటిడి ఉద్యోగ, ప్రజాసంఘాలు డిమాండ్



**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకునిగా, భక్తిభావంతో వ్యవహరించాల్సిన ఓ బోర్డుసభ్యుడు ఆలయం వెలుపలకు వచ్చేముందు మహద్వారం గేట్ వద్ద ఉద్యోగిపై చిందు లేయడం, దుర్భాషలాడటం మంచిది కాదని, విచక్షణారహితంగా ప్రవర్తించిన ఆయన వెంటనే పదవికి రాజీనామా చేయాలని టిటిడి ఉద్యోగ ,ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తితో భక్తుల పట్ల, ఉద్యోగుల పట్ల హుంధాగా ఉండాల్సిన బోర్డు సభ్యుడే ఇలా వ్యవహరించడం భక్తులను కలచివేసిందని అంటున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సిఎంఒ కార్యాలయం టిటిడి అధికారులను సంప్రదించి సిసికెమెరా పుటేజీ వివరాలు ఆరా తీసిందని తెలిసింది. ఉద్యోగి పట్ల దురుసుగా, రాయలేని మాటలతో దుర్భాషలాడిన కర్నాటక బోర్డుసభ్యుడు పదవికి రాజీనామా చేయకుంటే దశలవారీగా ఆందోళనలను చేపడతామని టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు చీర్ల కిరణ్, తదతరులు హెచ్చరించారు. మహద్వారం గేట్‌లో విధుల్లో ఉన్న బాలాజీకి అండగా నిలబడతామన్నారు. టిటిడి నిబంధనలప్రకారం నడచుకోవాల్సిన విఐపిలు కూడా అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగదన్నారు. విఐపిలు కూడా దేవదేవుని దర్శనానంతరం సాధారణ భక్తులలాగే బయటకు వెళ్ళాల్సి ఉందన్నారు. అయితే బోర్డు సభ్యుడనే భావంతో మహద్వారం గేట్‌తెరవలేదని ఆయన తీరు ఉద్యోగుల అంకితభావ సేవలను కలచివేస్తోందన్నారు. ప్రభుత్వం, టిటిడి ఆయన పై చర్యలు తీసుకోకుంటే దశలవారీగా ఆందోళనలు చేస్తామని చెబుతున్నారు. కాగా ప్రజాసంఘాలు కూడా బోర్డుసభ్యుడి వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిరుమలలో తప్పిపోయిన భక్తుడు



**తిరుమల,ఫిబ్రవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడు కుటుంబసభ్యుల నుండి క్యూలైన్‌లో తప్పిపోయాడు. నాలుగురోజులైనా ఆచూకీ తెలియకపోవడంతో కుటంబసభ్యులు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏలూరుజిల్లా పోనంగిగ్రామానికి చెందిన దాసరి సీతారం కుటుంబంతో ఈనెల 15న తిరుమలకు వచ్చారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో స్కానింగ్ వద్ద తప్పిపోయాడు. కుటుంబసభ్యులు దర్శనానంతరం వెలుపలకు వచ్చారు. ఆయన ఆచూకీ తెలియలేదు. తిరుమల,తిరుపతి ,స్వగ్రామంలో వెదికినా కనబడలేదు.దీంతో కుటుంబసభ్యులు తిరుమలకు వచ్చి 1 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. ఆ చూకీ తెలిస్తే 9440696769, 9440796771 నంబర్లకు తెలియజేయాలని కోరారు.

# పోలీసులను బెదరించడాన్ని జగన్ మానుకోవాలి
### - రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తమను ఇబ్బందులు పెట్టిన పోలీసులు ఎక్కడ ఉన్నా తీసుకొచ్చి బట్టలు ఊడదీసి నిలబెడతామంటూ మాజీ సీఎం జగన్ పోలీసులను బెదిరించడాన్ని ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలీసు అధికారులసంఘం రాష్ట్రఅధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు మాట్లాడారు. 8 నెలల క్రితం ఉన్న పోలీసులే ఇప్పుడూ ఉన్నారనే విషయాన్ని జగన్ గ్రహించాలన్నారు. రాజకీయాలకు, వర్గాలకు, రాగద్వేషాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. చట్టం, న్యాయం, ధర్మం, సత్యానికి సంకేతాలైన ఆ నాలుగు సింహాలకే పోలీసులు సెల్యూట్ చేస్తారు తప్ప చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వారికి చేయరనే సంగతి జగన్ తెలుసుకోవాలని సూచించారు. పోలీసులపై ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయొద్దంటూ హితవు పలికారు. పోలీసులపై చేసిన బెదిరింపు వ్యాఖ్యలను జగన్ వెంటనే వెనిక్కి తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.ఆయన స్థాయిని ఎంటో గుర్తించుకోవాలన్నారు.ఓ బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధి, మాజీ ముఖ్యమంత్రికి మాట్లాడే తీరు నేర్పించాల్సిరావడం ఇబ్బందికరంగా ఉందన్నారు. చట్టాలపై ఆయనకు ఏ మాత్రం గౌరవం లేదనే విషయాన్ని ఈ వ్యాఖ్యలే బహిర్గతం చేస్తున్నాయని మండిపడింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడ దిగజారాయో చెప్పాలని డిమాండు చేసింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మిర్యాల బాలసురేష్ జి అక్కిరాజు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త** నిర్వహణ పరమైన కారణాల వల్ల సికింద్రాబాద్-దానాపూర్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 12791/92 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నేటి (ఈనెల 20)నుంచి 28వ తేదీ వరకు రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వర్గాలు తెలిపాయి.

## విజయవాడలో విశేషంగా ఆకట్టుకుంటున్న 'గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025'



గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" చీరల ప్రదర్శన

**విజయవాడ,ఫిబ్రవరి19, ప్రభాత వార్తప్రతినిధి:** విజయ వాడలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైనగ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. మహిళలు ఈ ప్రదర్శనకు భారీగానే తరలి వస్తున్నారు. స్థానిక మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఇటీవల ఈ ప్రదర్శనను ప్రారంభించారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 ఆదివారం తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు డీజీఎం విజ్ఞప్తి చేశారు.ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై ఎప్కో పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

## అమరావతిలోని 13 గ్రామాల్లో ఒకేరోజు రూ.12,422 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి19 ప్రభాతవార్త** అమరావతి రాజధాని అభివృద్ధి దేశంలో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. అటు ప్రపంచ బ్యాంకు నిధులు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్,ఇటు కేంద్ర ప్రభుత్వం నిధులు ఖరారు కావడంతో రాజధాని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసింది. అందులో భాగంగా ఏపీ సి ఆర్ డి ఏ ఒకే రోజు 14 గ్రామాలలో 12,422 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు బుధవారం టెండర్లు పిలిచి రికార్డు సృష్టించింది. రాజధాని నిర్మించనున్న గ్రామాలలో ఇప్పటికే 13 గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచన ప్రభుత్వం తాజాగా ఒకే రోజు మరో 13 గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లను పిలిచింది. ఏపీ సి ఆర్ డి ఏ పరిధిలోని లింగాయపాలెం ,ఉద్దండ రాయునిపాలెం, వెలగపూడి, మందడం, కృష్ణాయపాలెం, మల్కాపురం, మందడం, అయినవోలు ,వెలగపూడి, వెంకటపాలెం, కూరగల్లు, నౌలూరు, నిడమర్రు గ్రామాలలో అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించింది. పైన పేర్కొన్న భూ సమీకరణ చేసిన గ్రామాలలో మౌలిక సదుపాయాలు, లే అవుట్ల అభివృద్ధి కోసం టెండర్లు పిలిచారు. 7ఏ జోన్ పరిధిలో 1235.52 కో, 9 జోన్ పరిధిలో 2774 కోట్ల తోను,9ఏ జోన్ పరిధిలో 1817 కోట్ల వ్యయం తోను, 10జోన్ లో 1487.50 కోట్ల తోనూ,12 జోన్ పరిధిలో 2949 కోట్ల తోను,12ఏ జోన్ పరిధిలో 2159 కోట్ల రూపాయల అంచనా వ్యయంతోను అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచారు. టెండర్లలో పాల్గొనేందుకు నేటి నుంచి మార్చి 6 చివరి గడువు కాగా, అదే రోజున సాంకేతిక బిడ్ కూడా తెరుస్తారు. ఈ మేరకు ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆదివాసీ మహిళలపై పెరుగుతున్న హింసను సంఘటితంగా ప్రతిఘటించాలి
### ప్రభుత్వ హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాకి సునీత



దళిత స్త్రీశక్తి 18వ వార్షిక సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ హ్యాండ్‌లూమ్స్,టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాకి సునీత

**విజయవాడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** దళిత ,ఆదివాసీ మహిళలపై పెరుగుతున్న హింసను సామాజిక వాదులంతా సంఘటితంగా ప్రతిఘటించాలని ఏపీ ప్రభుత్వ హ్యాండ్‌లూమ్స్,టెక్స్‌టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాకి సునీత వ్యాఖ్యానించారు.దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో డీఎస్ ఎస్ జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం అధ్యక్షతన బుధవారం విజయవాడలోని అంబేడ్కర్ భవన్ లో డీఎస్ఎస్ 19వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఆదివాసి మహిళలపై జరుగుతున్న హింస, మానసిక ఆరోగ్యం వివిధ కోణాలు అంశంపై వక్తలు మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎపి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం దళిత మహిళలపై హింసాత్మక ఘటనలు పెట్రేగి పోతున్నాయని చెప్పారు. 23 శాతం మహిళలపై లైంగిక దాడులు జరుగుతుంటే కేవలం 2 శాతం మాత్రమే నిందితులకు శిక్షపడుతుందని సునీత అన్నారు. మహిళలపై హింసలో ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే తెలుగు రాష్ట్రాల పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. అయినప్పటికీ ప్రతినిత్యం స్త్రీలపై హింస పెరిగిపోతున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి హింసాత్మక ఘటనలపై దళిత స్త్రీ శక్తి పోరాడటం అభినందనీయమని అన్నారు. 1989 అట్రాసిటీ యాక్ట్ ప్రకారం అందాల్సిన న్యాయం అందడం లేదని చెప్పారు. అందుకే దళిత స్త్రీలపై దాడులు పెరగడానికి కారణమని చెప్పారు. దళితుల జనాభా పెరుగుతున్నా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మాత్రం తగ్గుతున్నాయని వివారించారు. హక్కుల పరిరక్షణ కోసం సంక్షేమ పథకాల అమలు కోసం డిఎస్ఎస్ కృతనిచ్చయంతో పనిచేయడం స్ఫూర్తినిస్తుందని ఆమె పేర్కొన్నారు. పేబ్యాక్ టు ద సొసైటీ నినాదాన్ని ప్రతి ఒక్కరు ఆచరిస్తేనే దళిత స్త్రీల ఆర్థిక, సామాజిక ఎదుగుదల సాధ్యమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఎస్ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ సరస్వతి అయ్యర్ మాట్లాడుతూ స్త్రీలపై హింస అనేక ప్రభావాలకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మానసికంగా ఎంతో ప్రభావానికి గురిచేస్తుంది వివరించారు. ఇలాంటి సంఘటన వల్ల స్త్రీలు మానసిక రుగ్మతలకు గురవుతూ తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతుంటారని పేర్కొన్నారు. ఇందులో దళిత బాలికలు, మహిళలే ఎక్కువగా బాధితులని ఆమె వివరించారు. మానసిక ఆరోగ్య సామాజిక రుగ్మతల నుంచి బయటపడేందుకు దళిత స్త్రీ శక్తి విశేషకృషిని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ప్రతి ఐదు మందిలో ముగ్గురు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఇటీవల వచ్చిన నివేదిక వివరిస్తుందని ఇందులో స్త్రీలే ఎక్కువగా బాధితులని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతిని ప్రతి విషయంలోనూ వ్యక్తులు కృంగుబాటుకు గురవుతారని పేర్కొన్నారు. ఈ సంఘటనలను అధిగమిస్తేనే మహిళా సాధికారత సాధ్యమని అందుకు డిఎస్ఎస్ కృషిని అభినందించారు. ఝాన్సీ గెడ్డం తన అధ్యక్ష ఉపన్యాసంలో గత 19 సంవత్సరాలుగా దళిత ఆదివాసి స్త్రీలు బాలికలపై అరాచకాలకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమాలు వివరించారు. అనేక ఒడిదొడుకులు, ఒత్తిడుల మధ్య దళిత స్త్రీ శక్తి 20 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తనదైన పాత్రను పోషిస్తూ ముందుకు సాగుతున్నదని వివరించారు. దళిత, ఆదివాసి స్త్రీలపై జరుగుతున్న అనేక హింసాత్మక ఘటనలు ప్రతిఘటిస్తూ బాధితులకు న్యాయం చేకూరే దిశగా పోరాడిందని అన్నారు. ఈ సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు. సీనియర్ పాత్రికేయులు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.సమాజంలోని స్త్రీ పురుష సంబంధాలు హింసాత్మక ఘటనలతో ఉండకూడదని సూచించారు. హింస ఎవరు చేసినా సహించకూడదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు హింసకు గురైతే ఆ ప్రభావం కుటుంబంలోని పిల్లల మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మెరుగైన సమాజం కావాలంటే మానసిక శారీరక సామాజిక హింసను నిర్మూలించడమే శరణ్యమని ఆయన పేర్కొన్నారు.

## జగన్ మానసిక స్థితి బాగాలేదనిపిస్తోంది: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహంవ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఐదేళ్లు ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్ల ప్యాలెస్‌లు వీడలేదన్నారు .ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లోఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందన్నారు. జగన్ పిచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్దాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చి యార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మర్చి పంట పండుతోంది. ధర రూ.13 వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత ఐదేళ్లఓ మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లూ నాటకాలాడి ఇప్పుడేమో ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటిగురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనతో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయించలేదు. వ్యవసాయశాఖనుఅటకపై పెట్టారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేదు. తాను పుట్టిన రాయలసీమలోనూ డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వలేదు. జగన్ రైతులకు పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను మేం వచ్చాక చెల్లించాం. టమాటా ధర తగ్గితే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేశాం. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో జగన్ ఏనాడూ పైసా ఇవ్వలేదు. మేం వెంటనే పరిహారం చెల్లించాం.

## కోళ్ల రవాణాకు ఆటంకాలు లేకుండా చూడాలి
### ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎపి పౌల్ట్రీ ఫెడరేషన్

**విజయవాడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు తొలగించి, కోళ్ల రవాణాకు ఆటంకాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు ఆ సమాఖ్య ప్రతినిధులుఉండవల్లి నివాసంలో సీఎంను కలిసి పౌల్ట్రీ రంగ సమస్యలను వివరించారు. కోడి మాంసం, గుడ్లపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడానికి ప్రభుత్వం సహకరించాలని చికెన్, ఎగ్ మేళాల ఏర్పాటుపై సర్కారు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లాతో పాటు మరికొన్ని చోట్ల అంగన్‌వాడీలకు గుడ్ల సరఫరా పున ప్రారంభించాలని ఆ మేరకు కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.సుబ్బారావు ఉపాధ్యాక్షుడు టి.కుటుంబరావు, బాలాజీ హేచరీస్ డైరెక్టర్ పి.ప్రణీత్ చిత్తూరుకు చెందిని హేమాద్రి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి, పాత్ర గట్టిదా, వట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే, మనుష్యులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.

న-డెమొస్త నీస్

# మహమ్మారికి ముకుతాడు

రాచపుండుకు చావే అంతిమ పరిష్కారంగాఉన్న రోజుల్నుంచి, ఆధునిక యుగంలో ఎన్నో పరిశోధనలతో జీవన కాలాన్ని పెంచేందుకు వీలుగా కొన్ని ప్రాణాధార ఔషధాలు తయారు చేసే స్థాయికి మన ఔషధరంగం విజయాలు సాధించడం సంతోషదాయకమే. ఆనాటి రాజుల కాలంలో రాజుకు రాచపుండు ఏర్పడితే ఎన్ని ఆయుర్వేద గ్రంథాలు తరచి చూసినా చికిత్సలు లభించేవి కాదని చరిత్ర చెబుతోంది. ఎన్నో దీర్ఘకాలిక రుగ్మతలను నయంచేయగలుగుతుందని చెప్పుకునే రసవైద్య చింతామణిలో కూడా క్యాన్సర్‌కు ఎలాంటివైద్య పరిష్కారాలూ లభించలేదు. భారతదేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆయేటికాయేడు పెరుగుతూనే ఉంది. జాతీయ వైద్య పరిశోధన మండలి 2020లో చేపట్టిన అంచనాల మేరకు 2020 నాటికి దేశంలో 13.9 లక్షల మంది క్యాన్సర్ రోగగ్రస్థులుండగా, 2025 నాటికి 15.7 లక్షలకు చేరుకుంటుందని అంచనా. తాజా అధ్యయనాలు చూస్తే 2022నాటికే దేశంలో 19 నుండి 20 మిలియన్ల మధ్య ఉంటుందని లెక్కలువేశారు. రోగతీవ్రత, ముందస్తు రోగనిర్ధారణ, నివారణ, నిరోధకత వంటి విషయాలను క్రోడీకరించుకుంటే క్యాన్సర్ మరణాల సంఖ్యలో తేడా లేకున్నా నిరోధకతకూ టీకాలు రావడం మంచి పరిణామం. క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని పెంచడానికి ఇప్పుడొస్తున్న అధునాతన ఔషధ పరిశోధనలు ఉపయోగపడ్తున్నాయనేది తేటతెల్లమే. క్యాన్సర్ మరణాల రేటు 2022లో 8.08లక్షలుగా నమోదైంది. 'క్యాన్సర్ నివారణకన్నా నిరోధమే మేలు' అనే భావనతో ప్రభుత్వాలు వాటికితగిన ఔషధాన్ని రోగికి అందించే ప్రయత్నంలో కృతకృత్యులైనారు. సాధారణంగా క్యాన్సర్ చికిత్సకు వికిరణ, కీమో థెరపి, సర్జరీ వంటి సాంకేతిక ప్రక్రియలను పాటిస్తున్నారు. శరీరంలో ఎలాంటి మార్పులున్నా వెంటనే గమనించి వివిధ చికిత్సా పద్ధతులలో వైద్యానికి వెళ్తే కాస్తంత ఊరట లభిస్తుంది. ఇదెంతో వ్యయంతో కూడిన పని. సామాన్య మానవుడికి ఇలాంటి వైద్యం అందుబాటులో ఉండదు. వైద్యం ఎంతో ఖరీదైనది. వారి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించదు. అందుకే దీర్ఘకాలిక నయం కానిరుగ్మతగా పేరొందిన క్యాన్సర్‌కు ప్రాచీన కాలంలో 'రాచపుండు'గా చెప్పుకునేవారు. అయితే ఈ ప్రణాలను నియంత్రించలేకపోయినా సిద్ధవైద్యం మాత్రం మరికొంత ఆధునికత పొందిన వైద్యవిధాన ప్రక్రియలు క్యాన్సర్ రుగ్మతను నిరోధించగలమనే నమ్మకం ఈ మధ్య బాగా ప్రచారం పెరిగింది. దాంతో పునర్జన్మ వస్తుందని ఇప్పటికీ జనం నమ్ముతున్నారు. సిద్ధవైద్యంలో ఔషధ వృక్షాల రసాలు,కొన్నిఖనిజ తైలాలు వాడతారు. కనుక శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలో పేరుకుపోయిన విషాలను నియంత్రిస్తాయి. ఇవన్నీ జాగ్రత్తగా వాడాల్సి వస్తుంది. ప్రస్తుత పరిశోధనలు, కొవిడ్‌కు వాక్సిన్ విజయవంతంగా కనిపెట్టడంలో భారతదేశం ఫార్మా పరిశోధనల్లో బాగా ముందడుగు వేసింది. అప్పట్నించి ప్రధాని నరేంద్ర మోడీకూడా అన్నిరుగ్మతలకు మనమే స్వదేశీ వాక్సిన్ ఉత్పత్తి చేయాలని ఆ రంగాన్ని బాగా ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే రష్యా దేశం క్యాన్సర్‌కు టీకా కనిపెట్టినట్లు ప్రకటించుకుంది.ఎంతో సంతోషకర విషయం. కాగా తాజాగా ఇప్పుడు భారత్ కూడా ఆరునెలలో క్యాన్సర్ టీకాను అందుబాటులోకి తెస్తున్నామని శుభవార్త చెప్పింది. ఈ టీకాపై పరిశోధనలు పూర్తయి, ట్రయల్స్‌లో ఉన్నామని త్వరలో విడుదల చేసే యోచనను బయటపెట్టారు. 30 యేళ్లు పైబడిన మహిళలకు ఆస్పత్రుల్లో స్క్రీనింగ్ జరిపి వైద్య చికిత్సలు ఉచితంగానిర్వహిస్తున్నట్లు చెప్తూనే పదహారేళ్లలోపు బాలికలకు టీకా తెస్తున్నామని చెప్పారు. రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్ నిరోధానికి ఈవ్యాక్సిన్ అదుపులో ఉంచి దరిచేయనీయకుండా చేస్తుందని కేంద్ర,వైద్య ఆరోగ్యశాఖా సహాయమంత్రి ప్రతాపరావ్ జాదవ్ వెల్లడించారు. ఇప్పుడుమహిళలను బాధించే అన్నిరకాల క్యాన్సర్లకూ ఉపశమనం కనుచూపుమేరలోనే ఉంది. యేటా కోటిమంది మరణాలు క్యాన్సర్ మహమ్మారి వల్లనేనని అధికారిక లెక్కలు చెపుతున్నాయి. రష్యా వ్యాక్సిన్‌కు క్లినికల్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. క్యాన్సర్ రోగనిరోధానికి విడుదల చేయడమొక్కటే మిగిలిఉంది. వారివ్యాక్సిన్ పేరు ఎండాఆర్ఎన్ఏ. వ్యాక్సిన్‌లు ఏవైనా రోగకారక క్రిమిని మట్టుబెడతాయి. దాంతో రోగ నిరోధకశక్తిమీద దాడిచేసే కారకాలు మాయమైపోతాయి. శరీరంలో తయారైన యాంటీబాడీలు రోగ నిరోధకశక్తిని పెంపొందిస్తాయి. అయితే కరోనా వ్యాప్తి సమయంలో సరికొత్త విధానంలో వ్యాక్సిన్ తయారు చేస్తున్నారు. ఇలాంటి వ్యాక్సిన్‌లన్నీ శరీరానికి రోగనిరోధకతను పెంచేవే. నిన్నమొన్నటి కోవిడ్ సమయాలో విజయవంతమైన వ్యాక్సిన్‌తో మానవాళిని కాపాడిన రష్యా,భారత్‌దేశాలు మాత్రమే. వారే ఇప్పుడూ క్యాన్సర్ రోగానికి వ్యాక్సిన్‌లు కొనుగొనడం అభినందించదగినది. రష్యా, భారత్‌లు వ్యాధి నిరోధక టీకాల కోసం పరిశోధనలు చేసి జనంలో ఊరట కలుగచేస్తున్నప్పటికీ ఇతరదేశాలు కూడా మరికొన్ని పరిశోధనలు చేస్తున్నాయి. అమెరికా, బ్రిటన్‌దేశాలు కూడా పరిశోధనలుచేస్తున్నాయి. కాగా కొన్ని దేశాలు మానవాళిని క్యాన్సర్ మహమ్మారి నుండి రక్షించడానికి నిష్కపటంగా పరిశోధనలు వేగవంతం చేస్తున్నాయి. రష్యాదేశం తాము అభివృద్ధి పరిచిన 'టీకా'ను ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందుబాటులోకి తెస్తామని వాణిజ్యపర ఆలోచన ఏదీ లేదని ప్రకటించింది. భారతదేశం ముందు మనవారికి, బయటి దేశాలకు ఆ తర్వాతే అన్న సూత్రాన్ని అవలంబిస్తున్నాయి. అదే జరిగితే క్యాన్సర్ మహమ్మారిని జయించినట్లే!

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

డబ్బు సంపాదనలో విజయం సాధించినంత మాత్రాన జీవితంలో నిజమైన విజయం సాధించినట్టు కాదు.



బైరన్

# విద్యావ్యవస్థ నాణ్యతకు స్వతంత్రతే కీలకం

*నిజానికి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రకృతి విపత్తులు, జనాభా సేకరణకు మాత్రమే, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకింద తీసుకోవాలి. మిగతా ఏఅంశంలోనూ తీసుకోకుండా చట్టంఉన్నది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి విలువైన సమయాన్ని వృధా చేయకూడదు అనే బలమైన కారణం చేత, ఆ చట్టం చేయబడినది. కానీ పాలకులు రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి అధికారుల వరకు, ఈ చట్టాన్ని ఏమాత్రం వారు పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థులకు నష్టంచేస్తున్నారు. విద్యారంగంలో బాగా ముందున్న దేశాలలో, విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచి, విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడగలుగుతున్నారు. అలాంటి పరిస్థితిని మన రాష్ట్రంలో ఉంచినట్లయితే, విద్యార్థులకు పరిపూర్ణమైన బోధన అంది, మంచి విషయ పరిజ్ఞానం గల పౌరులుగా తయారవుతారు. ఇలాంటి పరిస్థితి కల్పించవలసింది కేవలం పాలకులు, ఉన్నతస్థాయి అధికారులు మాత్రమే!*

తరిగోపుల నారాయణస్వామి

రాష్ట్రంలో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విషయంలో హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా టీచర్ల పనితీరును అంచనా వేయాలని ఆదేశించింది. దీనికి వీలుగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ)ని సంప్రదించి, 6నెలల్లో సూచికలు రూపొందించాలని పేర్కొంది. విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం కనీస స్థాయిలో లేకపోవడానికి టీచర్లను బాధ్యులను చేయడంవల్ల, దీర్ఘకాలంలో విద్యాప్రమాణాలు పెరుగుతాయని అభిప్రాయపడింది. విద్యాహక్కు చట్టంలోని నిబంధన 25(2)(డీ) ప్రకారం, జవాబుదారీతనం, పనితీరులపై సూచికలు తయారు చేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. అలాగే, 25(2) (ఈ) ప్రకారం, ఉపాధ్యాయులు, అధికారుల వ్యవస్థ పనితీరును, నిర్దిష్ట కాలంలో మదింపు చేయాలని తెలిపింది. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పుఇచ్చింది. విద్యార్థుల అధ్యయన, అభ్యసన సామర్థ్యాన్ని విద్యాహక్కు చట్టం, ఎన్‌సిఆర్‌టి, నిబంధనలమేరకు నిర్వహించిన బేస్లైన్, టీఏఆర్ఎల్(టీచింగ్ ఎట్ రైట్ లెవల్ టెస్ట్) ఫలితాలను గత ప్రభుత్వం బహిర్గతం చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ,డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది ఇంద్రనీలా బాబు వాదనలు వినిపించారు. విద్యార్థులు చదివే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని, ఐదవ తరగతి విద్యార్థి రెండోతరగతి పాఠ్యాంశాన్ని కూడా చదవలేకపోతున్నాడని తెలిపారు. బేస్‌లైన్, టీఏఆర్ఎల్ టెస్ట్ల వివరాలను తల్లిదండ్రులకు అందజేయడం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాలని స్పష్టం చేసింది. ఇలా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం మంచిదే,కానీ న్యాయస్థానం కావచ్చు లేదావాజ్యం దాఖలు చేసిన వ్యక్తి కావచ్చు. క్షేత్రస్థాయిలో విద్యాహక్కు చట్టం ప్రకారం, ప్రభుత్వాలు సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఉపాధ్యాయుల నియామకాలు కావచ్చు. ఇతర సౌకర్యాలున్నాయా అనేవిషయం కూడా పరిశీలనలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు దాదాపు 12 వేలకు పైబడి ఉన్నాయి. అంటే ఈ పాఠశాలలో ఉన్న ఒకే ఒక ఉపాధ్యాయుడు, ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు బోధన చేయవలసి ఉంటుంది. అనగా ఈ ఉపాధ్యాయుడు విద్యార్థులు ఎందరు అనే విషయం కాకుండా, ఒకటి నుంచి ఐదోతరగతి వరకు అన్నిబోధనాంశాలు అనగా, 18సబ్జెక్టులు ప్రతిరోజుచెబుతూ, మరలా 18వర్క్ బుక్కులు విద్యార్థులతో రాయించి, వాటిని ఏకాగ్రతతో పరిశీలించి, దోషనివారణ చేయించాలి. అనగా ఏకోపాధ్యాయపాఠశాలలో ఉన్న ఒక ఉపాధ్యాయుడు, ప్రతిరోజు 36సబ్జెక్టులకు సంబంధించిన విషయాన్ని పరిశీలించి, బోధించి దోషనివారణచేయించాలి. వీటితోపాటు అదనంగా, బోధనేతర కార్యక్రమాలు కూడా చూడాలి. మరి అలాంటి పాఠశాలల్లో ఫలితాలు ఎలా ఆశిస్తాం? విద్యాహక్కు చట్టం



ఈ విధంగా చెబుతున్నదా? మనం ఆలోచించాలి! అలాగే దాదాపు రాష్ట్రంలో ఉన్న 90శాతం ప్రాథమిక పాఠశాలల్లో, ఇద్దరూ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇలాంటి పాఠశాలల్లో కూడా, ఒక్కొక్క ఉపాధ్యాయునికి టెస్ట్ బుక్స్ వర్క్‌బుక్స్‌ను పరిగణలోనికి తీసుకుంటే, 18పుస్తకాలు బోధించి, రాయించి,దోష నివారణ చేయాలి. వీటితోపాటు బోధనేతర కార్యక్రమాలు అదనం. వాస్తవాన్ని పరిగణలోనికి తీసుకుంటే ఇది సాధ్యమా? అని ఆలోచించాలి. మరి సౌకర్యాల విషయాలకు వస్తే, విద్యా హక్కుచట్టం ప్రకారం,ప్రతి తరగతికి ఒక తరగతి గది ఉండాలి. ప్రధానోపాధ్యాయుని కార్యాలయం కూడా ఉండాలి. దాదాపు 90శాతం ప్రాథమిక పాఠశాలల్లో కేవలం ఒక గది,లేదా రెండుగదులు మాత్రమే ఉన్నాయి. క్రీడా స్థలాల విషయం మరింత విస్మయం కలిగిస్తుంది. కేవలం 10శాతం పాఠశాలలకు మాత్రమే, కనీస స్థాయిలో క్రీడా మైదానాలు ఉన్నాయి. మిగిలిన 90శాతం ప్రాథమిక పాఠశాలలో క్రీడా మైదానాలు లేవు. తాగునీటి సమస్య కూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉన్నది. ఇక బోధన విషయాలకు వస్తే, ఉపాధ్యాయులకు బోధన సమయంలో, బోధన చేయించకుండా ఇతర బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం మూలంగా అధికారులే విద్యార్థులకు బోధన అందకుండాచేస్తున్నారు.విలువైన బోధనా సమయంలో, రకరకాల శిక్షణల పేరుతో విద్యార్థులకు బోధన అందకుండా చేస్తున్నారు. అలాగే రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు, అత్యవసర ఆదేశాలంటూ, రకరకాల భోదనేతర పనుల అప్పగిస్తూ, పరోక్షంగా అధికారులే, విద్యార్థులకు బోధన అందకుండా చేస్తున్నారు. మరి ఇలాంటి అసౌకర్యాలకు, ఉపాధ్యాయులని బాధ్యత చేయడం సమంజసం కాదు. పాలకులే విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడవలసి ఉంటుంది. వాజ్యం దాఖలుచేసిన వ్యక్తి కావచ్చు, లేదా గౌరవ న్యాయస్థానాలు కావచ్చు, క్షేత్రస్థాయి వాస్తవాన్ని మదింపు చేసుకోవాలి. ఇలాంటి విద్యార్థులకు నష్టంజరిగే అంశాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగలగాలి. అలాగే పాలకులు మారినప్పుడల్లా, రకరకాల ప్రయోగాలు విద్యావ్యవస్థలో చేస్తున్నారు. ఏదైనా ఒక విధానాన్ని ఎంచుకున్నప్పుడు ఆ విధానం వలన ఫలితాలు రావడానికి, కొన్నిసంవత్సరాల సమయం పడుతుంది. అంత సమయం ఇవ్వకుండా, ప్రతి సంవత్సరం విద్యా వ్యవస్థలో, బోధనకు సంబంధించి రకరకాల పద్ధతులు ప్రవేశపెడుతున్నారు. ఇది విద్యార్థికి ఉపాధ్యాయులకు అనిస్థితిని కలిగిస్తుంది.పాలకుల విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచకుండా, ప్రతి కార్యక్రమంలోనూ భాగస్వామ్యం చేయడంవలన,బోధనకు ఆటంకం కలుగుతున్నది.ఇలా ఆటంకం కలగడంవలన, ఉపాధ్యాయుడు ప్రతిభావంతంగా పాఠ్యాంశాలనుసకాలంలో పూర్తి చేయుటకు, ఉపాధ్యాయునికి కష్టతరంగా ఉంటుంది. ఉపాధ్యాయునికి కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేసి,బోధనా అంశములకు మాత్రమే బాధ్యత వహించేటట్లు చేయడం సమసితం. నిజానికి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రకృతివిపత్తులు, జనాభా సేకరణకు మాత్రమే, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకింద తీసుకోవాలి.మిగతా ఏఅంశంలోనూ తీసుకోకుండా చట్టంఉన్నది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినటువంటి విలువైన సమయాన్నివృధా చేయకూడదు అనే బలమైన కారణం చేత, ఆ చట్టం చేయబడినది. కానీ పాలకులు రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి అధికారుల వరకు, ఈ చట్టాన్ని ఏ మాత్రం వారు పరిగణనలోకి తీసుకోకుండా విద్యార్థులకు నష్టంచేస్తున్నారు. విద్యారంగంలో బాగా ముందున్న దేశాలలో, విద్యావ్యవస్థను స్వతంత్రంగా ఉంచి, విద్యార్థుల విలువైన బోధనా సమయాన్ని కాపాడగలుగుతున్నారు. అలాంటి పరిస్థితిని మన రాష్ట్రంలో ఉంచినట్లయితే, విద్యార్థులకు పరిపూర్ణమైన బోధన అంది, మంచి విషయ పరిజ్ఞానం గల పౌరులుగా తయారవుతారు. ఇలాంటి పరిస్థితి కల్పించవలసింది కేవలం పాలకులు, ఉన్నత స్థాయి అధికారులు మాత్రమే! ●

# మానవ శాస్త్ర పరిశోధకులు పెరగాలి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇటీవల ప్రాధాన్యతను సంతరించుకున్న మానవ శాస్త్రం (ఆంథ్రపాలజీ) ముఖ్యంగా హ్యూమానిటీ లేదా మానవత్వం గురించి చర్చించే శాస్త్రంగా గుర్తించబడింది. మానవ శాస్త్రం పరిధిలో మానవ ప్రవర్తన, మానవ జీవశాస్త్రం, సంస్కృతి, మానవ సమాజం, భాషాశాస్త్రం లాంటి ప్రధాన అంశాలు వస్తాయి. మానవ జాతిని లోతుగా అర్థం చేసుకోవడం, ఆ పరిజ్ఞానాన్ని విశ్లేషించుకోవడం, మానవశాస్త్ర విజ్ఞానాన్ని అందరికీ అందుబాటులో ఉంచటం, పరిశోధనలు కొనసాగించడం, వివిధ మానవ జాతుల సంస్కృతులను అవగాహన పరచడం జరుగుతున్నది. మానవశాస్త్రం పట్ల సామాన్య ప్రజల్లో అవగాహన తక్కువగా ఉన్నందున, దానిని బహుళ ప్రచారంలోకి తీసుకురావడానికి 2015లో అమెరికన్ ఆంథ్రపాలోజికల్ సొసైటీ చొరవతో ప్రతి ఫిబ్రవరి మాసం 3వ గురువారం రోజున, అనగా 20 ఫిబ్రవరి 2025న ప్రపంచ మానవ శాస్త్ర దినోత్సవం" లేదా వరల్డ్ ఆంథ్రపాలజీ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ మానవ శాస్త్ర దినం2025 ఇతివృత్తంగా భవిష్యత్తు మన ముందుంది. అది సమానంగా పంపిణీ జరగలేదు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. ఈ వేదికగా



మానవత్వం, మానవ జాతి, సంస్కృతి, మానవ సమాజం లాంటి అంశాల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇటీవలే పుంజుకున్న మానవ శాస్త్రం లోతులను చూసే ప్రయత్నాలు చేస్తున్న మానవ శాస్త్రవేత్తల అభిప్రాయాలను శ్రద్ధగా వినడం, మానవ జీవితాల వైవిధ్యాలను అర్థం చేసుకోవటం, ఈ రంగంలో ఎదురవుతున్న ప్రపంచ సవాళ్లను అధిగమించే ప్రయత్నాలు చేయడం కొనసాగు తోంది. సమాజ ప్రతికూల తలను ఎదిరించి మానవ శాస్త్రం పట్ల లోతైన పరిశోధనలు చేసి పలు ఆసక్తికర మానవ శాస్త్ర అంశాలను బయట పెట్టిన ఫ్రాంజ్ బోయిస్‌ను మానవ శాస్త్ర పితామహుడు"గా పిలవడం జరుగుతున్నది. మానవ పరిణామం,నిర్మాణం,విధులు, సంస్కృతులు, సాపేక్షత అనే ఐదు భావనల మీద ఆధారపడిన మానవ శాస్త్రం పటిల అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిన ప్రపంచ మానవ శాస్త్ర దినం" రోజున విద్యాలయాలు, మ్యూజియమ్‌ల సందర్శన, యూనివర్సిటీల్లో సదస్సులు, చర్చలు, కార్యశాలలు లాంటివి నిర్వహిస్తూ మానవ శాస్త్ర కనీస పరిజ్ఞానాన్ని కల్పించవచ్చని తెలుసుకోవాలి. మానవ శాస్త్రం లోతులను మనకు పరిచయం చేస్తున్న పరిశోధకులను ప్రోత్సహించడం, సన్మానించడం ఈ వేదికగా నిర్వహించవచ్చు. ఈ రోజున అవగాహన కల్పించడానికి ఆంథ్రోడే, ఆంథ్రపాలజీడే లాంటి హాష్‌ట్యాగులతో సోషల్ మీడియాలో ప్రచారం చెయవచ్చు. ●



# ప్రజావాక్కు

## సఫలమా? విఫలమా?

భారత ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌దేశానికి వెళ్ళి కృత్రిమ మేథ మానవాళికి కలిగే ప్రయోజనాలను సవివరంగా తెలియజేసారు.కానిదీనివల్ల మెదడు పనితీరు మీద ఎంత ప్రభావముంటుందో మాత్రంతెలియజేయలేదు. అమెరికా యాత్రలో ట్రంప్‌తో కరచాలనాలు,కౌగిలింతలు చేసుకుని ఒకరి నొకరు అమితంగా పొగుడుకుని తమ ఆత్మీయతను ప్రపంచానికి చాటి చెప్పారు. కాని అక్కడ నివసిస్తున్న భారత వలసదారులకు సంకెళ్లు వేసి మన దేశానికి పంపిస్తుంటే ఇదేమి క్రూరచర్యఅని ఒక్కచురక వేయలేకపోయారు.మనకు ఎఫ్35 యుద్ధ విమానాలెందుకు? మనకు ఆయుధ సంపత్తి లేకనా, చాలకనా? ప్రస్తుతం మన మీద యుద్ధ భయాలేవి లేవుగా. ఇంతకూ మోడీ అమెరికా పర్యటనసఫలమా? విఫలమా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పారిశుద్ధ్యం,మంచినీటి సరఫరా అధ్వాన్నం!

జీబీఎస్ వ్యాప్తిని కట్టడి చేయమని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు ఈ సింద్రోమ్ కలుషిత నీరు, ఆహారంవల్లే అని వైద్యపరీక్షల్లో గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. నిజానికి మన రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణ,రక్షిత మంచినీటి సరఫరా అధ్వాన్నంగా ఉన్నాయి. గత సంవత్సరం విజయనగరం జిల్లాలో డయేరియా వ్యాధి ప్రబలినప్పుడు కూడా ఉపముఖ్యమంత్రి ఇకపై తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. విజయవాడ వంటి నగరాల్లో కూడా పారిశుధ్యం అధ్వాన్నంగాఉంది. ముఖ్యమంత్రి పరిస్థితి తీవ్రతగుర్తించి పారిశుద్ధ్య నిర్వహణ,మంచినీటి సరఫరాపై దృష్టి సారించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## ఉద్యోగం కంటే వ్యాపారమే మిన్న

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన పూర్ణిమ అనే యువతి యం.ఫార్మసీ పానీ పూరీ వాలా పేరుతో పానీ పూరి వ్యాపారాన్ని మొదలుపెట్టి మంచిఆదాయాన్ని సంపాదిస్తోంది. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా టీ షాప్,టిఫిన్ సెంటర్, కూరగాయల దుకాణంవంటి వ్యాపారాలు చేస్తూ చక్కటి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## ఆకస్మిక తనిఖీలు దినచర్య కావాలి!

ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంసెట్టి సుభాష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం ముదావహం. ఆయన తనిఖీలో హాజరు పట్టీలో సంతకాలు పెట్టి వెళ్లిపోయిన సిబ్బంది వైనం వెలుగు చూడటం ఎటువంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. ఎందుకంటే దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని స్థాయిల్లో ఈ బాగోతాలు నిత్యకృత్యం! పలువురు ఐఎఎస్ అధికారులు హైదరాబాద్‌లో నివాసంఉంటూ వారంలో మూడు రోజులు మాత్రమే పని చేస్తున్నారు! చాలా పురపాలక సంఘాల్లో వేరే వారినిపురమాయించి సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రులు నిత్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరంఉంది. చాలామంది ఉద్యోగుల్లో ప్రభుత్వమన్నా, ప్రజలన్నా జవాబుదారీ తనం లేకుండా పోయింది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## విగ్రహాన్ని నెలకొల్పాలి

అమరజీవి పొట్టి శ్రీరాములు నిష్కళంక దేశభక్తుడు. అంటరానితనం నిర్మూలనకు అనేక నిరాహారదీక్షలు చేసి నిమ్న వర్గాలకుదేవాలయ ప్రవేశంకల్పించారు.ఆయన తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని విశేష కృషి చేశారు. ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరుడయ్యారు. ఆయన బలిదానం వల్లనే ఆంధ్రరాష్ట్రంఏర్పడింది.దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. విజయవాడలో కనకదుర్గమ్మవారధి నిర్మాణ, సుందరీకరణలలో భాగంగా పొట్టిశ్రీరాములు గారి నిలువెత్తు విగ్రహాన్ని తొలగించారు. ఈ విగ్రహాన్ని 1994లో నాటి ప్రధాని పి.వి. నరసింహారావు ఆవిష్కరించారు. వారధి నిర్మాణ, సుందరీకరణ పూర్తయినా విగ్రహాన్ని ఇంకా నెలకొల్పలేదు.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## బేటి బచావో, బేటి పడావో

భేటి బచావో భేటి పడావో కార్యక్రమం మొదలు పెట్టి దశాబ్దం అయిందని తెలిసి ఈ లేఖ రాయాలి అనిపించింది. ఎక్కడ అయితే మొదలు పెట్టారో అక్కడ మునుపటి స్థితి ఉన్నది. అయితే ఆడ పిల్లల సంఖ్య తగ్గడానికి సహజ కారణాల కంటే మానవ మూఢ విశ్వాసాలు ఎక్కువగా ఉడడం కలిచి వేసే అంశం. హర్యానాలో మొదలు పెట్టిన ఈ కార్యక్రమంలో గత దశాబ్ద కాలంలో హర్యానా లో మార్పేమి లేదు అవుతే తెలంగాణ లాంటి రాష్ట్రాలు బేబి కిట్‌తో పాటు ఆడపిల్లలకు 13 వేల రూపాయలు ఇచ్చి తన వంతు ప్రోత్సాహం అందించింది.

-భారత అవినాష్, జనగామ

# రూపాయి క్షీణతను నియంత్రించగలమా?

డాక్టర్. పి.ఎస్.చారి

గత కొన్నినెలలుగా రూపాయి విలువ హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఫిబ్రవరి10, 2025న డాలర్‌తో పోలిస్తే రూపాయి 87.43కనిష్ట స్థాయికి చేరుకుంది. ఇలా ఎందుకు జరుగుతోంది? రూపాయి విలువ రెండురకాలుగా పడిపోతుంది.ఒకటి రూపాయి విలువ తగ్గించడం. ఇది ఇతర కరెన్సీలకు వ్యతిరేకంగా రూపాయి అధికారిక మారకపు రేటులో ఉద్దేశపూర్వకంగా తగ్గుదల. ఇది 1949, 1966, 1991 సంవత్సరాలలో మూడు సందర్భాలలో జరిగింది. మరొకటి అంతర్జాతీయ వ్యాపారంలో హెచ్చుతగ్గుల కారణంగా డాలర్‌తో రూపాయి విలువ క్షీణించడం. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గుదల. ఇది రూపాయిక్షీణతను ఇది సూచిస్తుంది. భారత రూపాయి విలువ ఇప్పుడు ఎందుకుపడిపోతోంది? రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ పాలస్తీనాయుద్ధం, పెరుగుతున్న ముడిచమురు ధరలు, ఈక్విటీల అమ్మకం, డాలర్ ప్రవాహం. ద్రవ్యవిధానాన్ని కఠినతరం చేయడానికి ఆర్‌బిఐ చర్యలు ప్రపంచ ఆర్థిక పరిస్థితులను కఠినతరం చేయడం వంటి ప్రపంచ కారకాలు దీనికి ప్రధానకారణాలు. చరిత్రలో కొన్నేళ్లుగా డాలర్‌తో రూపాయి మారకంవిలువ హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉంది. 1947లో రూపాయిడాలర్ రేటు రూ.3.30,1966లోరూ.7.50,1995 నాటికి రూ.32.4. 2022లో డాలర్‌కు రూ.82.14 గాఉంది. పాకిస్థాన్, చైనాలతో యుద్ధాలు, విదేశీ రుణాలు అవసరమయ్యే పంచవర్ష ప్రణాళికలు, రాజకీయ అస్థిరత, చమురు ధరలు వంటి అనేక కారణాలవల్ల రూపాయి విలువ పడిపోయింది. అమెరికా చైనామధ్య కొనసాగుతున్న వాణిజ్యయుద్ధం, ఇరాన్ పైన ఆంక్షలు, చమురు ధరల్లో మరింత అస్థిరత రూపాయి విలువను పరీక్షిస్తూనే ఉన్నాయి.రూపాయి క్షీణతప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, భారతీయ రిజర్వు బ్యాంక్‌కు ఇది రెండువైపులా కత్తిలాంటిది. అనుకూలతవైపు, బలహీనమైన రూపాయి సిద్ధాంతపరంగా భారతదేశ ఎగుమతులను పెంచడం, భారతదేశానికి ప్రయాణాన్ని చౌకగా చేయడం వంటి కొన్ని సానుకూల అంశాలను కలిగి ఉంది. స్థానిక పరిశ్రమ ప్రయోజనం పొందవచ్చు.విదేశాలలో పనిచేసే వ్యక్తులుతమ స్వదేశానికి తిరిగి డబ్బుపంపడం ద్వారా మరింత సంపాదించవచ్చు. ఇది మరింత ఎగుమతి చేయడం ద్వారా కరెంట్ ఖాతాలోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రతికూలతలో, ద్రవ్యోల్బణం ప్రమాదం కూడాఉంది. ఎక్కువ కాలం వడ్డీరేట్లను రికార్డుస్థాయిలో ఉంచడం సెంట్రల్ బ్యాంక్‌కు కష్టతరం చేస్తుంది. ఎందుకంటే భారతదేశం తన దేశీయ చమురు అవసరాలలో మూడింట రెండువంతుల కంటే ఎక్కువ దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. బలహీన కరెన్సీ దిగుమతి చేసుకున్న తినదగిన నూనె(ఎడిబుల్ ఆయిల్)ధరలను మరింత పెంచుతుంది. ఇది అధిక ఆహార ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది.రూపాయి కొనుగోలు శక్తిపడిపోవడం, అధిక చెల్లింపుల కారణంగా దేశం కరెంట్ ఖాతా లోటు పెరుగుతుంది. విదేశీ ప్రయాణం,విదేశీ విద్య ఖరీదైపోతుంది.విదేశీరుణం తదితరాలపై వడ్డీభారం పెరుగుతుంది. భారత ఆర్థికవ్యవస్థపై ప్రభావం 2024లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దాదాపు3శాతం పతనం తర్వాత దేశీయ యూనిట్‌లో తీవ్ర తగ్గుదల వచ్చింది, ఇది ఆసియా కరెన్సీలలో కనిష్టస్థాయి పతనంగా నిలిచింది. జనవరి 1,



2024న, గ్రీన్ బ్యాక్‌తో పోలిస్తే రూపాయి 83.21 వద్ద ఉంది. నోమురా సంస్థ 2025 మధ్యలో డాలర్‌తోపోలిస్తే రూ. 87కి పడిపోతుందని అంచనావేసింది. విశ్లేషణాత్మక అంచనాల ప్రకారం,2025 చివరి నాటికి డాలర్‌తో పోలిస్తే రూపాయి 89.1037కి, 2029 చివరినాటికి 101.5491గా ఉంటుందని అంచనా. వాణిజ్య లోటు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు వెనక్కి తగ్గడం, యుఎస్ డాలర్‌ఇండెక్స్ బలపడటం వంటి కారణాల వల్ల సమీపకాలంలో రూపాయి డాలర్ మారకపు విలువ అస్థిరంగా ఉంటుందని కూడా అంచనా. యుఎస్ఫ్రేటు పెంపు భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్యడాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి బలహీనపడవచ్చని యుఎస్‌సెంట్రల్‌బ్యాంకు అంచనావేసింది. సాధారణంగా, నికర ఎగుమతి దారులు తమ డాలర్లకు ఎక్కువ రూపాయలను అందుకుంటారు. కాబట్టి నికర దిగుమతిదారులు దిగుమతుల కోసం డాలర్లను కొనుగోలు చేయడానికి ఎక్కువ చెల్లించాలి. పెద్ద మొత్తంలో విదేశీ అప్పులున్న వారు కూడా వడ్డీఖర్చులను రూపాయిలోచూస్తారు. తరుగుదల ఆర్థిక వ్యవస్థలో ఇలా కొన్ని పరిణామాలకు దారితీస్తుంది. భారత దేశం 2024 ఆర్థిక సంవత్సరంలో సుమారు 723బిలియన్ భారతీయ రూపాయల విలువైన మందులు, ఔషధాలను యునైటెడ్ స్టేట్స్‌కు ఎగుమతి చేసింది. ఈ రంగం ఎగుమతులలో అత్యధిక విలువను సాధించింది. నికర ఎగుమతి దారుగా ఉన్న టెక్స్‌టైల్ పరిశ్రమ బలహీనమైన రూపాయి నుండి ప్రయోజనం పొందుతుంది. అయితే రాబోయే ఆర్డర్‌లలో వినియోగదారులు సవరించిన రేట్లను డిమాండ్ చేయడం వల్ల లాభాలు స్వల్పకాలికంగా ఉండవచ్చని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. రత్నాలు, ఆభరణాల రంగం విషయానికొస్తే, రూపాయివిలువ క్షీణించడం దాని యూనిట్లకు ఖర్చు ప్రయోజనాన్ని ఇస్తోంది. సమాచారం సాంకేతికత సేవలు పరిశ్రమ యునైటెడ్ స్టేట్స్‌రాబడులకు 50 శాతం కంటే ఎక్కువ దోహదపడుతుంది. ఇదికాకుండా క్షీణిస్తున్న రూపాయి అతిపెద్ద లబ్ధిదారులలో ఒకటిగా ఉంటుంది. గార్మెంట్ రంగం లాభాల్లో ప్రతి 1శాతం పతనానికి, లాభాలు 0.25 0.5శాతం పెరుగుతాయి. భారతదేశ తేయాకు ఎగుమతులు 510శాతం పెరుగుతాయని అంచనా. పెట్రోలియం ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, ఆటోమొబైల్స్ యంత్రాలు భారతదేశం ప్రధాన ఎగుమతి వస్తువులైతే, ప్రపంచంలో భారతీయ తేయాకు పోటీతత్వాన్ని పెంచడం మరింత ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. అధిక దిగుమతులు, సరఫరా కొరత కారణంగా పెరుగుతున్న వస్తువులధరలతో, ఎగుమతి దారులకు ఉత్పత్తివ్యయం పెరుగుతుంది, ఇదివారిలాభాలను ప్రభావితం చేస్తుంది. డొనాల్డ్‌ట్రంప్‌హయాంలోబలహీనమైన ఆదాయాలు,డాలర్‌ను బలోపేతంచేయడం, టారిఫ్‌విధానాల గురించి ఆందోళనల కారణంగా విదేశీ పెట్టుబడిదారులు జనవరి 10వరకు భారతీయఈక్విటీల నుండి రూ.22,194 కోట్లను ఉపసంహరించుకున్నారు. యునైటెడ్ స్టేట్స్‌డాలర్స్‌కి వ్యతిరేకంగా భారత రూపాయి క్షీణత కారణంగా,భారతదేశం ముడిచమురు దిగుమతిబిల్లు ఎనిమిది నుండి తొమ్మిదిశాతం పెరుగుతుందని పెట్టుబడిసమాచారం క్రెడిట్‌రేటింగ్ ఏజెన్సీ నివేదికతెలిపింది. ఫారెక్స్మార్కెట్‌లో ఆర్‌బిఐ భారీ జోక్యాన్ని ప్రతిబింబిస్తూ, ఫిబ్రవరి1,2025 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు51.52బిలియన్ డాలర్లు తగ్గి 630.607 బిలియన్ డాలర్లు పడిపోయాయి.తగ్గిన మూలధన ప్రవాహం, విస్తృతమైన వాణిజ్య లోటు,భారతదేశంలో ఆర్థికవృద్ధి మందగించడం వల్ల రూపాయి క్షీణత మరింత తీవ్రమవుతుంది. డాలర్‌తో ఇతర కరెన్సీలు అమెరికా డాలర్‌తోపోలిస్తే అనేక కరెన్సీలు హెచ్చుతగ్గులకులోనవుతున్నాయి. తత్ఫలితంగా, భారతదేశంతో సహా వివిధ అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థల నుండి విదేశీ మూలధన ప్రవాహం వారి దేశీయ కరెన్సీలపై ఒత్తిడితెచ్చింది. యూరో, బ్రిటిష్‌పౌండ్, జపనీస్ ఇతర ప్రధాన ప్రపంచ కరెన్సీల కంటే యుఎస్డాలర్‌తో రూపాయి క్షీణత తక్కువగా ఉంది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూపాయి బలపడు తున్న యుఎస్డాలర్‌తో మాత్రమే క్షీ ణించిందని, ఇతర బల మైన స్థూల అంశాలతో పోలిస్తే స్థిరంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం, ప్రపంచంలోని కరెన్సీ నిల్వలలో 61శాతం కంటే ఎక్కువ డాలర్లలో ఉన్నాయి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# టారిఫ్‌లలో మినహాయింపులు ఇవ్వలేం..



## ప్రధాని మోడీకి స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

## సుంకాలలో ట్రంప్‌ను సమర్థించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని తాను మోడీతో వెల్లడించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారిఫ్‌ల గురించి ఆసక్తికర చర్చనడిచింది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ నేడు వెల్లడించారు. బిలియనీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన నేడు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం, పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల మోడీకి చెప్పాను. మీరు ఎంత ఛార్జి చేస్తే నేనూ అంతే విధిస్తా. ఇంతలో ఆయన ఏదో చెప్పయారు. వద్దు, వద్దు నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత ఛార్జి చేస్తే నేను అంతే విధిస్తాను అని స్పష్టంగా చెప్పాను. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటో మొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100 శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చొన్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అవును. ఆటో దిగుమతులపై 100 శాతం పన్ను విధిస్తుంది అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించారు. దీనికి మరోసారి ట్రంప్ స్పందిస్తూ అవి చాలాచిన్నవి. వాటిని మించిన సుంకాలు విధిస్తుంది. ఇతరులు కూడా అంతే. నేను 25 శాతం పన్నులు విధిస్తే అబ్బో అంత భయంకరంగానా అని అంటారు. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు. అప్పుడే వారు సుంకాలను నిలిపివేస్తారు అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పుపట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలి విడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు.

తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధాని పట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? మరి మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్, అమెరికా వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు.



# సంగమం నీరు తాగేందుకు సరైనదే!

## అసెంబ్లీలో సిఎం యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఫిబ్రవరి 19:** త్రివేణి సంగమంలో నీటిలో ఫేకాల్ బ్యాక్టీరియా ఉందని, కోలిఫామ్ పూర్తి స్థాయిలో ఉన్నందున తాగేందుకు ఎట్టిపరిస్థితుల్లోను పనికిరాదన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. మహాకుంభ్‌లోని వివిధ ప్రాంతాల్లోని గంగా యమున సరస్వతి త్రివేణి సంగమం నీటిపై దుష్ప్రచారం తగదని అన్నారు. ఎలాంటి కలుషిత జలాలు కావని తాగేందుకు పనికిరావనడం కేవలం దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బ్యాక్టీరియా ప్రచారంపై సిఎం యోగి స్పందించారు. అంతకుముందే నేషనల్‌గ్రీన్ ట్రిబ్యునల్ పూర్తిస్థాయిలో కోలిఫామ్, ఫేకాల్ బ్యాక్టీరియా ఉన్నందున తాగేందుకు సంగమం నీళ్లపనికిరావని ప్రకటించింది. శుద్ధిచేయని మురుగుజలాలను గంగా యమునా నదుల్లోకి వదిలిపెడుతున్నారన్న పిటిషన్లను విచారించిన ఎన్జీటీ తాగేందుకు పనికిరావని వెల్లడించడంపై సిఎం యోగి ఖండించారు. కేంద్ర కాలుష్య నివారణ మండలి నివేదికను ఎన్జీటీకి అందచేసింది. గతనెల 12,13 తేదీల్లో చేసిన సర్వేలో ఈ జలాలు కనీసం స్నానంచేసేందుకు సైతం పనికిరావని, తాగేందకు అసలే పనికి రావని కాలుష్య జలాలని వెల్లడించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వీటిపై స్పందిస్తూ కొందరు వీటిపై దుష్ప్రచారంచేస్తున్నారని, 56.25 కోట్లమంది నేటికి పుణ్యస్నానాలుచేసారని ఇలాంటి నిరాధార ఆరోపణలు తగదని సనతాన ధర్మం, గంగా మాత, భారత్ లేదా మహాకుంభ్‌పై దుష్ప్రచారాలు మానుకోవాలని 56 కోట్లమంది భక్తుల నమ్మకాలను వంచించినట్లే అవుతుందని ఆయన అన్నారు.

తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమ ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం శక్తి వంచనలేకుండా సాయం చేస్తుందని అన్నారు. ఈసంఘటనను రాజకీయం చేయడం తగదని అన్నారు. మహాకుంభ్ ప్రారంభంనుంచే రాజకీయాలు ప్రారంభించారని అన్ని పార్టీలతో చర్చించామని, సలహాలు సూచనలు కూడా తీసుకున్నామని చెప్పారు. అయితే మీరు మాత్రం సభను ముందుకు నడింపించేందుకు ఇష్టంలేదన్నట్లుగా ఉన్నారని మండిపడ్డారు. కొందరు ఫాల్తూ కుంభ్ అని, మహాకుంభ్‌పై ఇంతపెద్ద మొత్తం ఎందుకు ఖర్చుచేసారని ఒకరు, మృత్యుకుంభ్ అని మరొకరు ఇలా అన్‌పార్లమెంటరీ పదజాలంతో పోస్టులు పెడుతున్నారని ఎంతమాత్రం తగదని యోగి అన్నారు.



# గగన్‌యాన్-జి1 కోసం సి32 దశ మోటార్ ఇంజన్ సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఇస్రో గగన్‌యాన్ ప్రయోగంకోసం ముందస్తు పరీక్షలు ఒక్కొక్కటి పూర్తి చేస్తోంది. ఈ ప్రాజెక్టులో కీలకమైన క్రయోజనిక్ దశను మరింత అభివృద్ధి చేసినట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకు ముందు సి25 దశగా ఉన్న ఈ కీలక దశను సి32గా మరింత అభివృద్ధి చేసింది. గగన్‌యాన్‌కు సంబంధించి ముందస్తు మానవ రహిత ప్రయోగాల్లో కూడా సి32 దశను ఉపయోగిస్తారు. గతంలో ఎల్‌వీఎం3లో సి25ను ఉపయోగించే వారు. అంటే అందులో 25 టన్నుల క్రయోజనిక్ ఇంజన్‌ను వాడుతున్నారు. ఇప్పుడు ఏడు టన్నుల అధిక బరువుతో సి32 పేరుతో ఈ మూడవ దశను అభివృద్ధి చేశారు. హెచ్ ఎల్‌వీఎం3లోని అన్ని దశలను మిగిలిన సాంకేతిక వ్యవస్థలను ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుపోతున్న శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి త్వరలోనే మానవ రహిత ప్రయోగానికి సిద్ధమవుతున్నారు.

# యుపి జైళ్లలోని ఖైదీలకూ సంగమం పుణ్యస్నానాలు

## పవిత్రజలాలను జైళ్లకు తీసుకెళ్లి ఖైదీలకు ఛాన్స్ ఇస్తామన్న మంత్రి

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 19:** కుంభమేళాలో పవిత్రస్నానం చేయాలనుకుంటున్న ఖైదీలకోసం ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లుచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 75 జైళ్లలోని 90వేలకు పైగా ఉన్న ఖైదీలకు గంగా జలాలతో స్నానం చేసే అవకాశం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలోని పవిత్రజలాలను సేకరించి ఈనెల 21న ఆయా జైళ్లకు తీసుకువెళతామని అధికారులుచెప్పారు. జైళ్లలో ఉన్న నీటితో గంగాజలాలను మిశ్రమం చేసి పవిత్రస్నానాలకు అవకాశం ఇస్తామన్నారు. ఆతర్వాత పూజలు, ఇతర క్రతువులు చేసేందుకు కూడా ఏర్పాట్లుచేస్తున్నట్లు జైళ్లశాఖమంత్రి దారాసింగ్ చౌహాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో తానుకూడా పాల్గొంటానని తెలిపారు. కుంభ్ మేళాలో పాల్గొనాలనుకునేఖైదీలకోసం చరిత్రలో తొలిసారి ఇలాంటి కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామన్నారు. కాగా ఇప్పటివరకూ మహాకుంభ్ నగర్‌లో 56.25 కోట్లమంది పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలోనే ప్రకటించారు.

# ఢిల్లీ పోలీసులను అరెస్టు చేసిన యుపి పోలీస్

**లక్నో, ఫిబ్రవరి 19:** ఒక మోసం కేసులో దర్యాప్తు కోసం ఉత్తరప్రదేశ్‌కు చేరిన ఢిల్లీపోలీసులను యుపి పోలీసులు అరెస్టుచేసారు. ఈకేసులో ఇద్దరు యూపికానిస్టేబుళ్లతోపాటు మరో వ్యక్తిని ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం తెలిసిన యుపి పోలీసులు రంగంలోకి దిగారు. ఢిల్లీ పోలీస్‌బృందాన్ని అడ్డుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. రూ.1.5 కోట్లమోసం కేసులో దర్యాప్తుకోసం ఢిల్లీపోలీసులు యుపిలోని లలిత్‌పూర్‌కు చేరుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా లలిత్‌పూర్‌స్టేషన్‌లోకి వెళ్లారు. యుపికి చెందిన పోలీస్‌కానిస్టేబుల్స్ విశ్వజీత్, సచిన్ అవస్థిని వారి క్వార్టర్లనుంచి అదుపులోకితీసుకోగా మరో నిందితుడు బిక్కీరాజాను ఆతడి ఇంటినుంచి తెచ్చి అరెస్టుచేసారు. లలిత్‌పూర్ పోలీసులకు సమాచారం తెలిసి ఢిల్లీబృందాన్ని మార్గమధ్యంలో అడ్డుకున్నారు. ఢిల్లీపోలీస్ ఇన్‌స్పెక్టర్ దర్శన్‌సింగ్‌తో సహా ఆపోలీస్‌బృందాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి లిఖితపూర్వక ఉత్తర్వులు అధికారిక అనుమతి లేకుండాపోలీస్ కానిస్టేబుల్స్‌ను అరెస్టుచేయడంపై రోజంతా విచారణజరిపారు. చివరకు క్షమాపణలు చెప్పిన తర్వాత ఢిల్లీపోలీస్ బృందాన్ని విడిచిపెట్టారు.

# మృత్యుకుంభ్ విమర్శలపై అసెంబ్లీలో సిఎం యోగి వివరణ



### నేటికి 56.25 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసారని వెల్లడి

### మమతా బెనర్జీ మృత్యుకుంభ్ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు

### బెనర్జీ వ్యాఖ్యలకు పరోక్ష మద్దతుపలికిన ఉత్తరాఖండ్ మఠాధిపతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** మహాకుంభ్ కాదు అది మృత్యుకుంభ్ అంటూ పశ్చిమ బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీచేసిన విమర్శలకు ఉత్తరాఖండ్ మఠాధిపతినుంచి మద్దతు లభించింది. మహాకుంభ్‌ను ఆరాధిస్తాం, పవిత్ర గంగామాతను గౌరవిస్తా. ఎలాంటిప్రణాళిక లేదు. ఇప్పటివరకూ ఎన్ని మృతదేహాలు రికవరీచేసారు. ఇది మహాకుంభ్‌కాదు మృత్యుకుంభ్ అని మమతా బెనర్జీ విమర్శించారు. అయితే బిజెపి కేడర్, కేంద్రంలోని నాయకులు కూడా మమతా బెనర్జీ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ మఠ్ శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి మహరాజ్ మాత్రం బెనర్జీ వ్యాఖ్యలను సమర్థిస్తూ వ్యాఖ్యలు చేసారు. మహాకుంభ్ నిర్వాహకులకు ప్రణాళిక లేదని, రద్దీనిర్వహణ, పర్యవేక్షణ ప్రక్రియ లేకపోవడంవల్లనే ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకుందని అన్నారు. మమతా వ్యాఖ్యలకు ప్రత్యక్షంగా మద్దతివ్వనప్పటికీ ఆమెచేసిన వ్యాఖ్యలకు సానుకూలంగానే ఉత్తరాఖండ్ మఠాధిపతి వ్యాఖ్యలుచేసారు. 300 కిలోమీటర్లవరకూ ట్రాఫిక్ జామ్ ఉందని ఇది యాజమాన్య లోపం కాక మరేమిటి? 25నుంచి 30 కిలోమీటర్లు తమ లగేజితో నడిచి వెళ్లాల్సి వచ్చింది. మురుగునీరుతో కలిసి పవిత్రస్నానంచేసే జలాలు కలుషితం అయ్యాయి. శాస్త్రవేత్తలు కూడా ఫేకాల్ బ్యాక్టీరియా ఉందని తాగేందుకు కూడా పనికిరాదని చెపుతున్నారని జగద్గురు గుర్తుచేసారు. మురునీరువచ్చే కాలువలను మళ్లించాల్సి ఉందని దీనితోప్రజలకు స్వచ్ఛమైన నీరు లభిస్తుందని, 12 ఏళ్లక్రితం మహాకుంభ్ జరిగిందని, మళ్లీ 12 ఏళ్లకు వస్తుందని ఈలోపు మీరు ఎందుకు సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారని జగద్గురు కుంభ్ నిర్వాహకులను ప్రశ్నించారు. పరిమిత విస్తీర్ణంలో లెక్కకుమించిన జనాభాను ఎలా అనుమతిస్తారని, అందువల్లనే రద్దీపర్యవేక్షణ, నియంత్రణ, ఆతిథ్య ఏర్పాట్లు లేకపోవడంవల్లనే దుర్ఘటనలు జరిగాయని, ఈపరిస్థితుల్లో వివిధ పేర్లతో పలువురు విమర్శించినా వాటిని మనం వ్యతిరేకించలేమని స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి అన్నారు. బిజెపి జాతీయ ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ మమతా బెనర్జీ సనాతన ధర్మం, హిందువుల పట్ల ద్వేషం వ్యక్తపరిచారని అన్నారు. ఇండియాకూటమి నాయకులు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్‌లకు హిందువులపైనా, సనాతన ధర్మంపైనా విద్వేషం పేరుకుపోయిందని అన్నారు. స్వామి జితేంద్రానంద్ సరస్వతి మాట్లాడుతూ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఒడిశా ఇతర ప్రాంతాలనుంచి వెల్లువలా హిందువులు రావడంతో మమతా బెనర్జీకి అసహనం పెరిగిపోయిందని అన్నారు. బెంగాల్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికలు మమతాకు మృత్యుకుంభ్ లాంటివేనని గుర్తుంచుకోవాలని స్వామి జితేంద్రానంద్ సరస్వతి అన్నారు.

**మమతా వ్యాఖ్యలపై సిఎంయోగి ధ్వజం**

ఇదిలా ఉంటే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై యోగి ఆదిత్యనాథ్ వివరణ ఇస్తూనే బెనర్జీ వ్యాఖ్యలను నిశితంగా విమర్శించారు. మృత్యుకుంభ్ అని పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. నేటికి 56.25 కోట్లమంది మహాకుంభ్‌లో పవిత్రస్నానాలు ఆచరించారని, త్రివేణిసంగమంలో ఫేకాల్ బ్యాక్టీరియా ఉన్నదనడం కూడా వాస్తవం కాదని గతనెల 29 సంఘటన దురదృష్టకరమని బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని వారికి పూర్తి భరోసా కల్పిస్తామని అన్నారు. విపక్షాలుచేస్తున్న వ్యాఖ్యలు ఇప్పటివరకూ పుణ్యస్నానం ఆచరించిన 56 కోట్లమంది భక్తులను అవమానించినట్లేనని అన్నారు. మహాకుంభ్ సంఘటన రాజకీయం చేయడం తగదని ఈశతాబ్దంలో మహాకుంభ్ వంటి పవిత్రవేడుకను నిర్వహించడం రాష్ట్రబిజెపి ప్రభుత్వానికి కలిసివచ్చిన అదృష్టం అన్నారు.

# అధ్యక్ష ఎన్నికల సర్వేలో జెలెన్‌స్కీకి 57% రేటింగ్!



**క్యీవ్, ఫిబ్రవరి 19:** ఉక్రెయిన్‌లో అధ్యక్ష ఎన్నికలంటూ నిర్వహిస్తే ప్రస్తుత అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీకి 57శాతం ఆమోదం లభించినట్లు పోల్ సర్వేలు వెల్లడించాయి. బుధవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జెలెన్‌స్కీ రేటింగ్ కేవలం నాలుగుశాతం మాత్రమేనని చెప్పిన వెంటనే బయటకు వచ్చిన ఈ పోల్‌షర్వే నివేదికలో జెలెన్‌స్కీకి 57శాం ఆమోదం లభించింది. క్యీవ్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషియాలజీ ఆధ్వర్యంలో వెయ్యిమందిని ఫోన్ సర్వేచేసారు. ఈ సర్వేలో స్పందించిన వారు జెలెన్‌స్కీకే మద్దతుపలికారు. 37శాతం మంది ప్రతికూలంగా స్పందించగా మిగిలివారు ఎటూ తేల్చలేకపోయారు. గత డిసెంబరులో నిర్వహించినపోల్ సర్వేకంటే ఐదుశాతం ఎక్కువ మద్దతును జెలెన్‌స్కీ సాధించగలిగారు.

మిలిటరీ సైనిక చర్యలు కొనసాగుతున్నా, రష్యా దండయాత్రను ధీరోదాత్తంగా ఎదుర్కొనడం పట్ల ఉక్రెయిన్ ప్రజలు జెలెన్‌స్కీని కొనియాడుతున్నారు. 2022 మార్చిలో అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడికి రేటింగ్ 90శాతంవరకూ పెరిగింది. రష్యా దండయాత్ర చేస్తున్నప్పటికీ ఈ సోషియాలజీ సంస్థనిర్వహించిసర్వేలో జెలెన్‌స్కీ అత్యున్నతస్థాయి రేటింగ్ పొందారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ జెలెన్‌స్కీ ఆదేశానికి సరైన అధ్యక్షుడు కాదనిచేసిన వ్యాఖ్యలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఈసర్వే చెక్‌పెట్టినట్లయింది.

అయితే ఉక్రెయిన్ వాసులు మాత్రంయుద్ధంముగిసిన తర్వాత మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. తన రేటింగ్ తగ్గిపోయిందని డొనాల్డ్ ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపైనా జెలెన్‌స్కీ స్పందించారు. డొనాల్డ్‌ట్రంప్‌పై రష్యా అధ్యక్షుడు పుతిన్‌ప్రభావం ఉందని అన్నారు. పుతిన్ ఇచ్చే తప్పుడు సమాచారంపైనే స్పందిస్తున్నారని జెలెన్‌స్కీ రాజధాని క్యీవ్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ట్రంప్ చెపుతున్న గణాంకాలు రష్యానుంచి వచ్చినవేనని అన్నారు. యుద్ధవిరమణకు జరుగుతున్న చర్చల్లో ఉక్రెయిన్ లేకుండా రష్యాతో చర్చలేమిటని యూరోపియన్ దేశాలు కూడా అమెరికాపై మండిపడుతున్నాయి.

# రెండు గంటల్లో 3వేల టిక్కెట్లు ఎలా ఇచ్చారు?



## పరిమితికిమించి ఎందుకు టిక్కెట్లు అమ్మారు?

## రైల్వే, కేంద్రంపై ప్రశ్నలు కురిపించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అంతపెద్దరద్దీ ఉన్న స్టేషన్‌లో ప్రణాళికాబద్ధంగా టికెట్లను ఇవ్వకుండా ఎందుకు అదనంగా టికెట్లు మితిమీరి పరిమితికిమించి ఇచ్చారని ఢిల్లీ హైకోర్టు కేంద్రం, రైల్వేశాఖలపై ప్రశ్నల వర్షం కురిపించింది. చీఫ్‌జస్టిస్ డికె ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్‌రావు గేదెల నేతృత్వంలోని బెంచ్ ప్రజాప్రయోజన వ్యాజ్యం పిటిషన్ విచారణచేస్తూ రైల్వేల్లో భద్రతా చర్యలు కొరవడటం వల్లనే ఇలాంటి విషాదకర సంఘటనలు జరుగుతున్నాయని, రైల్వే చట్టాన్ని ఎందుకు ప్రయోగించలేదని ప్రశ్నించారు. ఈ చట్టం ప్రకారం పరిమితికి మించి ఒక కోచ్‌లో ప్రయాణాలుచేస్తే ఆరునెలల జైలు విధించాలని ఉందని, ఇదే నిబంధన సెక్షన్ 147 ప్రకారం వెయ్యిరూపాయల జరిమానా కూడా విధించాలని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైల్వేచట్టం అమలుచేసారనటానికి మీవద్ద ఆధారాలేమి ఉన్నాయి, మీరు చేపట్టిన చర్యలు ఏమిటి. కోచ్‌లలో ప్రయాణీకుల పరిమితులను ఎందుకు నిర్ణయించలేదు. అనుమతిలేకుండా కోచ్‌లలోకి వస్తున్న వారిపై జరిమానాలు ఎందుకు విధించడంలేదని కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

రైల్వే చట్టంలోని వివిధ సెక్షన్లు ఉపయోగించాల్సి ఉండగా ఎందుకు అలా చేయలేదని, రైల్వే అధికారులు కూడా చట్టపరిధిలో కోచ్‌కు నిర్దిష్టమైన సంఖ్యలోప్రయాణీకులను అనుమతించాల్సిందిపోయి చేష్టలుడిగిచూస్తుండిపోయారు దేనికని ప్రశ్నించింది. కోచ్‌లో ఉన్న సీట్లకు మించి బెర్త్‌ల సంఖ్యకు మించి టికెట్లు ఎందుకు విక్రయించారని ఆయన ప్రశ్నించారు. రైల్వేలతరపున వాదనలు వినిపించిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కోర్టు మార్గదర్శకాలను అంగీకరించారు.

రైల్వే బోర్డు ఈ పరిస్థితులను కట్టడిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. తదుపరి విచారణను మార్చి 26వతేదీ నిర్వహిస్తామని బెంచ్‌ప్రకటించింది. 11 మంది మహిళలు, ఐదుగురు చిన్నారులతో మొత్తం 18 మంది ఈ తొక్కిసలాటలో చనిపో యారు. రెండుగంటల్లోనే మూడువేల టికెట్లు విక్రయించడం వల్లనే తొక్కిసలాటకు ఎక్కువ ఆస్కారం ఏర్పడిందన్నారు.

# సిఇసి, ఇసి నియామకాలపై విచారణ పిటిషన్ వాయిదా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించినచట్టం చెల్లుబాటును సవాల్‌చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణను వాయిదావేసింది. సిఇసి, ఇసిల నియామక ప్యానెల్‌లో గతంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం ఉండేవారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత ఏడాది సిజెఐని తొలగించి ఆ స్థానంలో కేంద్ర న్యాయశాఖమంత్రికి చోటు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లుప్రవేశపెట్టి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. కొత్తచట్టాన్ని సవాల్‌చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సిఇసి, ఇసిల నియామకాలకు వ్యతిరేకంగా దాఖలయిన పిటిషన్లపై ఈనెల 19న విచారిస్తామని కోర్టు ప్రకటించింది. పిటిషన్‌పై విచారణలో ఎడిఆర్ తరపున హాజరైన సీనియర్‌న్యాయవాది ప్రశాంత్ భూషణ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్ బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ప్యానెల్‌నుంచి సిజెఐని తొలగించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేయాలని అన్నారు. పిటిషనర్ జయఠాకూర్ తరపున హాజరైన న్యాయవాది వరుణ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం కొత్తచట్టం పరిధిలో నియామకాలుచేపడుతోందని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్‌కుమార్‌ను నియమించిన సంగతి తెలిసిందే. సిఇసి రాజీవ్ కుమార్ మంగళ వారం పదవీ విరమణచేయగా బుధవారం భారత 26వ సిఇసిగా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలుస్వీకరించారు. సిఇసి నియామకంలో కేంద్రంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. చట్టంపై సుప్రీంకోర్టులో సవాల్‌చేసిన సమయంలో అర్థరాత్రి కొత్త సిఇసిని నియమించడంపై తీవ్ర నిరసన తెలిపింది.

# ఫిలిప్పీన్స్ విమానాన్ని భయపెట్టిన చైనా హెలికాప్టర్!



**బీజింగ్, ఫిబ్రవరి 19:** ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ విమానం సమీపంలోకి చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వచ్చింది. ఒక దశలో రెండూ ఢీకొంటాయని భయడాల్సిన స్థితి నెలకొంది. ఈ ఘటన స్కార్‌బోర్గ్ షోల్ సమీపంలో చోటు చేసుకుంది. వాస్తవానికి ఫిలిప్పీన్స్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో ఉన్న ఈ ప్రదేశం తమదేనని చైనా 2012 నుంచి తమ ఆధీనంలో ఉంచుకొంది. తాజాగా ఫిలిప్పీన్స్ బ్యూరో ఆఫ్ ఫిషరీస్‌కు చెందిన సెస్నా కారవాన్ శ్రేణి సింగిల్ ఇంజిన్ విమానం అసోసియేటెడ్ ప్రెస్ రిపోర్టర్‌ను తీసుకుని ఈ మార్గంలో ప్రయాణమైంది. హఠాత్తుగా వీరిని చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వెంబడించడం మొదలుపెట్టింది. దాదాపు 30 నిమిషాలపాటు ఇది నడిచింది. ఈ క్రమంలో ఫిలిప్పీన్స్ విమానం పైలెట్, చైనా హెలికాప్టర్ పైలట్‌ను ఓ దశలో హెచ్చరించాడు. మీరు మరీ సమీపంలోకి వస్తున్నారు. అది అత్యంత ప్రమాదకరం. మా విమానంలోని ప్రయాణికులు, సిబ్బందికి ప్రాణాంతకం అని పేర్కొన్నారు. ఒక దశలో విమానానికి కేవలం 10 అడుగుల దూరంలోకి హెలికాప్టర్ వచ్చింది. ఈ ఘటనపై అమెరికా రాయబారి మారీ కై కార్ల్‌సన్ స్పందిస్తూ దుందుడుకు చర్యలకు దూరంగా ఉండాలని, విభేదాలకు అంతర్జాతీయ చట్టాలను అనుగుణంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి అని సూచించారు. తమ సముద్ర జలాలకు సమీపంలోకి వచ్చిన విదేశీ విమానలను వేధించడం చైనాకు కొత్తేమీ కాదు. గతవారం ఆస్ట్రేలియాకు చెందిన పి 8 విమానం దక్షిణ చైనా సముద్రంపై నుంచి ప్రయాణించింది. అప్పుడు చైనాకు చెందిన ఫైటర్ జెట్లు దానిని వెంబడించి సుమారు 100 అడుగులు దగ్గరకు వచ్చాయి. అనంతరం నిప్పులు విరజిమ్మాయి. ఒకవేళ పొరపాటున ప్లేయర్లు పి-8 ఇంజిన్‌లోకి వెళితే పెను ప్రమాదం జరిగేది. దాదాపు 13 లక్షల చదరపు మైళ్ల విస్తీర్ణంలోకి దక్షిణ చైనా సముద్రం మొత్తం తనదేనని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. తన ప్రధాన భూభాగం నుంచి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలోని దీవులను చైనా వదలడంలేదు. దీంతో ఫిలిప్పీన్స్, మలేసియా, తైవాన్, బ్రూనై, వియత్నాంతో వివాదాలు జరుగుతున్నాయి.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనాను

# దేశంలోకి రప్పించడమే ప్రధాన లక్ష్యం

## యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం!

**ఢాకా, ఫిబ్రవరి 19:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. హసీనా వ్యాఖ్యలపై ఢాకా ప్రభుత్వం స్పందించింది. భారత్‌లో ఆశ్రయం పొందున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధానిని తమ దేశంలోకి రప్పించడమే తమ అత్యంత ప్రధానమైన లక్ష్యమని యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం పేర్కొన్నారు. హసీనాను న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సి ఉందని ఆమెను తమకు అప్పగించాలని భారత్‌ను కోరుతున్నామని అన్నారు. ఇందుకు ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తామన్నారు. బంగ్లాదేశ్‌లోని హసీనా అవామీలీగ్ పార్టీని రాజకీయాల్లో కొనసాగించాలా, వద్దా అనే విషయాన్ని దేశ ప్రజలు, రాజకీయ పార్టీలు నిర్ణయిస్తాయని అన్నారు. అయితే ఆమె అధికారంలో ఉన్న సమయంలో జరిగిన హత్యలు, అదృశ్యాలు, ఇతర నేరాలకు పాల్పడినవారు తప్పకుండా శిక్ష అనుభవించి తీరుతారని అన్నారు. హసీనా దేశ ప్రధానిగా ఉన్న సమయంలో అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హతత్య చేసినట్లు దాడులు జరిపినట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొన్న నివేదికలను ఆయన ఉదహరించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# జీబిఎస్ సిండ్రోమ్ పై అప్రమత్తంగా ఉండాలి..

- అనుమానస్పద కేసులను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి..
-మాతా శిశుమరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి..
-వైద్యాధికారుల పనితీరు మరింత మెరుగుపడాలి..
-వైద్యాధికారులతో నిర్వహించిన విసి లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



**ఏలూరు,ఫిబ్రవరి-19, (ప్రభాతవార్త):** గులియన్ బారి సిండ్రోమ్(జీబిఎస్) వ్యాధిపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జీబిఎస్, ఇమ్యూనైజేషన్, మాతా శిశుమరణాల నివారణ తదితర వైద్య పరమైన అంశాలపై డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డిఎంహెచ్ఓ, డా. ఆర్. మాలిని, డిప్యూటీ డిఎంహెచ్ఓ, డా. నాగేశ్వరరావు, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజేష్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీబిఎస్ వ్యాధిని ఎదుర్కోవడానికి వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ వ్యాధిపై ఎటువంటి అపోహలకు తావులేకుండా ప్రజల్లో అవగాహన కల్గించాలన్నారు. అనుమానస్పద కేసులను గుర్తించిన వెంటనే డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లతోపాటు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే సంబంధిత కేసులకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయాలన్నారు. జీబిఎస్ సిండ్రోమ్ వ్యాధి, కారణాలు నిరోధానికి తీసుకోవల్సిన చర్యలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వ్యాధి నిర్ధారణ చేయడానికి, అవసరమైనదానికి అవసరమైన సదుపాయాలు, మందులు, చికిత్స అందుబాటులో ఉన్నాయన్న సమాచారాన్ని ప్రజల్లో అవగాహన పర్చాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన త్రాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ వ్యాధి లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**వైద్యాధికారుల పనితీరు మెరుగు పడాలి**

జిల్లాలో వైద్యాధికారుల పనితీరు మరింత మెరుగు రావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇందుకు వారి ఆరోగ్య నివేదికను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. నూరుశాతం ఇమ్యూనైజేషన్ కార్యక్రమం జరగాలన్నారు. హాజరు విషయంలో నూరుశాతం కనబడాలని ఏరియా ఆసుపత్రుల మాదిరిగానే మిగిలిన ఆసుపత్రులలో కూడా హాజరు శాతం మెరుగుపడాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విషయాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య రంగంలోని ఆయా అంశాల వారీగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్రస్థాయిలో ఆయా జిల్లాల్లో సాధించిన ప్రగతిని పరిశీలించుకుంటూ ఆయా ఆరోగ్యపరమైన అంశాల్లో జిల్లాను ముందుంచాలన్నారు.

**గులియన్ బారి సింగ్రోం వ్యాధి లక్షణాలు...తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

గులియన్ బారి సింగ్రోం ఒక అరుదైన తీవ్రమైన నాడి సంబంధిత వ్యాధి. మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ నరాలపై దాడి చేయడం వలన వచ్చే వ్యాధి ఇది. దీని కారణంగా కాళ్లు చేతులు బలహీన పడటం, చలనం తగ్గిపోవడం, కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఈ వ్యాధి బాక్టీరియల్ మరియు వైరస్ ద్వారా సంక్రమిస్తుంది. కలుషితమైన ఆహారం మరియు నీరు త్రాగడం వలన వచ్చేఅవకాశం ఉన్నది.

**లక్షణాలు..** :- చేతులలో, కాళ్లలో, నిస్సత్తువ. కాళ్ల నుండి చేతులకు తిమ్మిర్లు వ్యాపించడం, తీవ్రమైన నరాల నొప్పి, నిలబడడం నడవడం కష్టంగా ఉండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలి. చికిత్సలో అత్యధ్ర కనపరిచిన, మీనిన తిత్తుల మీద బాక్టీరియా మరియు వైరస్ దాడి చేయడం వలన మనిషి మరణించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నవి. చికిత్స: ప్రాథమిక దశలోనే గుర్తిస్తే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ప్లాస్మా ఎక్స్చేంజ్ థెరపీ, ఇమ్యునో గ్లోబిన్ థెరపీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు. చికిత్స పూర్తి స్థాయిలో తీసుకున్న ఎడల, నరాల బలహీనత నుండి, నెమ్మదిగా , పూర్తి స్థాయిలో కోలుకోగలరు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు..**

మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన ఆహారాన్ని మరియు త్రాగు నీటిని తీసుకోవాలి, 100 డిగ్రీల సెల్సియస్ వరకు కాచి, చల్లార్చి ఆ నీరు త్రాగడం ద్వారా 100 శాతం ఈ వ్యాధిని నివారించవచ్చు.

# భీమవరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి మోక్షం

భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతావార్త :గత 25 సంవత్సరాలుగా భీమవరం వాసులు ఎదురుచూస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణపు కల తీరనుంది. పామర్రు నుండి దిగమర్రు వరకు 165 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రెండో ప్యాకేజీ ఆకివీడు బైపాస్ నుండి దిగమర్రు కు 40 కిలోమీటర్ల కొత్త మార్గంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం అయ్యాయని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. భీమవరంలోని బిజెపి నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల చిట్ చాట్ కార్యక్రమంలో భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు తో కలిసి కేంద్ర మంత్రి వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన కేంద్రమంత్రి వర్మ సమాధానం చెబుతూ సుమారు 25 సంవత్సరాలుగా భీమవరం బైపాస్ రోడ్డు సమస్య కోర్టు కేసులు, పలు వివాదాలతో నత్త నడకన సాగుతొందని అయితే గత ఆరు నెలలుగా బైపాస్ రోడ్డు సమస్య పరిష్కారానికి భీమవరం ఎమ్మెల్యే అంజిబాబుతో కలసి అధికారులతో కొన్నిసార్లు సమావేశం అయ్యి సమస్య పరిష్కారానికి ఎట్టకేలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గట్కరి తో అధికారులతో తాను ఎన్నో సార్లు సమావేశం అయ్యానని, నేషనల్ హైవే డైరెక్టర్ జనరల్ కూడా ఢిల్లీ నుంచి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారన్నారు. మొత్తం నాలుగు కొత్త మార్గాలలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రాగా నిర్మాణ వ్యయం, దూరం, రైల్వే క్రాసింగ్ లు లేకపోవడం వంటివి పరిగణలోకి తీసుకొని ఎన్ హెచ్ 165 లోని రెండోవ ప్యాకేజీలో భాగంగా ఆకివీడు నుండి దిగమర్రు వరకు 40 కిలోమీటర్లలో ఆకివీడు నుండి వీరవాసరం వరకు 27 కిలోమీటర్ల కొత్త బైపాస్ రోడ్డుకు డిపిఆర్ సిద్ధం చేయడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అన్నారు. "కొత్త బైపాస్ రోడ్ మార్గం" ఆకివీడు బైపాస్ నుండి అజ్జమూరు, చెరుకువాడ, చిన్న పుల్లేరు, పెద్ద పుల్లేరు, సీసలి, కోలనపల్లి,కోపల్లె, పెదమిరం, చినమిరం, రాయలం భీమవరం గుడిపూడి, తాడేరు, గోరగనమూడి, పెన్నాడ అగ్రహారం, శృంగవృక్షం, వీరవాసరం బ్రిడ్జ్ వరకు నిర్మాణానికి ప్రతిపాదనలు అన్ని సిద్ధమయ్యా అన్నారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని



అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందుతూ కోర్టుకు వెళ్ళవద్దని, కోర్టు తీర్పులు కూడా జాతీయ రహదారుల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఒక ఇంటి నిర్మాణానికి కూడా ఇబ్బంది లేకుండా బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది అని కేంద్ర మంత్రి వర్మ తెలిపారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి డ్రోన్ కెమెరాలతో సర్వే ఆధారంగా కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి సుమారు 590 ఎకరాలు అవసరమవుతుందని అధికారులు అంచనా వేయటం జరిగిందన్నారు. 25 సంవత్సరాలుగా పైగా నిలిచిపోయిన బైపాస్ రోడ్డు సమస్య పరిష్కారానికి విశేషంగా కృషి చేసిన కేంద్ర మంత్రి భూపతిరావు శ్రీనివాస వర్మ ను భీమవరం ఎమ్మెల్యే అంజిబాబును ఈ సందర్భంగా భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ తో పాటు స్వచ్ఛంద సంస్థ నాయకులు, బిజెపి నాయకులు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాత వెంకట సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, టిడిపి నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పేరిచర్ల సుభాష్, కలిదిండి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు సుభాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# లోకదాలత్ పై అవగాహన కల్పించాలి

**ప్రభాతవార్త నరసాపురం :** మార్చి నెల 8వ తారీకు న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని , కక్షిదారులకు సమ న్యాయం అందించుటలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నర్సాపురం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) జి. గంగ రాజు గారు ఈ రోజు సాయంత్రం తమ కోర్ట్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్నారు. రాజీ చేయడానికి వీలుపడే కేసులను ముందుగా గుర్తించి ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి కౌన్సెలింగ్ ఇవ్వడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునని, లోక్ అదాలత్ ప్రాముఖ్యతను, ముఖ్యోద్దేశం కక్షిదారులకు వివరించాలని, ఇప్పటికే గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్స్ ద్వారా లోక్ అదాలత్ ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. గతంలో కంటే ఎక్కువ కేసులు రాబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయవలసినదిగా పోలీస్ అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్, నర్సాపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.బి.యాదగిరి, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, పాలకొల్లు రూరల్ సర్కిల్



ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ , ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్ ఖాసీం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి హమీద్, నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి, స్టేషన్లు కు సంభందించిన పోలీస్ అధికారులు నర్సాపురం కోర్ట్ లైజన్ అధికారి ఉదయ భాస్కర్ రావు ఆయా పోలీస్ స్టేషన్ ల కోర్ట్ ప్రతినిధులు హాజరైనారు .

# అక్రమ రొయ్యల చెరువు త్రవ్వకం పై ఫిర్యాదు

**ఉండి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉండిలో స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా రొయ్యల చెరువును తవ్వి వరి పంటకు నష్టం చేకూర్చే విధంగా ఉన్న ఆక్వా రైతుపై చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దారు వారికి రైతు గోవాడ శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ ఫిర్యాదు కాపీలను బుధవారం రాత్రి పత్రికా విలేకరులకు అందజేశారు. ఉండి రైల్వే స్టేషన్ సమీపంలో తోట శ్రీరాములు అనే ఆక్వారైతు నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల చెరువును తవ్వుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనివలన గత 30 సంవత్సరాలుగా వరి పంట పండిస్తున్న తమ పొలానికి నష్టం చేకూరుతుందని రైతు శేషగిరిరావు వాపోయారు. నిబంధనలను అనుసరించి త్రవ్వకం చేసుకోవాలని సూచించినప్పటికీ ఆక్వా రైతు పెడచెవున పెట్టారని ఆయన ఆందోళన చెందారు. అనుమతులు లేకుండా అక్రమంగా చెరువులు తవ్వడంతోపాటు బొండాడ డ్రైనేజీ గట్టును ఆక్రమించి అక్కడ ఉన్న వృక్షాలను సైతం నరికివేసారని శేషగిరిరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతు శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు.

# వెంపటాపుకి అంతర్జాతీయ అవార్డు

**తణుకు, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) :** తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ వెంపటాపుకి ఉత్తర ప్రదేశ్ బరెల్లి కి చెందిన కళా రత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ వారు ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆన్లైన్ గ్రూప్ ఆర్ట్ ఎగ్జిబిషన్ మరియు కాంపిటీషన్ లో ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ వెంపటాపు రెండు అవార్డులు సొంతం చేసుకున్నారు. కళా రత్నం అవార్డుతో పాటు "ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్ 2024 " అవార్డును ఆర్ట్ సొసైటీ నుంచి అందుకున్నానని వెంపటాపు బుధవారం విలేకరులకు తెలిపారు. పోటీ మరియు ఆర్ట్ ఎగ్జిబిషన్లో తనతో పాటు వివిధ దేశాల చిత్రకారులు తమ తమ ప్రతిభను కనబరిచారని వెంపటాపు తెలిపారు. అంతర్జాతీయంగా జరిగిన ఎగ్జిబిషన్లో రెండు





అవార్డులు రావడంపట్ల వెంపటాపును రచయిత, కళాకారుడు వాడ్రేవు సుందర రావు, కవి తాడినాడ భాస్కర రావు, చిత్రకళ ఉపాధ్యాయులు బొడ్డేటి శ్రీనివాస్, ఆర్ వి వి సత్యనారాయణ, తణుకు పట్టణ ప్రముఖులు, స్వగ్రామం ఇరగవరం ప్రముఖులు, మండల విద్యా శాఖధికారి శ్రీనివాస్, తంగిరాల గోపాల కృష్ణశర్మ , నీలిరోతు త్రిమూర్తులు, శిరిగినీడి నాగేశ్వరావు, పొన్నా రామకృష్ణ, యలమర్తి రాంబాబు తదితరులు అభినందించారు.



# కొల్లేరు సమస్యపై చర్చించడానికి 20న చంద్రబాబు ని కలుస్తున్నా ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 17, ప్రభాత వార్త :** సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యపై చర్చించడానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలతో కలిసి ఈనెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ని కలుస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో చర్చించిన అనంతరం కొల్లేరు సమస్య పరిష్కారానికి ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై స్పష్టత వస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ అండగా ఉంటారని, ఏలాంటి ఆందోళన చెందవద్దని ఎంపీ పేర్కొన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో కొల్లేరు సమస్య పరిష్కారానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని, అయితే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టనట్లు వ్యవహరించి కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరిన అన్యాయం చేశారని ఎంపీ ఆరోపించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరు వల్ల ప్రస్తుతం కొల్లేరు ప్రాంత ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజలు తమ ఎదుట వ్యక్తం చేసిన ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిద్దుబాటు చర్యలు చేపట్టారని ఎంపీ వెల్లడించారు. మొదట ప్రజల తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ వేయలని భావించగా, న్యాయ నిపుణుల సలహా మేరకు ప్రభుత్వమే పిటిషన్ దాఖలు చేస్తుందని ఎంపీ తెలిపారు. అలాగే మరోసారి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.

**రెండేళ్లలో పోలవరం పూర్తి**

రానున్న రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మురంగా జరుగుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఎంపీ ఆరోపించారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ విషయంలో న్యాయపరమైన అవరోధాలు అధిగమించిన మరుక్షణం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి ఎంపీ తెలిపారు.

**8 నెలలో ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఎనిమిది నెలల్లోనే ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల మొత్తాన్ని పెంచి మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని ఎంపీ తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా త్వరలోనే అమలు చేయడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒక్క పైసా మంజూరు చేయకపోవడంతో అధ్వానంగా ఉన్న రహదారులను తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఎంపీ వెల్లడించారు. జిల్లాలో స్మశానవాటిక భూముల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లు మంజూరయ్యాయని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే పనులు చేపడతామని ఎంపీ తెలిపారు. అలాగే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఇప్పటికే రూ. కోటి మంజూరు కాగా, మరో రూ.3 కోట్లకు ప్రతిపాదన పంపినట్లు ఎంపీ చెప్పారు. నూతనంగా చేపట్టాల్సిన రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారని ఎంపీ స్పష్టం చేశారు.

# కూటమి అభ్యర్థి రాజశేఖరంను గెలిపించండి

**భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఉభయగోదావరి జిల్లాల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరంకి మద్దతుగా భీమవరం పట్టణం 25,26 వార్డులలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా భీమవరం నియోజకవర్గ ఎమ్మెల్సీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగాజగదీశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానవంతులైన పట్టబద్రులు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరంకి ఓటు వేసేందుకు బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ ఒకటి వద్ద తమ మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి అంకెను వ్రాసి గెలిపించాలని కోరారు. టిడిపి అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరుగాని నారాయణమ్మ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ కూటమి అభ్యర్థి రాజశేఖరంకి తమ ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రీనాద్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఒకవైపు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి



చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు తీసుకు వెళుతున్నారని పట్టబద్రులందరూ కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నియోజవర్గ టిడిపి పరిశీలకుడుకు దాసరి ఆంజనేయులు ఎన్డిఏ కూటమి నాయకులు గొంతెన శ్రీనివాస్ కొండ్రు శ్రీనివాస్ విజ్జురొతి రాఘవులు జిన్నల రాంబాబు ఎస్డి నసిమబేగం ఎండి షబీనా గంధం రాధ అరసవల్లి సుబ్రహ్మణ్యం అడ్డగర్ల గాంధీ బిజెపి టిడిపి జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగ హనుమాన్ ఫ్యాక్టరీ నందు ఫైర్ యాక్సిడెంట్

**ఏలూరు రూరల్,ఫిబ్రవరి-19, ప్రభాతవార్త:** దెందులూరు మండలం ముప్పవరం గ్రామపంచాయతీ పరిధిలో గల తవుడు నుండి ఆయిల్ సేకరించు నాగా హనుమాన్ అను పేరు గల ఫ్యాక్టరీ నందు ఫైర్ యాక్సిడెంట్ జరిగినది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులకు గాయాలు అయినాయి. వారిలో 1.SK.పీర్ సాహెబ్ ( గుండుగోలను ),2. పింకీ దుర్గాప్రసాద్ ( భీమడోలు) లకు ఎక్కువ కాలిన గాయాలు అయినాయి. మిగిలిన ముగ్గురు అనగా నందులాల్ చౌదరి, గణపతి, సురేంద్ర అనువారికి చిరునా చిన్న కాలిన గాయాలు అయినాయి. ప్రమాదం జరిగిన తర్వాత అందరిని మొదట ఏలూరు ఆంధ్ర హాస్పిటల్ కి తీసుకువెళ్లి అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి తరలించడమైనది. మణిపాల్ ఆసుపత్రి నందు పీర్ సాహెబ్ మరియు దుర్గాప్రసాద్ కి చికిత్స జరుగుతున్నది. ఫ్యాక్టరీలోని ఎక్స్ట్రాక్టర్ వద్ద ఈ ప్రమాదం జరిగినది. సుమారు నాలుగు రోజుల క్రితం ఎక్స్ట్రాక్టర్లో ఉండే చైన్ రిపేర్ అవడంతో నాలుగు రోజుల నుండి ఎక్స్ట్రాక్టర్ వద్ద పని ఆపు చేశారు. వైట్ పెట్రోల్ ఆవిరి సదురు ఎక్స్ట్రాక్టర్ వద్ద గాలిలో ఉండుట వల్ల .. ఈరోజు ఉదయం పైనే తెలిపిన ఐదుగురు వ్యక్తులు ఎక్స్ట్రాక్టర్ వద్ద పనిచేయొచ్చు ఇనుప సుత్తితో అక్కడ అడ్డుగా ఉన్న రేకుని కొట్టడం వల్ల దాని నుండి వచ్చిన నిప్పు రవ్వలు గాలిలో ఉన్న పెట్రోల్ ఆవిరితో కలవడం వలన ఈ ప్రమాదం ఏర్పడినది.



# ఎక్సైజ్ అధికారులుదాడులు 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

**ఆగిరిపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమము లో బాగముగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కే.వి.యన్. నాగ ప్రభు కుమార్ ఆదేశముల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి. హెచ్. అజయ్ కుమార్ సింగ్ ఆధ్వర్యములో అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామములో జరిపిన దాడులలో నాటు సారాయి తయారికి సిద్దముగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయటం జరిగింది. ఈ నేరమునకు సంబందించిన రాజులపాటి శ్రీనివాస రావు ఏ తాగూరు తండ్రి సత్యనారాయణ పై కేసు నమోదు చేసినట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి. హేచ్. అజయ్ కుమార్ సింగ్ తెలిపినారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, కైకలూరు స్టేషన్ సిబ్బంది మరియు నూజివీడు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన మరియు నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్



9440902462 కి సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరములను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం గెలుపు కోసం నాయకులు ప్రచారం

మొగల్తూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త. మొగల్తూరు మండలంలో బుధవారం ఉదయం పది గంటల నుండి మొగల్తూరు గ్రామపంచాయతీ మరియు రామన్నపాలెం గ్రామపంచాయతీ పలు గ్రామాలలో నర్సాపురం నియోజకవర్గం కూటమి నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరా బత్తుల రాజశేఖరం గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు వద్దకు వెళ్లి మీ ప్రాధాన్యమైన ఓటు ఒకటి పై వేసి రాజశేఖరం ను గెలిపించాలని కూటమి ప్రభుత్వ నాయకులు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు టిడిపి బిజెపి జనసేన నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు



## విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టిస్తాం

భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం మంజూరు చేసిన ప్రత్యేక ప్యాకేజీ 11400 కోట్లు అమలు చేసేందుకు విధి విధానాలు వేగవంతం చేశామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరంలోని బిజెపి నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో విలేకరులతో ఏర్పాటు చేసిన చిట్ చాట్ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని, అలాంటి ఆలోచన ఉంటే కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద 11,400 కోట్ల రూపాయలు ఎందుకు మంజూరు చేస్తుందని ఆయన ప్రశ్నించారు.

## ప్రతిభలో ఘనంగా ముగిసిన బాలోత్సవ్ సంబరాలు



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ప్రతిభా బాలోత్సవ 2025 వేడుకలు ఘనంగా జరిగాయని కాలేజీ ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీ సరోజ రెడ్డి తెలిపారు. ప్రతిభాలో అట్టహాసంగా ఈనెల 17న ప్రారంభమై 19వ తేదీతో ముగిసాయి. బుధవారం లిటిల్ స్టార్ విద్యార్థులు 550 మంది వేదికను పంచుకున్నారు. ఈరోజు ముఖ్య అతిధులుగా పట్టణ ప్రముఖులు జెట్టి గుర్నాధరావు, రావూరి కృష్ణ పాల్గొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన బాలోత్సవ 25 సంబరాలు దిగ్విజయంగా ముగియడంతో ప్రతిభా యాజమాన్యం హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి రోజు ఐఐటీ క్యాంపస్ విద్యార్థులు 550 మంది తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆరోజు న ముఖ్య అతిథిగా డివై ఈవో రామన్న దొర,తహసీల్దార్ స్లేవా జోజి పాల్గొన్నారు. రెండవ రోజు వండర్ కిడ్స్ క్యాంపస్ విద్యార్థులు 550 మంది వేదికను పంచుకోగా ముఖ్య అతిథులుగా ఎంఈవోలు ఇద్దరూ బి. రాముడు, రాములు పాల్గొన్నారు. కాసర సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 1700 మంది పై చిలకు విద్యార్థులతో ఈ మూడు రోజులు అహర్నిశలు కృషింపచేసిన ప్రతి ఒక్కరికి, అదే విధంగా సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ఛత్రపతి జయంతి వేడుకలు



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలతో సత్కరించారు . తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ శివాజీ నుంచి మంచి క్రమశిక్షణ పట్టుదల నేర్చుకోవాలని దేశభక్తి, త్యాగనిరతి విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ శివాజీ స్ఫూర్తి ఆసేతు హిమాచలం వరకూ ప్రభావాన్ని చూపించిందని అన్నారు. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగ అధ్యాపకులు ఎమ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువతకు శివాజీ ఒక స్ఫూర్తి ప్రదాత అన్నారు. కళాశాల చరిత్ర అధ్యాపకులు బి. అశోక్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో శివాజీ ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడని, ఆయన పట్టుదలను నైతిక విలువలను మనం అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులు యు. వెంకటాచార్యులు, గణిత విభాగ అధ్యాపకులు డా. సిహెచ్. బదరి నారాయణ, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఏడిను కలిసిన ఏలూరు నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ



లింగపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.... ఏలూరు నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ వారు బీసీ కార్పొరేషన్ ఏడి పుష్పలత మేడంని మర్యాదపూర్వకంగా కలిసి బీసీ కార్పొరేషన్ లోన్లు విషం మీద ఆదరణ పథకం పెండింగ్ విషయాలు మీద చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో.నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నాకర్ ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు కొప్పాక వీర వెంకట.సత్యనారాయణ చందనాడ నందీశ్వరావుపొన్నాడ మురళి రంభ శీను నందిగా వెంకట సుబ్బారావు రాజు సతీష్ రాము గమరి కొంతమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## భూముల రిసర్వేను పరిశీలించిన నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజు



. లింగపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.....లింగపాలెం మండలం అన్నపనేని వారి గూడెం గ్రామంలో బుధవారం భూములను రి సర్వే చేసి పరిశీలించిన నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వేలు చేసి రైతుల భూములను పరిశీలించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ ప్రసాద్ రీ సర్వేడిటీ నాగబాబు వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు

## తేనెమంచు పురుగు సోకింది -నివారణ చర్యలు చేపట్టండి
### - ఉద్యానవనశాఖ అధికారిణి హేమ



చాట్రాయి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త : మామిడి పంటకు తేనెమంచు పురుగు, తామర పురుగు సోకుతోందని తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని నూజివీడు ఉద్యానవన శాఖ అధికారిణి హేమ చెప్పారు. మంగళవారం చాట్రాయి మండలంలోని చీపురుగూడెం, పోతనపల్లి,పోలవరం గ్రామాలలో మామిడి, పామాయిల్ తోటలను వ్యవసాయ అధికారి శివశంకర తో కలిసి పరిశీలించారు. పోతనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలలో కూడా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి తోటలు మంచి పూత, పిందె దశలోనూ ఉన్నాయని వీటిపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అని చెప్పారు. తామర పురుగు, తేనెమంచు పురుగు నివారణ కోసం తయోమిదిగ్జామ్ 0.3 గ్రాములు ఒక లీటర్ నీటికి ఇమామెట్టిన్, బెంజోమేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అని తెలిపారు. మంగు తెగులు ఉన్నట్లయితే నాటివో ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఆమె తెలియజేశారు. మామిడి పంట పై ఎటువంటి సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాప్ కార్న్ మొక్కజొన్న సాగుపై ఆసక్తి



చాట్రాయి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో పాప్ కార్న్ మొక్కజొన్న సాగు పై రైతులు ఆసక్తి చూపించారు. మామూలు మొక్కజొన్న పంట అధికంగా ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన వంగడాన్ని రైతులు ఎంచుకొని పంట పండిస్తున్నారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించేందుకు రైతులు మక్కువ చూపారు. గతంలో క్రాసింగ్ మొక్కజొన్న దేశవాళీ మొక్కజొన్న పంట మాత్రమే ఈ మండలంలో సాగు చేస్తూ ఉండేవారు. కానీ ఇతర ప్రాంతాల నుండి కొందరు వ్యాపారులు పాప్ కార్న్ మొక్కజొన్న సాగు చేయాలని దీనికి సంబంధించిన పెట్టుబడి ఎకరాకు విత్తనాలతో పాటు 30 వేల వరకు ముందుగానే పైకం ఇచ్చేందుకు ముందుకు రావడంతో ఈ మండలంలో సుమారు 500 ఎకరాల్లో పాప్ కార్న్ మొక్కజొన్న పంటకు శ్రీకారం చుట్టారు. దేశవాళి క్రాసింగ్ మొక్కజొన్న కంటే రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని కొత్తగా ఈ పంటను ఎంచుకున్నామని రైతులు తెలియజేస్తున్నారు. మండలంలో ఆరుగొలను పేట, బూరుగుగూడెం, మర్లపాలెం సోమవరం, పోలవరం తదితర గ్రామాల్లో ఈ పంట సాగు చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఏడాది వాతావరణం సరైన రీతిలో అనుకూలించలేదని దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. ఈ పంటను వ్యాపారవేత్తలే బొండులను సైతం కాటా వేసుకుని తీసుకువెళ్తారని గింజలు ఆడించే శ్రమ తక్కువగా ఉంటుందని లాభాలు ఆశించిన రీతిలో ఉంటే రాబోయే రోజుల్లో మరింత మంది సాగు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



పోడూరు, ఫిబ్రవరి-19, ప్రభాతవార్త: పాలకొల్లు జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ 1870లో, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పులే పూణేలో శివజయంతి వేడుకలను ప్రారంభించారన్నారు. దీనిని ఇప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిగా పిలుస్తారని తెలిపారు. 1869లో మహాత్మా జ్యోతిబా పూలే ఎంతో కృషితో, పాలపచోలిలోని చెట్లు మరియు పొదల మధ్య దాగి ఉన్న శివాజీ సమాధిని కనుగొన్నాడని తెలిపారు. ఆయన సమాధిని శుభ్రం చేసి పూలతో అలంకరించాడని తెలిపారు. మరాఠా సామ్రాజ్యాన్ని పునరుద్ధరించడంలో ఆ గొప్ప యోధుడి పాత్రను గౌరవించడం మరియు అతని విస్తారమైన వారసత్వాన్ని జరుపుకోవడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ సంప్రదాయాన్ని తరువాత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ అనుసరించారన్నారు. ఆయన శివాజీ మహారాజ్ రచనలను ప్రముఖంగా చూపించడం ద్వారా ఆయన ప్రతిమను ప్రాచుర్యంలోకి తెచ్చారు. శివజయంతి ద్వారా స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో తిలక్ సహాయపడ్డాడని అన్నారు. మరియు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిలబడ్డాడని అన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బిడ్డకు జన్మనిచ్చే ఏతల్లి మరణించకూడదు :కలెక్టర్ నాగరాణి



భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త బిడ్డకి జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదని, వారి ఆరోగ్య అవసరాలపై స్త్రీ శిశు సంక్షేమం, వైద్య శాఖల నిరంతర పర్యవేక్షణ ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ భవనం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వైద్య, ఆరోగ్యశాఖ మరియు స్త్రీ శిశు, సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి గర్భిణీ స్త్రీలు నమోదు, టీకాలు వేయించడం, పోషకాహార లోపంతో ఎంతమంది పిల్లల ఉన్నారని గుర్తించడం, వారిలో ఏ లోపాలు ఉన్నాయో వైద్య పరంగా పరీక్షలు నిర్వహించడం, వారికి అవసరమైన పోషకాహారం అందించడం, పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే వైద్య పరీక్షలు, ఎన్.సి.డి.సి.డి సర్వే లో దీర్ఘకాలికంగా వ్యాధిలో ఉన్న వారిని గుర్తించడం, ప్రాథమిక హెల్త్ కమ్యూనిటీ సెంటర్లుకు మంజూరైన నిధులను మౌలిక సదుపాయాలు కొరకు వినియోగించడం, దోమలు వలన వచ్చే అంటు వ్యాధులు, బర్డ్ ఫ్లూ వంటి వ్యాధులు పట్ల అప్రమత్తతగా ఉండడం, తదితర అంశాలు, ఆయా శాఖల లక్ష్యాలు, లోటుపాట్లుపై సుదీర్ఘంగా సమీక్షించారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



ప్రభాతవార్త కొయ్యలగూడెం ఫిబ్రవరి 19:అక్రమంగా తరలిస్తున్న ములకల కర్ర (వెదురు) )కలపను తరలిస్తున్న మోటార్ వెహికల్స్ ను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా కన్నాపురం సెక్షన్ ఆఫీసర్ బి. దినేష్ మాట్లాడుతూ పులి రామన్నగూడెం ఫారెస్ట్ బీట్ ప్రదేశంలో నుండి దొంగతనంగా బేరన్ పొగాకు అవసరమైన వెదురు కలప తరలిస్తున్నారు .అన్న సమాచారం మేరకు సిబ్బందితో వెళ్ళగా మోటర్ వెహికల్స్ పై తరలిస్తున్నకలప మరియు.బైక్ ను కార్యాలయానికి తరలించాము అని. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేసామన్నారు. .ఈ తనిఖీలో ఆర్.నవాతేజ ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరంను భారీ మెజార్టీతో గెలిపించండి
### - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి

తణుకు, ఫిబ్రవరి 19 ( ప్రభాత వార్త): పేరాబత్తుల రాజశేఖరం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవార స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ అండ్ కాలేజీ యాజమాన్యం మరియు ఆయా సంస్థలలో పనిచేసే టీచర్స్ లతో ఆయన సమావేశం అయ్యారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ 8 నెలల కూటమి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయిపోయినటువంటి వివిధ వ్యవస్థలన్నీ కూడా గాడిలో పెట్టి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ముఖ్యంగా రాజధాని పనులు మరల పున: ప్రారంభించే విధంగా ఇప్పటికే దాదాపు 45 వేల కోట్లు తో టెండర్లు పూర్తిచేసి ఎలక్షన్ కోడ్ అయిన తర్వాత వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని దానిని తమ ప్రభుత్వం 2027 నాటికి పూర్తిచేస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ సాయంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో వ్యవస్థల్ని కూడా ఒక క్రమబద్ధంలో పెట్టడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పదవి చేపట్టిన తర్వాత కొత్తగా స్కూల్ మరియు కాలేజీ వ్యవస్థల్లో ఉన్నటువంటి ఇబ్బందులను అధిగమించే విధంగా మీరు ఏదైతే కోరుకుంటున్నారో దానికి అనుగుణంగా వాటిని అమలు చేసే విధంగా ఈ కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపిస్తే మన సమస్యల పరిష్కారానికి అండగా ఉంటారని మండలి లో మాట్లాడే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గంలో ఉన్న ప్రైవేటు స్కూల్, కాలేజీ సంస్థల డైరెక్టర్లు, మరియు ఆయా కాలేజీ సంస్థలలో పనిచేసే గ్రాడ్యుట్స్ పాల్గొన్నారు.

## గ్రూప్ 2 నోటిఫికేషన్ లో రూస్టర్ సిస్టం సమస్య ని నివృత్తి చేయాలి

ఏలూరు టౌన్, ఫిబ్రవరి 19,ప్రభాత వార్త :ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గతం గ్రూప్ 2నోటిఫికేషన్ No.11/2023, తేదీన 07/12/2023 - గ్రూప్ -1 సర్వీసెస్ తో ఈ నెల 23/2/2025 న ప్రధాన పరీక్ష జరగవలిసి ఉండగా, రూస్టర్ సిస్టమ్ లో ఉన్న తప్పులను గ్రహించి అభ్యర్థులు గందర గోళంకు గురవుతున్నారు అని తెలియచేశారు. నిన్న (18/2/2025) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లో హైకోర్టు జడ్జి . సుబ్బారెడ్డి తీర్పును 20/2/2025 కు రిజర్వ్ చేయడం జరిగింది. ప్రభుత్వం నుంచి గానీ, ఏపీపీఎస్సీ నుంచి గాని ఎటువంటి స్పష్టమైన సమాచారం లేనందున, అభ్యర్థులు సన్నద్ధతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే 'రాష్ట్ర వ్యాప్తంగా పలువురు విద్యార్థులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కావున అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు ఏ పి పి ఎస్సీ ని రూస్టర్ సమస్య ను నివృత్తి చేసి ప్రధాన పరీక్షను జరిపించవలసిందిగా అభ్యర్థులు తెలియచేసారు.

## ఏలూరు నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక దృష్టి -బడేటి చంటి

ఏలూరు టౌన్, ఫిబ్రవరి 18,ప్రభాత వార్త :అధికారం చేపట్టిన అనతికాలంలోనే రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు నియోజకవర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే బడేటి చంటి స్పెషల్ ఫోకస్ పెట్టారు. పాతుకుపోయిన సమస్యలకు చెల్లుచీటి ఇచ్చేందుకు మెరుగైన పాలనతో కృషిచేస్తున్నారు. ఇదేక్రమంలో మంగళవారం కూడా ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చాన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలకు సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇదేసందర్భంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఎమ్మెల్యే బడేటి చంటిని మర్యాదపూర్వకంగా కలిసి తన కుమారుడు వెంకట్ వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. వివాహ మహోత్సవానికి తప్పకుండా రావాలని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గతానికి భిన్నంగా అధికారం చేపట్టిన అనతికాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. దీంతో ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం మరింత పెరిగాయన్నారు. అందుకే ప్రజలే కూటమి ప్రభుత్వానికి ప్రజా ప్రభుత్వమనే బిరుదును ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, నెరుసు గంగరాజు, నాయుడు సోము, చిరంజీవి, త్రిపర్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపించండి



కైకలూరు ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) :ఈనెల 27వ తేదీన జరుగుతున్నటువంటి ఎమ్మెల్సీ ఎన్నికలలో కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్డీఏ అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండలంలోని ఆటపాక గ్రామంలో ఉన్నటువంటి ఓటర్లను వారి ఇళ్ళ వద్దకు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఎన్డీఏ నాయకులతో కలిసి వారిని ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ అభ్యర్థిని బలపరచి, వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వారిని గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని కావున కూటమి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పి జే ఎస్ మాల్యాద్రి, మండల అధ్యక్షులు పెనుమత్స త్రినాధ రాజు, ఎండి జానీ, బొల్లా శ్యామల రాజ్ గౌడ్, తోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఎలుకల నివారణను జయప్రదం చేయండి
### మండల వ్యవసాయ అధికారిని సంధ్య

ఉండి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న సామూహిక ఎలుకుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉండి మండల వ్యవసాయాధికారిని బి సంధ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో రైతులందరూ విధిగా పాల్గొనాలని ఆమె సూచించారు, దీనిలో భాగంగా ఈనెల 20వ తేదీన రైతులందరూ తమ తమ వ్యవసాయ క్షేత్రాల వద్ద గాని, పొలం గొట్ల పైన గాని, రోడ్లు పక్కన గాని ఉన్న ఎలుకల బొరియలను మూసివేయాలని చెప్పారు. 22వ తేదీ నాటికి ఆ బొరియలు తిరిగి తెరుచుకుంటే అక్కడ ఎలుక ఉన్నట్లుగా గుర్తించి ఆ బొరియాలో ఎలుకల మందును ఉంచాలని సంధ్య కోరారు. తద్వారా వరి సాగులో ఎలుకల ను పూర్తిగా నిర్మూలించవచ్చని ఆమె వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా అందించనున్న బ్రోమోడ్రిన్ మందును చిన్న చిన్న పొట్లాలుగా విభజించి ఎలుకల రంధ్రాలలో ఉంచాల్సి ఉందని ఆమె కోరారు.

## ఈనెల 21వ తేదీలోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలి..

ఏలూరు, ఫిబ్రవరి, 19:ప్రభాతవార్త తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 21వ తేదీలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకు 16 వేల ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారని, మిగిలిన వాటిని ఈనెల 21వ తేదీలోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా ఓటరు స్లిప్పుల పంపిణీ జరగాలన్నారు.

## బాలల వికాసానికి కృషి చేయాలి



టి నర్సాపురం, ఫిబ్రవరి-19, ప్రభాతవార్త: బాలల వికాసానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంఈఓ రామ్మూర్తి అన్నారు .బుధవారం ఆయన టీ నర్సాపురం జడ్పీ హైస్కూల్ లో జరిగిన జ్ఞాన జ్యోతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం అంగన్వాడీ కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని అంగన్వాడీలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మాధవి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు కృష్ణారావు సుబ్బారావు రామాంజి బాబు, అంగన్వాడీ సూపర్వైజర్లు ఉషారాణి లక్ష్మి తదితరులతో పాటు పలువురుకార్యకర్తలు పాల్గొన్నారు

## తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలి



భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నాయని, మన తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, తెలుగు భాషా ఒన్నత్యంపై బాల బాలికల్లో తెలియజెప్పెలా చేస్తున్న ఈ కార్యక్రమాలు ఒక స్ఫూర్తిదాయకమని తెలుగు పండితులు, రచయిత కలిగొట్ల గోపాలశర్మ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, తెలుగు భాషాభివృద్ధి సంఘం అధ్వర్యంలో వీరమ్మ పార్క్ తెలుగు తల్లి విగ్రహం వద్ద ప్రపంచ మాతృ భాషా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. గోపాల శర్మ మాట్లాడుతూ తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని అన్నారు. తెలుగు భాషాభివృద్ధి సంఘం సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, బొక్కా వాసు మాట్లాడుతూ మన తెలుగు భాషను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, తెలుగు భాష ప్రాచీన భాష అని వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మూడు రోజులపాటు వేడుకలను నిర్వహిస్తున్నామని, వివిధ పాఠశాలలో విద్యార్థులకు పోటీలను నిర్వహించి 21న ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ముందుగా మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటను ముక్త కంఠంతో పాడరు.

## నూటికి నూరు శాతం మార్చినటికి ఇంటి పన్నులు వసూలు చేయాలి..



లింగపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : పంచాయితీ విస్తరణ అధికారి రత్నకుమార్ కార్యదర్శులకు తెలిపారు.. లింగపాలెం మండలంలోని పంచాయితీ విస్తరణ అధికారి కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పంచాయతీ విస్తరణ అధికారి రత్న కుమార్ మాట్లాడుతూ కార్యదర్శులు నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని చెయ్యని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు డంపింగ్ యార్డుల్లో చెత్తను సేకరించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సంపదను తయారు చేసి ఆ గ్రామ రైతులకు ఎరువుగా కనీస ధరకు ఇవ్వాలని ఆయన తెలిపారు

## సంతాన గోపాలస్వామి కళ్యాణం .

అత్తిలి - ఫిబ్రవరి 19 ( ప్రభాత వార్త ): అత్తిలి నుండి నుండి వెళ్లే రోడ్డు లో గల సంతాన గోపాలస్వామి వారి ఆలయంలో ఈ నెల 24 న స్వామివారి కళ్యాణం జరుగుతుందని వంశపరంపర్య ధర్మ కర్త లింగంపల్లి పాండురంగారావు తెలిపారు. యడ్లపల్లి అయ్యప్ప స్వామి దంపతులచే ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్, సూర్య తేజా ఆధ్వర్యంలో కళ్యాణం జరుగుతుందని తెలిపారు .కళ్యాణం అనంతరం అన్న సమారాధన , లలితా,విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు .

## పరీక్షా కేంద్రాలు తనిఖీ .

అత్తిలి - ఫిబ్రవరి 19 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం లో మార్చి నెలలో జరిగే 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే కేంద్రాలను అత్తిలి ఎంపిడిఓ పి. శ్యామ్యూల్ తనిఖీ చేసారు .అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల , బాలికోన్నత పాఠశాల ,బల్లిపాడు , ఆరవల్లి , కొమ్మర ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసారు. పాఠశాలల్లో గల మంచినీటి వసతి, మరుగుదొడ్లు , విద్యుత్ సదుపాయం , ఫర్నిచర్ తదితర సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలల్లో గల సదుపాయాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి



పోడూరు, ఫిబ్రవరి 19,ప్రభాత వార్త: పోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి మొదటి సైకిల్ శిక్షణ కార్యక్రమంలో బుధవారం శిక్షణ డైరెక్టర్ జి.వి.సూర్యనారాయణ సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణను సద్వినియోగం చేసుకుని అంగన్వాడీలలో ఎన్రోల్మెంట్ పెంచడానికి కృషి చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ లు కొల్లాబత్తుల సూర్య కుమార్, వై.వెంకన్న, నరసింహ శాస్త్రి, గుబ్బల హేమ తులసి, కె.మోహన రాణి లు వివిధ అంశాలపై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం లో యస్.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ‘సంతాన ప్రాప్తిరస్తు’ నుంచి క్యారెక్టర్ పోస్టర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా “సంతాన ప్రాప్తిరస్తు”. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై




మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా “ఏబీసీడీ” సినిమా, రాజ్ తరుణ్‌తో “అహ నా పెళ్లంట” అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా తెరకెక్కు తోంది. “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా నుంచి అభినవ్ గోమటం నటించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సుబ్బు క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. పాన్ ఇండియా మాట్రిమోని ప్రొఫైల్స్ ఉన్న ఫ్రస్టేటెడ్ అన్ మారీడ్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుబ్బు పాత్రలో అభినవ్ గోమటం ప్రేక్షకుల్ని నవ్వించబోతు న్నారు. సుబ్బు ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో కామెడీ పండించిందో థియేటర్స్‌లో చూడాల్సిందే. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా “సంతాన ప్రాప్తిరస్తు” సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమోళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు. టెక్నికల్ టీమ్: డైరెక్టర్: సంజీవ్ రెడ్డి, ప్రొడ్యూసర్స్: మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి స్టోరీ, స్క్రీన్ ప్లే: సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి మ్యూజిక్ డైరెక్టర్: సునీల్ కశ్యప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మహి రెడ్డి పండుగుల, డైలాగ్స్: కల్యాణ్ రాఘవ్ కొరియోగ్రాఫర్: లక్ష్మణ్ కాళహస్తి, కాస్ట్యూమ్ డిజైనర్స్ అశ్వత్ భైరి, కె ప్రతిభరెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ, పబ్లిసిటీ డిజైన్: మాయాబజార్ డిజిటల్: హౌస్ ఫుల్ డిజిటల్ పీఆర్ ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).

# ‘మజాకా’ ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీ

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా ‘మజాకా’కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మథుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూ వర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ సినిమా చేయడానికి మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

ప్రసన్న ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్ టైనింగ్‌గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషెంట్‌గా వుంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్‌కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది. నరేషన్ చాలా నచ్చింది. త్రూ అవుట్ నవ్వుతూనే వున్నాను.

**సినిమాలో మీకు మెమరబుల్ మూమెంట్ అంటే?**

సెకండ్ హాఫ్ లో నాకు రావు రమేష్ గారికి ఓ సింగిల్ టేక్ సీన్ వుంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లాడుతూ, చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్‌లో అలాంటి సీన్ చూడాలేదు అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్‌లో అందరూ ఎనర్జిటిక్ గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్‌లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్ కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది.

**త్రినాథ్ రావు సినిమాలు ఎంటర్టైనింగ్‌గా వుంటాయి. ఈ సినిమా ఎలా వుండబోతోంది?**

ఫుల్ ఎంటర్ టైనింగ్‌గా వుండబోతోంది. లాట్స్ ఆఫ్ కామెడీ. హై ఆన్ ఎమోషన్. సాంగ్స్ చాలా గ్రాండియర్‌గా వుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. చాలా పాజిటివ్ వైబ్స్ వున్నాయి. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేశారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో యంగ్ కాలేజ్ గర్ల్‌గా కనిపిస్తా. బాల్యంలో ఎమోషనల్ కాన్ ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది? సందీప్ క్యారెక్టర్‌తో తన రిలేషన్ షిప్?.. ఇలా చాలా ఇంట్రస్టింగ్‌గా వుంటుంది. నా క్యారెక్టర్‌ని కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తా. ఆడియన్స్‌కి నచ్చుతుందనే నమ్మకం వుంది.

**అన్షుతో యాక్ట్‌చేయడం ఎలా అనిపించింది?**

తను చాలా పాజిటివ్ పర్సన్. చాలా హార్డ్ వర్కింగ్. తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. తన కం బ్యాక్ గురించి నేనూ ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాను.

**సాంగ్స్ షూటింగ్స్ ఎలా జరిగాయి?**

సాంగ్స్‌ని చాలా ఎంజాయ్ చేశాను. సాంగ్స్ అద్భుతంగా వచ్చాయి. పాటలన్నీటికీ మంచి రెస్పాన్స్ వచ్చింది. రావులమ్మ పాట రాబోతోంది. ఆ పాట కూడా చాలా బావొచ్చింది.

**డైరెక్టర్ త్రినాధ్ రావుగురించి?**

ఆయన చాలా జోవియల్ పర్సన్. చాలా ఎనర్జిటిక్‌గా వుంటారు. అందరినీ అదే ఎనర్జీతో ఉంచుతారు. టీం అంతా చాలా పాజిటివ్‌గా వుంటారు. ప్రతిరోజు ఒక పండగలా వుంటుంది.




# ‘దీక్ష’ రిలీజ్‌కు రెడీ

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష, ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం“దీక్ష”. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంషూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అయింది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్ ను ఇతి



వృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగావచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రంఅవుతుంది. లవ్ యాక్షన్‌తో పాటు మైథలాజికల్‌ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. హీరోశ్రీహరిని గుర్తుచేసేలా కిరణ్ నటన ఉంటుంది. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు.

# నా సరదా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు: ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్

ఇటీవల “డ్రాగన్” సినిమా ఈవెంట్‌లో తాను తెలుగు హీరోయిన్స్ గురించి సరదాగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేస్తున్నారని అన్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. తాను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేశానని, 12, 13 మంది తెలుగు హీరోయిన్స్‌తో పనిచేశానని ఆయన అన్నారు. ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్ది మంది నిర్మాతల్లో తానూ ఒకరని, హీరోయిన్స్‌తో పాటు చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎస్ కేఎన్ తెలిపారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ, డ్రాగన్ సినిమా ఈవెంట్‌లో తెలుగు అమ్మాయిల గురించి నేను జోక్ చేస్తూ మాట్లాడిన మాటలను స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. తెలుగు అమ్మాయిలతో నేను పనిచేయను, తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వొద్దు, తెలుగు అమ్మాయిలతో ఇబ్బందులు అని నేను అన్నట్లు హెడ్డింగ్స్ పెట్టి కొన్ని వెబ్ సైట్స్, యూట్యూబ్ ఛానెల్స్ తప్పుగా ప్రచారం చేస్తున్నాయి. నేను ఇప్పటిదాకా 8, 9 మంది తెలుగు అమ్మాయిలను (రశ్మి, ఆనంది ఈ రోజుల్లో, మానస రొమాన్స్, ప్రియాంక జవాల్కర్ టాక్సీవాలా, హారిక (సంతోష్ శోభన్ అప్ కమింగ్ మూవీ), ఐశ్వర్య (అప్ కమింగ్ మూవీ), కుషిత(3 రోజెస్) హీరోయిన్స్‌గా పరిచయం చేశాను, ఇషా రెబ్బా, ప్రియా వడ్లమాని, ఇనయా వంటి 12, 13 మంది




తెలుగు హీరోయిన్స్‌తో పని చేశాను. నేను వర్క్ చేసిన వారిలో 80 పర్సెంట్ తెలుగు అమ్మాయిలే. ఇటీవల కాలంలో ఇంతమంది తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేసిన అతి కొద్ది మంది నిర్మాతల్లో నేనూ ఒకరిని. హీరోయిన్స్‌గానే కాదు డైరెక్షన్, రైటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఆర్ట్ డైరెక్టర్..ఇలా చిత్ర పరిశ్రమలోని అన్ని క్రాఫ్టుల్లో 25 మంది తెలుగు అమ్మాయిలను పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. త్వరలోనే ఆ టార్గెట్ రీచ్ అవుతాను. నేను నిర్మించే చిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను. నేను ఇప్పుడు చేస్తున్న మూడు సినిమాల్లో తెలుగు అమ్మాయిలే హీరోయిన్స్‌గా నటిస్తు న్నారు. అలాగే ఆర్ట్ డైరెక్టర్, ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్, రైటర్‌గా కూడా తెలుగు అమ్మాయిలనే తీసుకున్నాం. నేను నిర్మించేచిత్రాల్లో హీరోయిన్స్‌గా ఫస్ట్ ప్రాధాన్యత తెలుగు అమ్మాయిలకే ఇస్తాను అన్నారు.




# ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ మూవీ సెన్సార్ పూర్తి

పీపుల్స్ స్టార్‌సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకాహ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్, సాంగ్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడియోస్‌ల కొలాబరేషన్‌లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్,అన్షు కీలక పాత్రల్లో నటించారు. తాజాగా మజాకా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్ వుంది, హెల్తీ కామెడీ, ఎంటర్టైన్మెంట్ చాలా బావుందని సెన్సార్ సభ్యులు మూవీటీమ్‌కి వారి రెస్పాన్స్‌ని తెలియజేశారు. మేకర్స్ ఈసినిమా నుంచి పగిలి సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియోన్ జేమ్స్ ఈపాటని మాస్‌డ్యాన్స్ నంబర్‌గా కంపోజ్‌చేశారు. మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పవర్ ఫుల్ వోకల్స్ పాడిన ఈ సాంగ్‌కు కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ అందించిన లిరిక్స్ మాస్‌ని మరింత ఎలివేట్ చేశాయి. ఈ సాంగ్‌లో సందీప్ కిషన్ ఎనర్జిటిక్ మాస్‌డ్యాన్స్ మూమెంట్స్ అదిరిపోయాయి. సందీప్ కిషన్, రీతువర్మ కెమిస్ట్రీ అద్భుతంగా వుంది. మ్యాసీవ్ అండ్ వైబ్రెంట్ సెట్స్‌లో చిత్రీకరించిన ఈసాంగ్‌లో విజువల్స్ కలర్ ఫుల్‌గా వున్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ గ్రేస్ ఫుల్‌గా వుంది. ఈ పాట థియేటర్స్‌లో మాస్‌ని మెస్మరైజ్ చేయడంఖాయం. ఇప్పటికే రిలీజైన మజాకాటీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించి సినిమాపై అంచనాలని పెంచింది. ఫస్ట్ సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్, సెకండ్ సింగిల్ బేబీ మాచార్ట్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. త్రినాధరావు నక్కినతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈచిత్రానికి నిజార్ షఫీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్ వహిస్తుండగా, పృధ్వీ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు.



# ‘బాపు’ ప్రిరిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగంసుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీడ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, చందూ మొండేటి, బుచ్చిబాబు సాన, హీరో సత్యదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాపు మూవీ టీంకి థాంక్‌యూ. బాపు ట్రైలర్ చూశాను. ట్రైలర్ చివర్లో ఓడోర్ దగ్గర ఫ్యామిలీ అంతా చూస్తూ వుంటుంది. అసలు ఏం చూస్తున్నారనే క్యూరియాసిటీ కలిగింది. ట్రైలర్ చాలా బాగా కట్ చేశారు. ఇది చాలా మంచి సినిమా అవుతుందనే నమ్మకం వుంది. సినిమా టాక్ బావుంటే మన తెలుగు ఆడియన్స్ సెకండ్ డే నుంచి హౌస్ ఫుల్ చేస్తారు. ఈ సినిమాకి అన్నీ గుడ్ వైబ్స్ వున్నాయి. మ్యూజిక్, స్టార్‌కాస్ట్ అంతా ఇంప్రెసివ్‌గా వుంది. మణి స్క్రీన్ మీద ఇంటెన్స్‌గా ఉంటాడు. బ్రహ్మాజీ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకి ఎంత నాలెడ్జ్ వుంది అసలు (నవ్వుతూ). టీం అందరికీ ఆల్ ది బెస్ట్. ఫిబ్రవరి 21న థియేటర్స్‌లో కలుద్దాం అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా హిట్ అవుతుందని చెప్పడానికి రెండు, మూడు రీజన్స్ వున్నాయి. ముప్ఫై యేళ్ళుగా ఎవరికీ కనిపించకుండా దాచుకున్న బ్రహ్మాజీ అన్న తెల్ల జుట్టు ఈ సినిమాలో కనిపించింది (నవ్వుతూ). కచ్చితంగా ఈ సినిమా ఆడుతుంది. అంత నేచురల్‌గా చేశారు. బ్రహ్మాజీ అన్న తన భుజంపై వేసుకొని ప్రమోట్ చేశారు. ట్రైలర్‌లో రా ఎమోషన్ కనిపిస్తోంది. టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, చిన్న సినిమా పెద్ద సినిమా అని వుండదు. మంచి సినిమా ఏదైనా పెద్ద సినిమానే. బాపు ట్రైలర్ చూస్తే చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఫిబ్రవరి 21 కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, బాపు సినిమా ట్రైలర్ చూశాను. చాలా బావుంది. ట్రైలర్ డైరెక్టర్ హీరోలా కనిపించారు. దయ చాలా బాగా తీశారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. థాంక్ యూ అన్నారు. యాక్టర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ, మా ముఖ్య అతిథులందరికీ థాంక్ యూ. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ గారు నాకు డబ్బులు ఇవ్వలేదు. ఆడియన్స్ టికెట్స్ కొని కలెక్షన్స్ వస్తే అందులో నుంచి ఇస్తానని చెప్పారు. ప్లీజ్ అందరూ థియేటర్స్‌కి వెళ్లి మా రెమ్యునరేషన్ వచ్చేలా చేయండి(నవ్వుతూ). ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. ఈ సినిమా క్రెడిట్ మా డైరెక్టర్‌కి దక్కుతుంది. మా టీం అందరికీ థాంక్ యూ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధ్రువన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బాపు అద్భుతమైన కథ. ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వడానికి నన్ను ఎంచుకున్న డైరెక్టర్ దయకి థాంక్ యూ. లిరిక్ రైటర్స్‌కి థాంక్ యూ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. సినిమాని చూసి ఆడియన్స్ గొప్ప అనుభూతిని పొందుతారు అన్నారు.




మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ, బాపు సినిమాకి పనిచేసిన అందరికీ థాంక్ యూ. ధ్రువన్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. బాపు సినిమా పెద్ద హిట్ కావాలని, అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. నిర్మాత భాను ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, కిస్మత్ తర్వాత ఇది నా రెండో సినిమా. దయ ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇంత అద్భుతమైన సినీ ప్రముఖులతో ఈ వేదిక పంచుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఇదొక గౌరవంగా భావిస్తున్నాను. నాగ్ అశ్విన్ మహానటి చూసి మెస్మరైజ్ అయ్యాను. బ్రహ్మాజీ థాంక్ యూ. అందరికీ పేరు పేరునా ధన్య వాదాలు అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నాగ్ అశ్విన్‌కి, చందుకి, బుచ్చిబాబుకి సత్య దేవ్‌కి థాంక్ యూ. మా నిర్మాతలకు థాంక్ యూ. నా కథని నమ్మి నిర్మించారు. మా టీం అందరికీ పేరు పేరున థాంక్ యూ అన్నారు.

# ‘దిల్ రూబా’ ‘హే జింగిలి..’ సాంగ్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా “దిల్ రూబా”. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. “దిల్ రూబా”చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖమ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణసంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. “దిల్ రూబా”సినిమా మార్చి14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హైదరాబాద్ రామా నాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్ లో “దిల్ రూబా” సెకండ్ సింగిల్ హే జింగిలి.. రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ, మా “దిల్ రూబా” సినిమా సెకండ్ సింగిల్ హే జింగిలి.. రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సినిమాను అందరికీ నచ్చేలా చేసిన మా టీమ్‌కు థ్యాంక్స్. నేను ప్రొడ్యూసర్ డిస్ట్రిబ్యూటర్ కాబట్టి సారెగమా వాళ్లు మాతో టైఅప్ అయ్యారు. మాది పాన్ ఇండియా రిలీజ్ మూవీ కాకపోయినా పాన్ ఇండియా ప్రొడక్షన్‌తో కలిసి సినిమా చేశాం. మార్చి 14న మీ ముందుకు రిలీజ్‌కు వస్తున్నాం అన్నారు. డైరెక్టర్ విశ్వ కరుణ్ మాట్లాడుతూ, హే జింగిలి పాటను మీరంతా ఎంజాయ్ చేశారని నమ్ముతున్నాం. ఈ పాటలో కిరణ్, రుక్సర్ పెయిర్ చాలా బాగుంది. ఫస్ట్ టైమ్ లవ్‌లో పడిన అబ్బాయి కింగ్ లా ఫీలవుతాడు. ఆ లవ్ ఫెయిలై సెకండ్ టైమ్ లవ్‌లో పడినప్పుడు అతనిలో ఒక భయం మొదలవుతుంది. ఇలాంటి ఒక ఎక్స్ ప్రెషన్ చెప్పగానే భాస్కరభట్ల సూపర్బ్ లిరిక్స్ ఇచ్చారు. సామ్ సీఎస్ సూపర్ హిట్ ట్యూన్ ఇచ్చారు. గంటలో ఈ పాట రెడీ అయ్యింది. దిల్ రూబాలో హే జింగిలి సాంగ్‌కు మంచి పేరొస్తుంది. మీరంతా మా మూవీకి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ, “దిల్ రూబా” మూవీ ప్యూర్ లవ్ ఎమోషన్, ఫీలింగ్‌తో ఉంటుంది. నా క్యారెక్టర్ ద్వారా ఫుల్ లవ్ అండ్ ఎమోషన్ చూపించాను. మా మూవీ రిలీజ్ కొంచెం ఆలస్యమైంది. రంగుల పండుగ హోలీ సందర్భంగా ఈ కలర్ ఫుల్ లవ్ స్టోరీతో మార్చి 14న రిలీజ్‌కు వస్తున్నాం. ఈ మూవీలో నా క్యారెక్టర్‌కు ప్రాధాన్యత ఉంటుంది. నా క్యారెక్టర్ ద్వారా మంచి ఎమోషన్ చూపించే అవకాశం దక్కింది. నాకు, కిరణ్‌కు మధ్య వచ్చే సీన్స్ ఆకట్టుకుంటాయి. మీరంతా థియేటర్‌లో మూవీ చూసి ఇచ్చే రెస్పాన్స్ కోసం వేచి చూస్తున్నా. మీతో కలిసి మా టీమ్ అంతా మూవీ చూడాలనుకుంటున్నాను. నాతో వస్తావా అని హే జింగిలి పాటలో ఒక లైన్ ఉంది. అలా మీరంతా మార్చి 14న థియేటర్స్‌లోకి “దిల్ రూబా” చూసేందుకు మాతో వస్తారా. మా టీమ్ అంతా వెయిట్ చేస్తున్నాం అన్నారు.



# సాహసానికి గిన్నిస్ రికార్డు



ఫొటోషూట్ అంటే పెద్ద పెద్ద లైట్ల మధ్య చిరునవ్వుతో వయ్యారంగా మోడల్స్ అడుగులు గుర్తొస్తుంది. కానీ ప్రముఖ మోడల్ పియారా ఆంటోస్కీ సముద్రంలోపల చేసిన మోట్ చూస్తే గగుర్పాటుకు గరవడం కాయం ఇది గిన్నిస్ కార్డులోనూ నమోదైంది ఫ్లోరిడాలోని అట్లాంటిక్ సముద్రంలో 161.38 అడుగులు (సుమారు 50 మీటర్లు) లోతు ప్రాంతమది. 1857లో స్వాప్ యార్డు లాగుతున్న డ్రేడ్జర్ మునిగిన ప్రాంతం కూడా అదే అక్కడికెళ్లాలంటే ఓ సాహసమే ఇంత లోతులో ఊపిరి తీసుకోవడమూ కష్టమే. అటువంటి చోట ఆ నీటి అడుగున శ్వేతవర్ణం గౌనులో సియారా ఫొటోషూట్ కు ఫోజు లిచ్చింది. ఈ షూట్ ప్రపంచరికార్డు సృష్టించింది. సవాళ్లతో కూడిన సాహసమే ఈ రికార్డు. దీనికోసం ఎంతో శిక్షణ తీసుకున్న నెలల తరబడి సాధన చేసి సముద్రపులోతుల్లో డ్రైవ్‌కు కావాల్సిన నైపుణ్యాలను పెంచుకున్నా పావుగంటలో దీన్ని ముగించాలనే నియమం పెట్టుకున్నాం. అయితే లోతైన డైవ్‌కు సాంకేతిక అంశాలు చాలా ముడిపడి ఉంటాయి. మా భద్రత కోసం ఆక్సిజన్ ట్యాంకులు, పైకి వచ్చే ప్రతిసారి ఒత్తిడికి లోనుకాకుండా ఉండడానికి ఆక్సిజన్, నైట్రోజన్, హీలియంల మిశ్రమాన్ని నింపిన ప్రత్యేక ట్యాంకులు వినియోగించబడతాయి. షూట్



సమయం తక్కువే అయినా దీనికి సిద్ధం కావడానికి పడిన కష్టం చాలా ఎక్కువ నీటి అడుగున కావడంతో చూపు నిలకడ ఉండదు. అలాగే రెండునిమిషాల్లో ట్యాంకు నుంచి గాలి పీల్చుకున్న ప్రతిసారీ డీలాపడుతున్నాం. వీటన్నిం టికన్నా టైగన్ పార్క్‌లతో ఇబ్బంది ఎదురవు తోంది. చివరలో హైనింగ్‌కాటుకు అవసరమైన చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు 'సామాన్యుల జీవితంలో ఎదురయ్యే సంఘటనలతో వీడియోలు తీస్తా, చివర్లో హాస్యం తెప్పించే ట్విస్ట్' పెడతా పాపులర్ పాటలు, బయట ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకుంటూ పార్ట్స్ చేస్తా. మీకంటూ ఒక ప్రత్యేకత ఉంటే ఒరిజినల్ కంటెంట్ సృష్టించండి. ట్రెండ్స్ ఫాలో అవుతూ, నిరంతరం వీడియోలు అప్లోడ్ చేస్తే విజయం సాధించవచ్చు అంటూ తన అనుభవాల్ని చెబుతుంది. ప్రియాల్. వీటన్నింటినీ అధిగమించి చివరకు హైనింగ్ గిన్నిస్ రికార్డులో తన షూట్‌ను చేర్చగలిగాడు. నా స్నేహితుడు పారాగ్లైడర్ కావడంతో త్వరలో పైనుంచి వేలాడుతూ ఫొటోషూట్‌లో పాల్గొనాలనుకుంటున్నా అంటోంది సాహసాల మోడల్.

# యుఎస్‌లో భారత్ తొలి మహిళా సిఇఒ

అపారమైన మేధస్సు. విదేశాల్లోని ప్రవాస భారతీయులను అందలమెక్కిస్తున్నాయి. తమ ప్రతిభ, పనితో అక్కడి సంస్థల్లో ఉన్నత పదవులు దక్కించుకుంటున్నారు. ఇతర నారీమణులు. తాజాగా ఈ జాబితాలో చేరిపోయారు **గుంజన్ కేడియా,** అమెరికా లోనే అతి పెద్ద బ్యాంకుల్లో ఒకటైన "Baacorp" బ్యాంకు సీఈవోగా తాజాగా నియమితురాలయ్యారామె. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా గుర్తింపు తెచ్చు కున్నారు గుంజన్. ప్రస్తుతం ఈ బ్యాంకు అధ్యక్షురాలుగా కొనసాగుతున్న ఆమె.. ఏప్రిల్‌లో కొత్త సీఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో అమెకున్న మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవమే నేడు ఆమెకు ఈ అత్యున్నత పదవి కట్టబెట్టింది. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఈ సంస్థను సమర్థంగా నడిపించడమే తన ధ్యేయమంటోన్న ఈ మహిళా ఆర్థికవేత్త గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు మీకోసం..!

**నాయకురాలిగా నడిపించి..!** "Bancorp" బ్యాంకు.. అమెరికా లోనే ఏడో అతి పెద్ద బ్యాంకుగా పేరుగాంచింది. 2016లో వైస్ చైర్మన్ గా ఈ సంస్థలో చేరిన గుంజన్.. తన ప్రతిభ, పనితనంతో ఒక్కో మెట్టు ఎక్కుతూ మేలో అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. ఏడాది కూడా గడవకముందే ఈ సంస్థ సీఈవోగా నియమితురాలవడం.. ఆమె నాయకత్వ పటిమకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. గతంలో PWC, Mckinsey& Company' Statge Street" వంటి బహుళజాతి సంస్థల్లో ఉన్నత హోదాల్లో విధులు నిర్వర్తించిన గుంజన్.. ఈ ఏడాది ఏప్రిల్ "Bancory" బ్యాంకు సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్ర లిఖించనున్నారు. 'బాన్‌కార్ప్ చరిత్రలోనే ఇది సువర్ణాధ్యాయం. ఇన్నాళ్లూ గుంజన్ వివిధ హోదాల్లో పనిచేస్తున్న సంస్థను ముందుకు నడిపించిన, ఆమె దూరదృష్టి, ముందుచూపుతో చేసే ఆలోచనలు, అదీ మించి మూడు దశాబ్దాలకు పైగా ఆమెకున్న అనుభవం.. ఇవన్నీ బ్యాంకు అభ్యున్నతికి బాటలు వేస్తాయని ఆశిస్తున్నాం. ప్రస్తుతం సీఈవోగా ఉన్న అండీ ఏప్రిల్ 15న పదవీ విరమణ చేయనున్నారు. ఆపై ఆయన స్థానంలో గుంజన్ బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో ఆమె సాధించిన విజయాల్ని కొనసాగిస్తూనే.. రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలుకల్పిస్తూ.. సంస్థను లాభాల బాట పట్టిస్తారని మేము విశ్వసిస్తున్నాం. అంటూ కాబోయే కొత్త సిఈఒ బాధ్యతల్ని గుర్తుచేశారు బ్యాంకు ఉన్నతాధికారులు. మరింత సమర్థంగా! ప్రస్తుతం టామీకార్న్ బ్యాంకు అధ్యక్షుడగానే కాదు ఈ సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల'లో ఉన్నారు. గుంజన్ హోదా అధ్యక్షుడిగానాలైనప్పట్నుంచి రుణాలివ్వడు, వాటి నుంచి ఆదాయం రాబట్టడు కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారామె. ఇక ఈ కొత్త హోదాలో తన బాధ్యత



మరింత పెరిగిందంటున్నారామె 'నాపై నమ్మకముంచి ఈ ప్రతిష్టాత్మక సంస్థను నడిపించే బాధ్యతల్ని అప్పగించినందుకు గర్వపడుతున్న సంస్థ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న ఆండీని ఆదర్శంగా తీసుకొని సంస్థను లాభాల బాట పట్టించేందుకు, బ్యాంకు సేవల్ని మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తా.' అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. గుంజన్. అవి కలలో నైనా అనుకోలేదు!. ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ గుంజన్ ఢిల్లీ. ఇక్కడే ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆమె. 'ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేశారు. అమెరికాలోని 'Camegie Mellone Unny"కి చెందిన టెప్పర్ స్కూల్ ఆఫ్ బిజి నుంచి ఫైనాన్స్ ఎంబీఏ చేసిన ఆమె.. ఆపై అక్కడే స్థిరపడ్డారు.

**అది కలలోనైనా అనుకోలేదు.** ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ గుంజనే ఢిల్లీ. అక్కడే విద్యా ప్రాథమికభ్యాసం పూర్తిచేసినమె ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 'ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రా ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేశారు.

అమెరికాలోని'కి చెందిన అప్పర్ స్కూల్ ఆఫ్ నుంచి ఫైనాన్స్ ఆపై ఆమె అక్కడే స్థిరపడ్డారు. అసలు అమెరికా వెళ్తారని, అక్కడే ఉద్యోగం చేస్తానని, స్థిర నివాసం ఏర్పరచుకుంటానని కలలో కూడా అనుకోలేదు. నేను ఇంజనీరింగ్ చదివేటప్పుడు మా నాన్నకు ప్రపంచ బ్యాంకులో ఉద్యోగంతోపాటు నేనూ అమెరికా వెళ్లి టెప్పర్ స్కూల్లో ఎంబీఏ సీటు సంపాదించడమే కాదు.. విషయాలు నాకు నేర్పింది. ఆధునిక నైపుణ్యాలు అలవర్చుకున్నా నెట్వర్కింగ్ పరిధిని పెంచుకున్నా ఇవన్నీ లిసేలా చేశాయి. అంటూ ఆర్థిక నిపుణులు.

**ఉద్యోగ వేట.. ... తప్పలేదు** ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరిన వాళ్లను చూసి.. వీళ్లకు ఎలాంటి కష్టాలు తెలియవని అనుకుంటారు చాలామంది. ఉద్యోగమూ సునాయాసంగా వస్తుందని భావిస్తున్నారు. కానీ తాను ర్యాంక్ అయినా.. తనకూ పలు ఉద్యోగ తిరస్కరణలు తప్పలేదంటున్నారు గుంజన్. ప్రతిష్టాత్మక యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పుచ్చుకున్నా, ర్యాంకు సాధించిన ఉద్యోగం కోసం ఎన్నో పాట్లు పడ్డాను. చదువు పూర్తికాగానే చేతిలో ఎంబీఏ సర్టిఫికెట్ ఉంది కదా.. జాబ్ కొట్టడం తేలికే అనుకున్నా. కానీ గ్రీన్ కార్డు లేకపోవడంతో కొన్ని ఉద్యోగ అవకాశాలు చేజారాయి. అయినా పట్టువదలలేదు. వరుసగా ఇంటర్వ్యూలకు హాజరయ్యే దాన్ని. నా పేరు పిలుస్తారేమోనని ఆఫీసు రిసెప్షన్‌లో గంటల తరబడి ఎదురుచూసిన ఎన్నో రోజులూ! చివరకు నా కష్టం ఫలించి.. 'ఉద్యోగం సంపాదించా' అంటూ ప్రతిభతో పాటు పట్టుదల, అంకితభావం ఉన్నప్పుడే విజయం సాధించగలమని చెప్పకనే చెబుతున్నారు గుంజన్. మూడు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో అపార నైపుణ్యాలు సొంతం చేసుకున్న గుంజన్.. అమెరికా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నారు. ఈ ఎంపికనే పలు అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్నారామె. అలాగే 'బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ జాబితా'లో అత్యంత శక్తిమంతమైన మహిళా అమెరికన్ బ్యాంకర్‌గా ఏడుసార్లు చోటుదక్కించుకున్న గుంజన్.. బ్యారన్ పత్రిక విడుదల చేసిన యూఎస్ ఫైనాన్స్ జాబితాలో వంద మంది అత్యంత ప్రభావశీలురైన మహిళల్లో ఒకరిగా స్థానం సంపాదించారు

# వేడుకలకు అందమైన ఫోన్



పెళ్లిళ్ల సీజన్... పట్టుచీర, నగలు అన్నీ సిద్ధం చేసుకుంటాం. మరి ఫోను మాటేంటి? దాన్నేం రెడీ తీసిపారేయకండి. వేడుకనుబట్టి వాటిని తీర్చిదిద్దుకోవచ్చు. తగ్గట్టుగా ఫోన్ కేసులు దొరుకుతున్నాయి. అలా వచ్చినవే ఈ వింటేజ్ ఫోన్ కేసులు, బంగారం, వెండి పూతల్లో ముత్యాలు, కుందన్లను జోడించుకుని అచ్చం నగలే అద్దినట్టు లేవూ? అన్నట్టు ఇవి మన ఇబ్బందిని తొలగిస్తాయి. అదెలాగంటే... వేడుకల్లో బాగా ముస్తాబు అవుతాం కదా నాలుగు ఫొటోలూ క్లిక్ మనిపిస్తాం. వేడుక ఇంట్లో అయితే ఏవో ఒక పనులు తప్పనిసరి. బంధువులదైనా, స్నేహితులదైనా పలకరింపులు ఎలాగూ ఉంటాయి.. వీటన్నింటి మధ్య ఇబ్బందిగా అనిపించేదేంటి... ఫోనే కదూ సంప్రదాయ దుస్తుల్లో ఉంటాం కాబట్టి, జేబు ఉండదు. చేతిలో పట్టుకుని ఉండలేం, ఎవరికో ఒకరిక ఇవ్వలేము. అందుకే గాజుల చేతికి తొడుక్కునేలా, తాళాల గుత్తిలా నడుముకు దోపుకొనేలా... అంతెందుకు, నగల మెడలో ధరించేలానూ ఈ ఫోన్‌కేసులు వస్తున్నాయి. అంటే హంగులతో మెరవడమే కాదు... వేడుకనూ ఎంజాయ్ చేస్తాయన్నమాట. భలేగున్నాయి కదూ! మరి మీరేది ఎంచుకుంటున్నారు?

# వంకాయ దమ్ బిర్యానీ

బిర్యానీ పేరు చెబితే అందరికీ నోట్లో నీళ్లూరుతాయి. ఇక దం బిర్యానీ అయితే చెప్పాల్సిన పనే లేదు. అది హోటల్ స్టయిల్లో కుదరాలంటే ఇలా చేసి చూడండి.

**కావలసినవి:** బాస్మతి బియ్యం 2 కప్పులు, పెరుగు అరకప్పు, ఉల్లిపాయలు 2, నూనె, నెయ్యి 2 చెంచాల చొప్పున, పసుపు అర చెంచా, ఉప్పు రుచికి తగినంత, నిమ్మరసం, కారం 2 స్పూన్ల చొప్పున, గరంమసాల, జీలకర్ర పొడి, షాజీరా చెంచా చొప్పున, పచ్చిమిర్చి 4, పచ్చిమిర్చి, పచ్చిమిర్చి, పచ్చిమిర్చి, పచ్చిమిర్చి తరుగు అరకప్పు చొప్పున, యాలకులు 4, లవంగాలు 6, బిర్యానీ ఆకులు 2, దాల్చినచెక్క రెండం గుళాల ముక్క పుదీనా చారెడు, కొత్తిమీర తరుగు పావుకప్పు



**తయారీ:** బియ్యాన్ని అరగంట నానబెట్టాలి. ఉల్లి, మిర్చిలను తరగలి. వంకాయలు కడిగి, పూర్తిగాతెగకుండా నాలుగు చీలికలు చేసి నీళ్లలో వేయాలి. కాడలు కత్తిరించకండి. అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో నూనె వేసి.. సన్న సెగ మీద వంకాయలను వేయించండి. వాటిని పళ్లెంలోకి తీసి.. ఉల్లి తరుగు, అది వేగాక.. పచ్చిమిర్చి, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, గరం మసాలా, పసుపు జోడించండి. రెండు నిమిషాల తర్వాత నిమ్మరసం, పెరుగు, పుదీనా, కొత్తిమీర తరుగు, వేయించిన వంకాయలు జతచేసి మగ్గనివ్వండి ఈలోగా నానబెట్టిన బియ్యంలో ఉప్పు, నెయ్యి, బిర్యానీ ఆకులు, షాజీరా, లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క వేసి ఉడికించాలి. 70 శాతం ఊడికాక స్టవ్ ఆఫ్ చేయండి. మిగిలిన నీటిని వంపేసి, వంకాయ మసాలాలో చేర్చండి. సన్న సెగ మీద ఉంచి ఆవిరి బయటకు పోకుండా మూత మీద బరువు ఉంచి ఉడికించండి. దించిన తర్వాత మూత తీయకుండా పావుగంట సేపు అలా వదిలేయండి. అంతే.. వారెవా అనిపించే ఖివంకాయ దమ్ బిర్యానీ' వేడివేడిగా తినండి.

# పెళ్లికి ప్రతిబంధకం కాదు..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**


**ప్రశ్న:** మా అమ్మాయి మానసిక సమస్యతో బాధ పడుతోంది. ఐదేళ్లుగా మందులు వాడుతున్నప్పటికి ప్రయోజనం కనిపించ లేదు. దీనివల్ల 30 యేళ్ళ వయస్సు వచ్చినప్ప టికి పెళ్ళి చేయలేకపోతున్నాము. బిటెక్ చదివినప్ప టికి ఉద్యోగం చేయలేక పోతున్నది. గత ఏడేళ్ళ నుంచి ఆమెకు నిరంతరం భక్తి గీతాలు వినిపిస్తుంటాయి. రెండేళ్ళ పాటు అప్పుడప్పుడు వినిపించేవి. ఆమెకు దైవ భక్తి ఎక్కువ కాబట్టి అలా వినిపిస్తున్నాయని సరిపెట్టుకున్నాము. అయితే సమస్య తీవ్రం కావడంతో మొదట చెవి, ముక్కు గొంతు డాక్టరుకు చూపించాము. ఆయన శారీరకంగా ఎలాంటి లోపం లేదని పరీక్షల అనంతరం ధృవీకరించారు. కాబట్టి మానసిక వైద్యుడు (సైకియాట్రిస్టు)ను సంప్రదించమని సలహా ఇచ్చారు. దీనితో సైకియాట్రిస్టునుకలసి చికిత్స ప్రారంభించాము. మా అమ్మాయి భ్రమలు, భ్రాంతులకు గురవుతున్న దని చెప్పి మందులు ఇస్తున్నారు. అయినా సమస్య పూర్తిగా నయం కాలేదు. యోగ ధ్యానం చేసిన సమయంలో కొంత తగ్గినపుడు ఎక్కువ అవుతున్నది. డాక్టరును అడిగితే ఇంకా కొన్నాళ్ళు మందులు వాడాల్సి ఉంటుందని అంటు న్నారు తప్ప ఎప్పటికి తగ్గు తుందో చెప్పలేకపోతున్నారు. ఈ దశలో మా అమ్మాయికి పూర్తిగా నయం కావడానికి ఎలాంటి చర్యలు తీసు కోవాలో తెలుపగలరు. అలాగే పెళ్లి చేస్తే పరవాలేదా, సంసార జీవితానికి ఇబ్బంది ఉండదా తెలుపండి. – ఒకసోదరి, కర్నూలు



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి సైకియాట్రిస్టు చెప్పినట్టు భ్రమలు, భ్రాంతులకు గురవుతున్న. మానసిక రుగ్మతల్లో ఇదొక తీవ్రమైన రుగ్మతగా భావించకతప్పదు. సహజంగా స్కిజోఫ్రెనియా రుగ్మత ఉన్నవారిలో ఈ లక్షణాలు ఉంటాయి. ఈ రుగ్మతకు దీర్ఘకాలిక చికిత్స అవసరం. ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స అందిస్తే త్వరగా నయం అయ్యే అవకాశం ఉంది. అయితే మీరు మెదట్లో కొంత నిర్లక్ష్యం వహించడం వల్ల రుగ్మత తీవ్రమైనది. కాబట్టి దీనికి దీర్ఘకాలం మందులు వాడక తప్పదు. కాబట్టి మానసికంగా సంసిద్ధం కావడం మంచిది. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ లాంటి కొన్ని శారీరక రుగ్మతలకు జీవిత కాలం మందులు వాడు తుంటారు. అలాగే ఒక్కో సారికొన్ని మానసిక రుగ్మతలకు జీవితకాలం మందులు వాడవలసి ఉంటుంది. కాబట్టి తరచు సైకియాట్రిస్టును కలసి ఆయన సలహా మేరకు మందులు వాడండి. ఇక వివాహ జీవితానికి సంసారానికి ఈ సమస్య పెద్ద ప్రతిబంధకం కాదు. అయితే వచ్చే భర్త సర్దు కోకపోతే సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి ముందే విషయం పూర్తిగా తెలిపి పెళ్లి చేస్తే మంచిది. కాగా యోగ, వ్యాయామాలు, ధ్యానం సమతుల ఆహారం తగిన నిద్ర ఒత్తిళ్ళ నిర్వహాణ వల్ల కొంత మంచి ఫలితం ఉంటుంది.

వ్యథ

# 'ఎక్సర్‌సైజ్ స్నాక్' చేద్దామా?



పేరు విని వ్యాయామం చేసే సమయంలో పూర్తయ్యాక ఈమధ్య బాగా బరువు పెరిగా... ఎలాగైనా తగ్గించాలి, రేపట్నుంచి అరగంట వ్యాయామం తప్పక చేస్తా...అనుకోవడానికే చాలానే అనుకుంటాం. ఉద యాన్నే అలారం మొగగానే పడుకుంటాం. ఇంకొందరైతే ఆవేశంగా వ్యాయామానికి కావాల్సిన దుస్తులు, పరిసరాలూ కొంటారు. ఓ రెండు మూడురోజులు చేసేస్తారు కూడా ఆ తరవాత పని ఉంది. నొప్పులు... ఇలా కారణాలు వెతుక్కుంటూ నెమ్మదిగా పక్కన పెట్టుకుంటారు. చీర కట్టినప్పుడు పొట్ట కనిపించినా, స్నేహితుల్లో ఇంట్లోవాళ్లు కాస్త లావయ్యావని అన్నా... 'అరెరే వ్యాయామం కొనసాగించలేకపోయామే' అని గిల్టీగా ఫీలవుతాం. అరగంటపాలో, గంటపాటో ఏకదాటిగా సమయం కేటాయించాలంటేనే ఇబ్బంది. దాన్ని విభజించుకోవడమే ఈ ఎక్సర్‌సైజ్ స్నాక్స్ అంటే భోజనానికి భోజనానికి మధ్య కలిగే చిరు ఆకలిని పోగొట్టుకోవడానికి నాట్స్, పండ్లు, చిప్స్ తీసుకుంటాం కదా! ఇది అలాగే పనిమధ్యలో కాస్త మగతగా అనిపించినా, అదేపనిగా కుర్చీలో కూర్చున్నా, ఫోన్ మాట్లాడుతున్నా... ఇలా ఎప్పుడు ఖాళీ దొరికినా వ్యాయామం చేయడమన్నమాట. నడక, జాగింగ్, జంపింగ్ జాక్స్ ప్లాంక్... 30 సెకన్ల నుంచి 5 నిమిషాల వరకు ఇలా ఏదైనా చేయొచ్చు. అరె బాగుందే... అదుతూ పాడుతూ చేయొచ్చు అనుకుంటున్నారేమో! ఏది చేసినా గుండె వేగం పెరిగేంత తీవ్రత ఉండాలి మరి అప్పుడే ఫలితం ఉంటుంది. ఇంకేం ఆన్‌లైన్‌లో ఆహారం వేడెక్కేలోపు జంపింగ్ జాక్స్ పని మధ్యలో పక్కకు వెళ్లి వేగంగా నడక, టీవీ చూస్తూ. పుషప్స్.. ఇలా నచ్చింది చేయండి.

# సాయి స్పీడ్ పోస్ట్





ఆధ్యాత్మికం

తల్లిదండ్రులలో **ఒకరు సాయి భక్తులయితే చాలు,** వారి సంతానం కూడా సాయి భక్తి పరులవుతారు. గంగాధర్ విష్ణు క్షీరసాగర్ తల్లి దండ్రులు సాయి భక్తులు. వారు షిరిడీ వెళ్ళి సాయిని దర్శిస్తుండే వారు. వారు తమ పొలాన్ని సాయకిబాబా భక్తుడైన బాలాజి నేవాస్కర్‌కు కౌలుకు ఇచ్చాడు. కొంత కాలం బాగానే గడచింది. గంగాధర్ తండ్రి మరణించాడు. నేవాస్కర్ ఆ పొలానికి తానే హక్కుదారునని ప్రకటించున్నాడు. అయితే ఈ సమస్యను సాయిబాబా మందు పరిష్కరించుకుందాం అని నేవాస్కర్ చెప్పటంతో అందరూ సాయి సన్నిధికి చేరారు. వారు ద్వారకామాయి మెట్లు ఎక్కుతుండగానే సాయి నేవాస్కర్‌తో 'ఎందుకు నా బిడ్డలను ఆవస్త పెడతావు? ఆ పొలాన్ని వారికి స్వాధీనం చేయి అని సలహా ఇచ్చారు. ఇక అందరూ వెళ్ళిపోతారు సాయి మాటలు విని. కానీ నేవాస్కర్ మాత్రం పొలాన్ని గంగాధర్‌కు స్వాధీనం చేయలేదు. కోర్టు ద్వారా వారు ఆ పొలాన్ని స్వాధీనం చేసుకోవలసి వచ్చింది. సాయిబాబా మహా సమాధి చెందారు. గంగాధర విష్ణు క్షీరసాగర్ సోనా వాడీకి బదలీ అయ్యాడు. సోనా వాడి షిరిడీ–నాసిక్ మార్గంలో ఉన్నది. అప్పటి నుండి గంగాధరుడు షిరిడీ వెళ్ళి సాయి మందిరంలో క్కీర్తనలు చేసేవాడు. ఆ రోజు జూన్ 27, 1935. ఆ రాత్రి గంగాధర్‌కు స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో సాయి దర్శనమి చ్చాడు. సాయి ఇంకా నిద్ర పోతున్నావా? ఈ రోజు నీ పొలం నీ స్వంతం చేస్తూ కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. షిరిడీలో జాతర జరుగు తుంది. రాత్రి భోజనం చేయి అని గంగాధరునికి చెప్పి అదృశ్యమయ్యాడు. గంగాధరుని ఆస్తి కోర్టు కేసులో ఉన్న మాట వాస్తవమే. ఆ రోజే గంగాధరుని సోదరుని వద్ద నుంచి నుండి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరంలో అహమ్మద్ నగర్ జిల్లా కోర్టు గంగాధర సోదరులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పు ఇచ్చిన తేది జూన్ 27, 1935 అని ఆ ఉత్తరంలో ఉన్నది. అయితే కోర్టు ఉత్తర్వు ఇచ్చిన దినం, సాయి స్వప్నంలో ఆ విషయం తెల్పిన దినం ఒక్కటే! ఎక్కడ ఏది జరిగినా అదివెంటనే సాయికి తెలిసి పోతుంది. అది సాయి స్పీడ్ పోస్ట్!

– యం.పి.సాయినాథ్



# హాకీ ప్రొ లీగ్‌లో.. భారత్‌కు నిరాశ

### పురుషుల, మహిళల జట్లు ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ రెండో రౌండ్ మ్యాచ్‌లో భారత పురుషుల, మహిళల జట్లకు నిరాశ ఎదురైంది. భువనేశ్వర్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు 1-4 గోల్స్ తేడాతో ప్రపంచ మాజీ చాంపియన్ జర్మనీ జట్టు చేతిలో భారత మహిళల జట్టు 3-4 గోల్స్ తేడాతో స్పెయిన్ జట్టు చేతిలో ఓడిపోయాయి. జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో భారత తరఫున గుర్జంత్ సింగ్ (13వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. జర్మనీ తరఫున ఫ్లోరియాన్ స్పెర్లింగ్ (7వ నిమిషంలో), థీస్ ప్రింజ్ (14వ నిమిషంలో), మైకెల్ స్ట్రుతోఫ్ (48వ నిమిషంలో), రాఫెల్ హార్ట్‌కోఫ్ (55వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు తరఫున బల్జీత్ కౌర్ (19వ నిమిషంలో), సాక్షి రాణా (38వ నిమిషంలో), రుతుజా (45వ నిమిషంలో) ఒక్కో గోల్ నమోదు చేశారు. స్పెయిన్ జట్టుకు సోఫియా (21వ నిమిషంలో), లూసియా (52వ నిమిషంలో) ఒక్కో గోల్ చేయగా, ఎస్తెల్ (25వ, 49వ నిమిషాల్లో) రెండు గోల్స్ అందించింది.



# వన్డే ర్యాంకింగ్స్‌లో గిల్ నం.1

### టాప్ 10లో నలుగురు టీమిండియా ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ నంబర్ వన్ స్థానానికి ఎగబాకాడు. గత ర్యాంకింగ్స్‌లో 2వ స్థానంలో ఉండిన గిల్ ఓ స్థానం మెరుగుపర్చుకుని టాప్ ర్యాంక్‌కు చేరాడు. దీంతో ఇప్పటి వరకూ అగ్రస్థానంలో ఉన్న పాక్ స్టార్ ఆటగాడు బాబర్ అజామ్‌ను వెనక్కు నెట్టాడు. ప్రస్తు ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో బాబర్ 773 రేటింగ్ పాయింట్లతో 2వ స్థానంలో ఉన్నాడు. సచిన్, విరాట్, ధోని తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరిన 4వ భారత బ్యాటర్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ప్రస్తుతం గిల్ ఖాతాలో 796 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఐసీసీ బుధవారం విడుదల చేసిన ఈ వారం ర్యాంకింగ్స్‌లో గిల్‌తో కలుపుకుని భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్10లో ఉన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 3వ స్థానంలో, విరాట్ కోహ్లి 6లో, శ్రేయస్ అయ్యర్ 9వ స్థానంలో నిలిచారు. గతంతో పోలిస్తే శ్రేయస్ ఓ ర్యాంక్ మెరుగుపర్చుకుని 9వ స్థానానికి చేరాడు. ఇక సౌతాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 4లో, న్యూజిలాండ్ ప్లేయర్ డారిల్ మిచెల్ 5, ఐర్లాండ్ ఆటగాడు హ్యారీటెక్టర్ 7, లంక కెప్టెన్ అసలంక 8, షాయ్ హోప్ 10వ స్థానంలో ఉన్నారు. బౌలర్ల విభాగానికొస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌ను కిందకు దించి లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ ఓ స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి చేరాడు. భారత్ నుంచి టాప్10లో కుల్దీప్‌తో పాటు, సిరాజ్ (10వ ర్యాంక్) మాత్రమే ఉన్నారు. ఆల్‌రౌండర్లలో ఆఫ్ఘనిస్తాన్ వెటరన్ మొహమ్మద్ నబీ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా 2వ స్థానంలో నిలిచాడు. భారత్ నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే టాప్ 10లో ఉన్నాడు. జడ్డూ 217 రేటింగ్ పాయింట్లతో పదోస్థానంలో నిలిచాడు. జట్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే టీమిండియా టాప్ ర్యాంక్లో కొనసాగుతుంది. 2వ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు భారత్ అంతరంగ ఎక్కువలో ఉంది.ఇరుజట్లకు మధ్య దాదాపు 800రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది.



# అత్యుత్తమ ఎకానమీ బౌలర్లు

### ఛాంపియన్స్ ట్రోఫీలో.. భారత్ నుండి ఒకే ఒక్కడు

**న్యూఢిల్లీ:** మినీ వరల్డ్ కప్‌గా భావించే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌ల్లో అదరగొట్టిన బౌలర్లు ఉన్నారు. ప్రధానంగా అత్యుత్తమ ఎకానమీ ఉన్న బౌలర్ల జాబితాలో టీమిండియా నుండి ఒకే ఒక్కడు ఉన్నాడు. ఇప్పటిదాకా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యల్ప ఎకానమీ ఉన్న 5గురు బౌలర్ల గుర్చి తెలుసుకుంటే ఈ లిస్టులో టీమిండియా తోపు ప్లేయర్ కూడా ఉన్నాడు. మరి అలాంటి పొదుపు బౌలింగ్ వేసిన టాప్ 5 బౌలర్లలో అరవింద డి సిల్వా ఒకడు. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్ చరిత్రలో అత్యుత్తమ ఎకానమీ రేటుతో బౌలింగ్ చేసిన బౌలర్ శ్రీలంక గ్రేట్ అరవింద్ గుర్తింపు తెచ్చుకున్నాడు. డిసిల్వా 7 మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి, రెండు మెయిడెన్ ఓవర్లు వేశాడు. అతను 60 బంతుల్లో 16 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు. ఎకానమీ రేటు 1.60గా ఉంది, ఇదే టోర్నీలో అత్యల్పం. పొదుపుగా బౌలింగ్ వేసిన బౌలర్ల లిస్టులో వెస్టిండీస్ ఆటగాడు వేవెల్ హింద్స్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ దశలో, అతడు 11 మ్యాచ్‌ల్లో 20 ఓవర్లు బౌలింగ్ చేశాడు. వేవెల్ మూడు మెయిడెన్ ఓవర్లు వేసి 51 పరుగులకు ఐదు వికెట్లు పడగొట్టాడు. హింద్స్ ఎకానమీ రేటు 2.55. అలాగే ఆస్ట్రేలియా లెజెండ్, దివంగత బౌలర్ షేన్ వార్న్ తన స్పిన్‌తో ప్రపంచంలోని గొప్ప బ్యాట్స్‌మెన్‌లను కూడా పడగొట్టాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్‌గా పరిగణించబడే వార్న్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో 3 మ్యాచ్‌లు గానూ 20.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అతని ఎకానమీ రేటు 2.95. ఇందులో వార్న్ నాలుగు మెయిడెన్ ఓవర్లు బౌలింగ్ చేసి 122 బంతుల్లో 60 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఇక దక్షిణాఫ్రికా తరఫున 44 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జస్టిన్ ఒంటాంగ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. జస్టిన్ ఒకే ఒక్క నాకౌట్ మ్యాచ్ ఆడాడు. 10 ఓవర్లలో, జస్టిన్ ఒక మెయిడెన్ ఓవర్ వేసి మొత్తం 30 పరుగులు ఇచ్చాడు. ఎకానమీ రేటు 3గా ఉంది. కాగా ఈ జాబితాలో ఉన్న ఏకైక భారతీయ ఆటగాడు రమేష్ పొవార్. జస్టిన్ లాగే, అతడు కూడా ఒకే ఒక్క నాకౌట్ మ్యాచ్ ఆడాడు. 8 ఓవర్లు బౌలింగ్ చేసిన రమేష్ 24 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. పొవార్ ఎకానమీ రేటు కూడా 3గా ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ నాకౌట్ చరిత్రలో ఐదవ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు.

# ముంబయి ఇండియన్స్ బోణీ

### గుజరాత్ జెయింట్స్‌పై గెలుపు



**ఢిల్లీ:** మహిళ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీకొట్టింది. వడోదరలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై 5 వికెట్ల తో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హార్లీన్ డియోల్ (31 బంతుల్లో 32, 4 ఫోర్లు) బంతికో పరుగు చొప్పున సాధించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. హేలీ మథ్యూస్ మూడు వికెట్లతో రాణించింది. ఈ లక్ష్య ఛేదనలో 16.1 ఓవర్లలోనే ఐదు వికెట్లకు 122 పరుగులు చేసి ముంబై పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ ఫిఫ్టీ (39 బంతుల్లో 57, 11 ఫోర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో ప్రియా మిశ్రా, కశ్వీ గౌతమ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. హేలీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టోర్నీలో గుజరాత్ కిది రెండో పరాజయం కావడం గమనార్హం. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభారంభం దక్కలేదు. 14 పరుగులకే ఓపెనర్లు బేత్ మూనీ, లారా వోల్వర్ట్స్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో హార్లీన్ ఓపికగా ఆడింది. ఆమెతోపాటు కశ్వీ గౌతమ్ (20) కాస్త వేగంగా ఆడటంతో గుజరాత్ ఆ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. చివర్లో తనూజ కన్వర్, సయాలి సాత్ఘరే తలో 13 పరుగులు జోడించి జట్టుక గౌరవ ప్రదమైన స్కోరును అందించారు. బౌలర్లలో బ్రంట్ , అమెలియా కెర్ కు రెండేసి వికెట్లు, షబ్నిం ఇస్మాయిల్, అమన్జోత్ కౌర్ కు ఒక వికెట్ లభించింది. గుజరాత్ బౌలర్లను ఆటాడుకున్న బ్రంట్ తన ఇన్నింగ్స్ లో ఏకంగా 11 ఫోర్లు బాదడం విశేషం. దీంతో 33 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. ఒక్క ఓవర్ తేడాతో ఆఖర్లో వీరిద్దరూ వెనుదిరిగినా, సజనా, కమలిని జట్టును విజయతీరాలకు చేర్చారు.

# వన్డేలో సరికొత్త చరిత్ర: స్పిన్నర్లతోనే ఓవర్లు

### భారత్ రికార్డు బద్దలు కొట్టిన అమెరికా



**న్యూఢిల్లీ:** వన్డే క్రికెట్లో సరికొత్త రికార్డు నమోదైంది. ఓ మ్యాచ్ మొత్తంలో (రెండు ఇన్నింగ్స్‌ల్లో) ఒక్క ఫాస్ట్ బౌలర్ కూడా బౌలింగ్ చేయలేదు. అన్ని ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేశారు. యూఎస్ఏ, ఒమన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన సందర్భం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బౌలింగ్ చేసిన ఒమన్ అమెరికా బ్యాటింగ్ చేసిన 35.3 ఓవర్లు స్పిన్నర్లతోనే బౌలింగ్ చేయించింది. అనంతరం అమెరికా సైతం ఒమన్ బ్యాటింగ్ చేసిన 25.3 ఓవర్లను స్పిన్నర్లతోనే వేయించింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 61 ఓవర్లు జరగ్గా, అన్నింటినీ స్పిన్నర్లే వేశారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్లో మరో రికార్డు వరల్డ్ రికార్డు కూడా నమోదైంది. వన్డేల్లో అతి తక్కువ స్కోర్ను (122) డిఫెండ్ చేసుకున్న జట్టుగా అమెరికా సరికొత్త చరిత్ర సృష్టిం చింది. గతంలో ఈ రికార్డు భారత జట్టు పేరిట ఉండేది. 1985లో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 125 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. 40 ఏళ్ల తర్వాత యూఎస్ఏ ఇప్పుడు భారత్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. ఇకఈ మ్యాచ్‌లో ఒమన్‌పైఅమెరికా 57పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 35.3 ఓవర్లలో 122 పరుగులకు ఆలౌటైంది. యూఎస్ఏ ఇన్నింగ్స్‌లో మిలింద్ కుమార్ (47 నాటౌట్) టాప్ స్కోరర్గా నిలువగా, ఆండ్రియస్ గౌస్ (14), హర్మీత్ సింగ్ (10), ఆరోన్ జోన్స్ (16), సంజయ్ కృష్ణమూర్తి(16) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం 123 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఒమన్ అమెరికా స్పిన్నర్ల దెబ్బకు 25.3 ఓవర్లలో 65 పరుగులకే చాప చుట్టేసింది. అమెరికా లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ నోష్తుశ్ కెంజిగేఐదు వికెట్లు తీసి ఒమన్ పతనాన్ని శాశించాడు.

# ‘ఎక్స్’ ప్రీమియం ప్లస్ ధర డబుల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 19:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ తన ప్రీమియం ప్లస్ ధరల్ని భారత్‌లో పెంచింది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరల్ని ఏకంగా రెట్టింపు చేసింది. గత మూడు నెలల్లో ఈ ప్లాన్ ధరల్ని పెంచడం ఇది రెండో సారి. గ్రోక్ 3 ఎఐ మోడల్‌ను విడుదల చేసిన తర్వాత ప్లాన్ ధరల్ని పెంచడం విశేషం. మస్క్‌కు చెందిన కృత్రిమ మేధ అంకుర సంస్థ ఎక్స్‌ఎఐ, గ్రోక్ 3 సేవల్ని తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఎఐ మోడల్ సామర్థ్యాలు వినియోగించాలంటే ఎక్స్‌లో ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుందని కంపెనీ లాంచింగ్ సమయంలో తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్లాన్ ధరల్ని పెంచింది. ఇప్పటి వరకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ధర భారత్‌లో నెలకు రూ.1,750 ఉండేది. తాజాగా దీన్నిరూ.3,470కి పెంచింది. ఇక యేడాది ప్లాన్ ధర రూ.18,300 నుంచి రూ.34,340కి పెంచింది. అంటే ధరల్ని దాదాపు రెట్టింపు చేసింది. తన ప్లాట్‌ఫామ్ ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఎక్స్ 2023 అక్టోబర్‌లోనే తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది. తొలుత ప్లాన్ ధర రూ.1300గా ఉండేది. ఆ తర్వాత గతేడాది డిసెంబరులో దాని ధరను రూ.1750కి పెంచింది. తాజాగా ఈ ధరను రూ.3,470కు చేర్చింది. ఇతర ప్లాన్ల ధరలను మాత్రం అలాగే ఉంచింది. ఎక్స్‌లో బేసిక్, ప్రీమియం, ప్రీమియం ప్లస్ పేరిట మూడు రకాల ప్లాన్లు అందిస్తోంది. బేసిక్ ప్లాన్ ధర ప్రస్తుతం నెలకు రూ.244గా ఉంది. ఇక ప్రీమియం ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది. యాడ్-ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ ఆర్టికల్స్ రాసే సౌలభ్యం ప్రీమియం ప్లాన్లలో లభిస్తుంది.



# ఎల్ఐసి పెట్టుబడుల్లో రూ.84వేల కోట్లు హాంఫట్

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా తమ విలువను కోల్పోయాయి. గరిష్టాల నుంచి 10 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) తరలిపోవడం, వాణిజ్య యుద్ధభయాలు వంటివి ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో దలాల్ స్ట్రీల్‌లో పెట్టుబడులు పెట్టిన వారి పోర్ట్‌ఫోలియోల్లో నిధులు కరిగిపోతున్నాయి. ప్రముఖ ఇన్వెస్టర్లుగా పేరొందిన టాప్-10 వ్యక్తుల పోర్ట్‌ఫోలియోలు రూ.81వేల కోట్ల విలువను కోల్పోయి, ఎల్ఐసి కూడా పెద్ద మొత్తంలో నష్టపోయింది. ఒకటిన్నర నెలలో ఏకంగా రూ.84వేలకోట్లు కోల్పోయింది. జీవిత బీమా సంస్థ అయిన ఎల్ఐసి లిస్టెడ్ కంపెనీల్లోనూ పెట్టుబడులు పెడుతుంటుంది. స్టాక్ మార్కెట్లో ఇటీవల కరెక్షన్ కారణంగా ఎల్ఐసి పెట్టుబడుల విలువ జనవరి 1 నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.84వేల కోట్లు పడిపోయింది. గతేడాది డిసెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసి హోల్డింగ్స్ విలువ రూ.14.72 లక్షల కోట్లుగా ఉంది. 2025 ఫిబ్రవరి 18 నాటికి ఆ విలువ రూ.13.87 లక్షల కోట్లకు చేరింది. అంటే మొత్తం స్టాక్ విలువ రూ.84,247 కోట్లు మేర హరించుకుపోయింది. 2024 డిసెంబరు నాటికి ఎల్ఐసి 330 కంపెనీల్లో ఒక శాతానికి పైగా వాటా కలిగి ఉంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో మొత్తం మార్కెట్ విలువలో ఈ కంపెనీలే దాదాపు 66శాతం వాటా కలిగిఉన్నాయి. స్టాక్ మార్కెట్ నష్టాల నేపథ్యంలో ఆయా కంపెనీల షేర్ల విలువ క్రమంగా తగ్గుతోంది. ఎల్ఐసి పెట్టుబడులు పెట్టిన వాటిలో ఐటిసి రూ.11,863 కోట్లు, ఎల్అండ్‌టి రూ.6,713 కోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.5,647 కోట్లు వంటి ప్రధాన కంపెనీల్లో అధిక పెట్టుబడులున్నాయి. వీటితో పాటు టిసిఎస్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకుల్లోనూ ఎల్ఐసి పెట్టుబడులు పెట్టింది.


# ఏప్రిల్ నుంచే భారత్‌లో టెస్లా కార్ల సేల్స్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** అమెరికా దిగ్గజ ‘ఇవి’ కంపెనీ టెస్లా, భారత్‌లో అడుగుపెట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఈ సంస్థ ఇక్కడ నియామకాలు ప్రారంభించిన విషయం విదితమే. షోరూంల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక ఈ యేడాది ఏప్రిల్ నుంచి భారత మార్కెట్లో టెస్లా ‘ఇవి’ విక్రయాలు ప్రారంభం కానున్నట్లు తాజాగా కొన్ని కథనాలు వెలువడ్డాయి. వీటి ప్రారంభ ధర రూ.21 లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి కంపెనీ రిటైల్ కార్యకలాపాలను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెల్లడించాయి. జర్మనీలోని బెర్లిన్ ప్లాంట్ నుంచి ‘ఇవి) కార్లను దిగుమతి చేసుకుని భారత్ మార్కెట్లో విక్రయించేందుకు టెస్లా సన్నాహాలు ప్రారంభించినట్లు తెలిసింది. షోరూంల ఏర్పాటు కోసం ముంబైలోని బికెసి బిజినెస్ డిస్ట్రిక్ట్, న్యూఢిల్లీలోని ఏరోసిటీ ప్రాంతాలకు ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. తొలుత 25వేల డాలర్ల వరకు విలువ చేసే ఎలక్ట్రిక్ వాహనాలను టెస్లా విక్రయించనున్నట్లు కూడా తెలిసింది. ప్రస్తుతానికి భారత్‌లో ‘ఇవి’ల తయారీపై టెస్లా ఇంకా ఎలాంటి స్పష్టతనివ్వలేదు. అయితే భారత ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుల నుంచి విడిభాగాలను కొనుగోళ్లను మరింత పెంచుకోవాలని కంపెనీ ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపింది.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ట్రేడింగ్ మొదలుపెట్టిన సూచీలు, ఒడుదుడులకు లోనయ్యాయి. రోజంతా లాభనష్టాల మధ్య చలించిన సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం 75,787.27 పాయింట్ల వద్ద నష్టంతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఇంట్రాడేలో 75,581 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 28 పాయింట్లు తగ్గి 75,939పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 12 పాయింట్లు నష్టపోయి 22,932 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, హిందుస్థాన్ యూని లీవర్, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.30 డాలర్ల వద్ద ట్రేడయింది.



# వాణిజ్యం

# వడ్డీరేట్లను సవరించిన డిసిబి బ్యాంకు

**ముంబై, ఫిబ్రవరి 19:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన డీసీబీ బ్యాంక్ కొన్ని కాలపరిమితి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 65 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. సవరించిన రేట్లు అమల్లోకివచ్చాయి. ఫిబ్రవరి ఎంపీసీ సమావేశం 2025లో ఆర్‌బీఐ తన రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50శాతం నుండి 6.25 శాతానికి తగ్గించాలని నిర్ణయించాక ఎఫ్‌డీ రేట్లలో సవరణ వచ్చింది. ఐదేళ్ల తర్వాత బెంచ్‌మార్క్ లెండింగ్ రేటులో మొదటిసారి కోత విధించారు. రెపో రేటు తగ్గుదల బ్యాంకుల నిధుల ఖర్చును తగ్గిస్తుంది. కాబట్టి రుణాలు, డిపాజిట్ రేట్లు ప్రభావితమవుతాయి. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో డీసీబీ బ్యాంకు తాజా వడ్డీరేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. డీసీబీ బ్యాంక్ ప్రస్తుతం 7రోజుల నుండి 10 సంవత్సరాల వరకు టెన్యూర్‌కు అనుగుణంగా రూ. 3కోట్ల కంటే తక్కువ ఎఫ్‌డీలపై సాధారణ పౌరులకు 3.75 శాతం నుంచి 8.05 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. 19 నుండి 20 నెలల వ్యవధి కలిగిన ఎఫ్‌డీలకు అత్యధిక వడ్డీ రేటు 8.05 శాతం అందిస్తుంది. రూ.3కోట్ల లోపు డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 4.25 శాతం నుంచి 8.55 శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తుంది. 19నుంచి 20 నెలల టెన్యూర్ డిపాజిట్లకు అయితే 8.55 శాతం వడ్డీను అందిస్తుంది. అలాగే సాధారణ పౌరులకు 26 నెలల కంటే ఎక్కువ కానీ 37 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేటును 55 బేసిస్ పాయింట్లు తగ్గించారు. అంటే 8.05 శాతం నుంచి 7.50 శాతానికి తగ్గించారు. 37 నుంచి 38 నెలల మధ్య కాలపరిమితితో వచ్చే ఎఫ్‌డీల వడ్డీరేటును 8.05శాతం నుంచి 7.85శాతానికి తగ్గించారు. అదనంగా డీసీబీబ్యాంక్ 38నెలల కంటే ఎక్కువ కానీ 61 నెలల కంటే తక్కువ కాలపరిమితి ఉన్న ఎఫ్‌డీ వడ్డీరేటును 65 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంటే 8.05 శాతం నుంచి 7.40 శాతానికి తగ్గాయి.



# 5% ప్రీమియంతో హెక్సావేర్ టెక్నాలజీస్ లిస్టింగ్

**ముంబై, ఫిబ్రవరి 19:** ఐటి సేవల సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. ఐటి సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒగా వచ్చిన ఈ కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.708తో పోలిస్తే ఎన్ఎస్ఇలో 5శాతం ప్రీమియంతో రూ.745.50 వద్ద లిస్టయ్యాయి. ఇన్వెస్టర్లకు స్వల్ప లాభాల్ని తెచ్చిపెట్టాయి. ఇక బిఎస్ఇలో రూ.731 వద్ద ప్రారంభమయ్యాయి. ముంబై కేంద్రంగా సేవలందిస్తున్న హెక్సావేర్ టెక్నాలజీస్ రూ.8,750 కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకి వచ్చింది. ఈ ఐపిఒను పూర్తి ఆఫర్ ఫర్ సేల్‌లో నిర్వహించింది. ధరల శ్రేణిని రూ.674-708గా నిర్ణయించింది. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తంగా 2.66 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 9.09 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 0.20శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 0.11 రెట్లు మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఐటి సెక్టార్‌లో అతిపెద్ద ఐపిఒ ఇదే కావడం విశేషం. రెండు దశాబ్దాల క్రితం టిసిఎస్ రూ.4,700 కోట్లు పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.